Lalithaa
లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్
వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయవాడ
విజయనగరం • రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ
తిరుపతి • అనంతపురం • గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు
నరసారావుపేట • చిత్తూరు • అనకాపల్లి • సూళ్లూరుపేట • గూడూరు
నెల్లూరు • కర్నూలు • హైదరాబాద్ • నిజామాబాద్

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-8-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 200, పేజీలు : 10+4 వెల : 6.50






# వజ్రాభరణాల వేడుక!

అన్ని షోరూంలలో



క్యారెట్‌కు

రూ.4000 తగ్గింపు

రూ.62000 రూ.58000



## V.A. గ్రాముకు రూ.1500 మాత్రమే

ఈ సదావకాశం కొన్ని రోజులు మాత్రమే!

మా ధరలతో చెక్ చేయండి!

లలితాలో మార్కెట్‌లో కంటే క్యారెట్‌కు అతి తక్కువ ధర. ఇతర షోరూం మాదిరిగా తరుగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు. V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!

### నాణ్యత సర్టిఫికెట్

షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.

### కలర్ & క్లారిటీ

E-F కలర్‌గ్రేడ్ మరియు VVS 1 & VVS క్లారిటీ వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను విక్రయించడం లేదు.

### ఎక్స్ఛేంజ్ పాలసి

వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, బంగారు నగలుగా అయితే 90%, నగదుగా 85% బైబ్యాక్.

## 11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!

# ధన వందనం

బంగారం ధర పెరిగినా మీకే లాభం, తగ్గినా మీకే లాభం

| ఏ నగ అయినా కానీ | ఒక నెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో |
|---|---|
| 50% | 50% |
| తరుగు(V.A.) లేదు | బోనస్ |

చిన్న వాయిదాలు:

రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000 / రూ.10000

## అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్

ఖర్చు లేకుండా, ముందుగా పాత నగలు ఇచ్చి, కొత్త నగలు తీసుకోవచ్చు!

# 100% V.A. లేదు!

5వ నెల ఆఖరు నుంచి, కొనే నగను బట్టి, తరుగు (V.A.) లేకుండా నగలు కొనొచ్చు.

11 నెలల తర్వాత నగలు తీసుకొంటే ఏ బంగారు నగ అయినా కానీ, తరుగు ఛార్జీలు ఇవ్వాల్సిన పనిలేదు.

కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.

పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!

# 99%

వెండి వస్తువులకు తరుగు లేదు!





Lalithaa®

www.lalithaajewellery.com

Customer Care
90 99 999 916

## లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

వైజాగ్: 29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001. విజయవాడ: 60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్. ఫోన్: 0866-2481133.
గాజువాక: 10-10-66, మెయిన్‌రోడ్, విశాఖపట్నం. ఫోన్: 91333 23009. విజయనగరం: ఎం.జి.రోడ్, జగన్నాథస్వామి ఆలయం సమీపంలో. ఫోన్: 08922-256123.
రాజమహేంద్రవరం: 20-25-3, కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300. భీమవరం: సండే మార్కెట్. ఫోన్: 08816-221799.
కాకినాడ: 21-9-16, బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777. తిరుపతి: 481/482, V.V. మహల్‌రోడ్. ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.
గుంటూరు: లక్ష్మీపురం, మెయిన్ రోడ్. ఫోన్: 0863-2332123. శ్రీకాకుళం: 8-12-8, గొర్లెవారి వీధి, G.T. రోడ్ నార్తన్ రో చౌక్ వార్డ్. ఫోన్: 08942-227799.
గోపాలపట్నం: 2-122, బాజి జంక్షన్, విశాఖపట్నం. ఫోన్: 0891-2515550. అనంతపురం: 15/340, సప్తగిరి సర్కిల్, అనంతపురం టౌన్. ఫోన్: 08554-220346 / 47.
ఒంగోలు: 37-1-175(1), కర్నూల్ రోడ్, ప్రకాశం జిల్లా ఫోన్: 08592-224405. నరసారావుపేట: 9-1-93, రైల్వేస్టేషన్ రోడ్, గుంటూరు జిల్లా. ఫోన్: 08647-221123.
చిత్తూరు: 15-359, చామంతిపురం, వేలూరు రోడ్. ఫోన్: 91333 23018. అనకాపల్లి: 14-9-5, ట్రంక్ రోడ్. ఫోన్: 0892-4226678 / 79.
సూళ్లూరుపేట: 12-153, జీఎన్‌టీ రోడ్. ఫోన్: 9966100553 / 0862-3243244. గూడూరు: 1 & 3, హాస్పిటల్ రోడ్. ఫోన్: 9966100551 / 0862-4229699.
నెల్లూరు: 1490, మినీ బైపాస్ రోడ్, మాగుంట లేఅవుట్. ఫోన్: 9966100556 / 0861-2314233.
కర్నూలు: 40/29-A, మేడం కాంపౌండ్, పార్కు రోడ్, జెడ్.పి. మెయిన్ రోడ్, ఫోన్: 7799950308, 08518-224474 / 76.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-8-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 200, పేజీలు : 10+4 వెల : 6.50

అణుబాంబులు వాడేందుకు మేమూ సిద్ధం: బెలారస్ 5లో

పాక్ ప్రధాని సలహాదారుగా యాసిన్ మాలిక్ సతీమణి

# ప్రపంచ పర్యాటక పటంలో ఏపి ప్రత్యేకం


## విజయవాడలో ఇంటర్నేషనల్ హోటల్‌ను ప్రారంభించిన సిఎం జగన్

### రాజస్థాన్‌కు ధీటుగా పర్యాటక రంగ అభివృద్ధి

### హాయత్, ఓబరాయ్‌తో సహా 11 బ్రాండెడ్ సంస్థల హోటళ్లు, రిసార్టులు


శుక్రవారం విజయవాడ గుణదలలో హాయత్‌హోటల్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ పర్యాటక పటం (మ్యాప్)లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక ప్రత్యేకమైన స్థానం పొందనుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.ఇందుకు అనుగుణంగా ప్రత్యేక పర్యాటక పాలసీని తీసుకుని వచ్చినట్లు తెలిపారు.ఆ దిశలోనే మంచి చైన్ హోటల్స్‌ను కూడా ప్రోత్సహిస్తున్నామన్నారు. సీఎం జగన్ శుక్రవారం విజయవాడ నగర పర్యటనలో భాగంగా గుణదలలో నూతనంగా నిర్మించిన హాయత్ ప్లేస్ హోటల్(ఇంటర్నేషనల్‌బ్రాండ్)ను ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వలనను సీఎం జగన్ హోటల్ ప్రారంభ అనంతరం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాయత్ హోటల్స్ చైర్మన్ వీరస్వామి, హాయత్ ఇంటర్నెషనల్ ఏరియా ప్రాంతీయ విభాగం అధ్యక్షుడు శ్రీకాంత్, మేనేజింగ్ డైరెక్టర్ సాయికార్తీక్‌లతో పాటు ఈ ప్రాజెక్టులో మమేకమైన అందరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధి సీఎం జగన్ ప్రత్యేకంగా శ్రద్ద తీసుకుంటున్నారు.ఇందుకు సంబంబంధించిన ఆయన అధికారులకు ఒక కార్యచరణ నిర్దేశించారు.వారికి ఆయన కీలక సూచనలను చేస్తూ విజయవాడలోనే కాకుండా ఆంధ్ర రాష్ట్రమంతా ఇలాంటి ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్, ప్రముఖ హోటల్స్ వచ్చి ఆంధ్ర రాష్ట్రమంతా ఇలాంటి పెద్ద ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్,ప్రముఖ హోటల్స్‌వచ్చి రాష్ట్రానికి గ్లోబల్ ప్లాట్‌ఫాం మీద, ప్రపంచ పర్యాటక రంగం ఆకర్షణీయంశంగా గుర్తింపునకు చర్యలు తీసుకున్నామన్నారు.ఒబెరాయ్‌తో మొదలుకుని ఇవాళ ప్రారంభం చేసుకుంటున్న హాయత్ వరకు దాదాపు 11 పెద్ద బ్రాండ్లకు సంబంధించిన సంస్థలన్నింటిని ప్రోత్సహిస్తూ ఏపీను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో పెట్టేందుకు ఇన్ని రకాలు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.ప్రపంచ పర్యాటకరంగంలో ఏపికి తగిన స్థానం కల్పించాలన్నారు. రాజస్థాన్‌కు ధీటుగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పర్యాటకరంగానికి ఏపీ చిరునామాగా మారాలని సీఎం జగన్ అన్నారు. ఆతిధ్యరంగంలో సుప్రసిద్ధ కంపెనీల భాగస్వామ్యం తీసుకొంటున్నామన్నారు.రాష్ట్రంలో 12నుండి 14 ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, అరకులో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిఎం జగన్ సూచించారు. పర్యాటక రంగానికి సంబంధించి ఇతర ప్రాంతాలనుంచి వచ్చేవారికి చక్కటి అతిధ్యం,అంతకు మించి ఆయా ప్రాంతాలకు సంబంధించిన విశేషాలను వివరంగా తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇందుకోసం హాస్పిలాలిటీ మేనేజ్‌మెంట్ కోర్సులతో కూడిన మంచి కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కళాశాలలో చదివి బయటకు వస్తే తప్పనిసరిగా ఉద్యోగం వస్తుందనే విశ్వాసం, నమ్మకం విద్యార్థులకు ఉండాలన్నారు.కచ్చితంగా ఈ కోర్సు పూర్తి చేసి బయటకు వచ్చే వారికి పర్యాటకశాఖలో ఉద్యోగాల కల్పనకు అన్ని విధాలుగా అవకాశాలుంటాయన్నారు.మన పుణ్యక్షేత్రాలు తిరుపతి,శ్రీశైలం,విజయవాడలకు సంబంధించిన అవగాహన కల్పించాల్సివుందన్నారు.విజయవాడ నగరంలో పర్యాటక రంగాన్ని ఆకర్షించే అంశాలతో పాటుగా సమీపంలోని కొండపల్లి తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయడం కీలకంగా తీసుకోవాలని,ఆయా ప్రాంతాలకు విజయవాడ నగరం నుంచి ప్రత్యేక టూరిజం సర్వీసులను ఏర్పాటు చేయడం కీలకంశంగా తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు సమాచారం.విజయవాడ నగరంలో అంబేద్కర్ 125 విగ్రహం ఏర్పాటు,దానితో పాటు స్మృతి వనం ప్రపంచ పర్యాటకులను కీలకంగా బౌద్ధులను ఆకర్షించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు.మన గిరిజన ప్రాంతాల్లోని ఆహ్లాదకర వాతావరణం,లంబసింగి తదితర ప్రాంతాల విశిష్టతను అందరికి వివరించాలన్నారు.మనం పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే ప్రతి చోట అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. అవసరమైన వసతితో పాటు,ఇతర సదుపాయాలు ≫7



జాబిల్లికి దగ్గరగా చంద్రయాన్-3 ఉపగ్రహం

# డీబూస్టింగ్ ఆపరేషన్ విజయవంతం

## చంద్రునికి 113 కిలోమీటర్ల దూరంలోనే చంద్రయాన్-3

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 18 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ప్రయాణం ఆద్యంతం విజయవంతంగా జరుగుతోంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మొదటి డీబూస్టింగ్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ల్యాండర్ మాడ్యూల్‌లో ఇంజన్‌లోని ఇంధనాన్ని మండించి చంద్రయాన్-3ని జాబిల్లి వైపు మరింత దగ్గరగా మళ్లించారు. ఇస్రో శాస్త్రవేత్తలు అలుపెరగకుండా భూకేంద్రాల నుంచి మన చంద్రయాన్-3ని ఎప్పటికప్పుడు నియంత్రిస్తూ జాబిల్లి దక్షిణ ధ్రువం వైపు నడిపిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విడిపోయిన ల్యాండర్ చంద్రుని దగ్గరకు క్రమంగా పయనిస్తోంది. శాస్త్రవేత్తలు ముందుగానే రెండుసార్లు డీబూస్టింగ్ ఆపరేషన్లు నియంత్రించాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. అందులో మొదటిసారి శుక్రవారం మధ్యాహ్నం ఈ ఉపగ్రహాన్ని జాబిల్లికి 113 కిలోమీటర్ల తక్కువ దూరం, 157 కిలోమీటర్ల ఎక్కువ దూరానికి మళ్లించినట్లు ఇస్రో ప్రకటించింది. ఇదేవిధంగా రెండవ డీబూస్లింగ్ ఆపరేషన్ ఈ నెల 20న నిర్వహిస్తామని ప్రకటించింది. ప్రస్తుతానికి ల్యాండర్ మాడ్యూల్ (ఎల్‌ఎం) క్షేమంగా ఉన్నట్లు ఇస్రో నిర్ధారించింది. రెండో డీబూస్టింగ్ ఆపరేషన్ తర్వాత మూడురోజుల వ్యవధిలోనే చంద్రయాన్-3 జాబిల్లిపైకి దిగి పరిశోధనలు ప్రారంభిస్తుందని శాస్త్రవేత్తలు ధీమాగా ఉన్నారు.



# రక్తహీనత నియంత్రణకు చర్యలు

## మంత్రి విడదల రజని

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** బాలికలు,బాలింతల్లో అత్యధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణను చేపట్టినట్లు ఏపీ వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని తెలిపారు.ఇందుకు అనుగుణంగా విరివి బి-12 విటమిన్ మాత్రలను పంపిణీ చేసేందుకు ప్రత్యక్ష ప్రణాళికను అమలు చేస్తున్నట్లు వివరించారు.పాఠశాలల విద్యార్థుల్లో నులిపురుగుల నివారణను ఒక ఉద్యమం మాదిరిగా నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా విద్యార్థుల నేత్ర,దంత ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధపెట్టినట్లు మంత్రి రజని మీడియాకు తెలిపారు. మాతా,శిశు ఆరో ≫7

# ఎలుగుబంటిని బంధించిన అధికారులు

## చిరుత సంచరించే ప్రాంతాల్లో అటవీశాఖ అప్రమత్తం

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు,18,ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ రిజర్వ ఫారెస్ట్‌కు నడుమ శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం నెలకొంది. ఎటు చూసిన దట్టమైన అటవిప్రాంతం.నిత్యం శ్రీశైలం మల్లన్న దర్శనార్థమై భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివస్తుంటారు.ఈక్రమంలోనే అటవి రహదారి వెంట వన్యప్రాణుల సంచరం కూడా ఉంటుంది.శ్రీశైలం రహదారుల్లో అనేక మార్లు పెద్దపులి,చిరుత,ఎలుగుబంటి, దుప్పులు,జింకలు,తదితర జంతువులు వాహనదారులు ప్రత్యక్షంగా చూసిన సంఘటనలు కూడా కోకోల్లలు.ఈ వన్యప్రాణుల సంరక్షణకు మూడు జిల్లాలకు చెందిన అటవి శాఖ ఫీల్డ్‌డైరక్టర్ కార్యాలయం కూడా నెలకోని ఉంది. ఇక్కడి నుండి అటవిశాఖ అధికారులు నిత్యం వన్యప్రాణుల సంరక్షణకు ఆత్మకూరు అటవిశాఖ డిప్యూటి డైరక్టర్ ప్రాజెక్టు టైగర్ ఆత్మకూరు అదికారి అలాన్ చాంగ్ తెరాన్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ స్థానిక పారెస్ట్ రేంజ్ అఫీసర్ వి.నరసింహులుకు తగిన సూచనలు జారి చేస్తు సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుంటారు. శ్రీశైలంకు చెరువలో ఉన్నా శిఖరేశ్వరం వద్ద ఎలుగుబంటి సంచారాన్ని పసిగట్టిన అటవిశాఖ అదికారుల వెంటనే అప్రమత్తం అయ్యి దానిని బందించే ప్రయత్నం ముమ్మరం చేసారు.ఈ నేపధ్యాంలోనే ఆత్మకూరు డి.ఎఫ్.ఓ అలాంగ్ చాంగ్ ధెరాన్ శ్రీశైలం చేరుకోని శ్రీశైలం,శిఖరం ప్రాంతాల్లో సిబ్బందితో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కాగా ఎలుగుబంటిని పట్టుకునేందుకు శిఖరేశ్వరం వద్ద ఏర్పాటు చేసిన మూడు బోనులను పరిశీలించారు.అదే విధంగా శ్రీశైలంలోని చిరుతపులి సంచరించే ప్రదేశాన్ని కూడా పరిశీలించారు. ఈక్రమంలోనే


ఎలుగుబంటిని వాహనంలో తరలిస్తున్న సిబ్బంది

రేంజ్ సిబ్బందికి మరియు వైల్డ్‌లైఫ్ రెస్క్యూ సిబ్బందికి తగిన సూచనలు చేసారు.ఈక్రమంలోనే శిఖరేశ్వరం వద్ద ఏర్పాటు చేసిన బోనులో ఎట్టకేలకు అర్ధ రాత్రి సమయంలో ఎలుగుబంటిని చాకచక్యంగా బందించారు. బోనులో చిక్కిన ఎలుగుబంటిని అటవిశాఖ ఉన్నాతాధికారుల సూచనల మేరకు డిప్యూటి డైరక్టర్ అలాన్‌చాంగ్ ధెరాన్ సూచనల మేరకు రెస్క్యూ టీం, సిబ్బంది కలసి వెలుగోడులోని సూదం అటవి ప్రాంతానికి వాహనంలో తరలించడం జరిగింది.ఈ సందర్భంగా డిప్యూటి డైరక్టర్ అలాన్‌చాంగ్ దెరాన్ ప్రభాతవార్తతో మాట్లడుతూ శ్రీశైలంకు శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనంకు వచ్చే భక్తులకుకాని,రహదారి మార్గంను ప్రయాణం చేసే వాహానాదారులకు కాని వన్యప్రాణుల నుండి ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా తగిన విధంగా తమ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తం వహిస్తూ విధులను ≫7


శుక్రవారం అమలాపురంలో జరిగిన సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

# అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచం

## అమలాపురం సభలో చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 18, ప్రభాతవార్త:** తమకు అధికారం ఇస్తే భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచబోమని, అవసరమైతే తగ్గిస్తానని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శుక్రవారం రాత్రి జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని చార్జీలు మోత మోగిస్తూ ముఖ్యమంత్రి జగన్ పార్టీ ప్రజలపై బాదుడే అని విమర్శించారు. 2014-19 తమ ప్రభుత్వ కాలంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అందాల కోనసీమలో తాను మూడు రోజులు పర్యటించానని పూతరేకులు లాంటి మంచి మనసున్న మనుషుల్లో చిచ్చురేపారని ముఖ్యమంత్రి జగన్‌కు వైసిపి రంగులు మీదున్న మక్కువ ప్రజలపై, అభివృద్ధిపై లేదని విమర్శించారు. దళితులపై కనీసం ప్రేమ లేదని ముఖ్యమంత్రిని విమర్శించారు. నాలుగున్నరలుగా చీకటిపాలన సాగుతోందని, రానున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని సైకో జగన్ పోవాలని పిలుపునిచ్చారు. ప్రజల రక్తం తాగే జలగ ఈ జగన్మోహనరెడ్డి అని ఆర్టీసీ, మద్యం, ఇసుక,నిత్యవసర వస్తువులతో పాటు చెత్తపేరుతో కూడా నిత్యం దోచుకుంటున్నాడని ధ్వజమెత్తారు. కనీసంరోడ్లపై పడినగోతులు కూడా పూడ్చకుండా ≫7



# బ్రిక్స్ సదస్సులో కలవనున్న మోడీ, జిన్‌పింగ్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** భారత ప్రధాని నరేంద్రమోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మరోసారి భేటీ కానున్నారు. వచ్చే వారం దక్షిణాఫ్రికాలో జరిగే బ్రిక్స్ సదస్సు ఇందుకు వేదిక కానుంది. జోహన్నెస్‌బర్గ్‌లో జరిగే ఈ సదస్సుకు చైనా అధ్యక్షుడు వ్యక్తిగతంగా హాజరు అవుతారని ఆ దేశ విదేశాంగ శాఖ ప్రకటించింది. దీంతో మోడీ, జిన్‌పింగ్ భేటీపై ఆసక్తి నెలకొంది. ఇరువురునేతలు చివరిసారి గతేడాది నవంబర్‌లో బాలిలో జరిగిన జి20 సదస్సులో మాట్లాడుకున్నారు. అంతకు ముందు ఉజ్బెకిస్తాన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో మాత్రం ఇద్దరు నేతలు పలకరించుకోకపోవడం గమనార్హం. అంతర్జాతీయ వ్యవహారాలపై పాశ్చాత్య దేశాల ఆధిపత్యానికి సవాలు చేసే భౌగోళిక రాజకీయశక్తిగా ఎలా ఎదగాలనే విషయంపై చర్చించేందుకు బ్రిక్స్ దేశాలు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో జోహన్నెస్‌బర్గ్ వేదికగా ఆగస్టు 22, 24 తేదీల్లో సమావేశం కానున్నాయి. అయితే ఈ సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యక్తి ≫7


యార్లగడ్డ వెంకట్రావ్

# వైఎస్సార్సీకి యార్లగడ్డ గుడ్‌బై

## గన్నవరం సభలో టిడిపి తీర్థం

**గన్నవరం(కృష్ణా), ఆగస్టు 18, ప్రభాతవార్త :** గన్నవరం నియోజకవర్గ వై.కాంగ్రెస్ నాయకులు, కేడిసిసి మాజీ అధ్యక్షులు యార్లగడ్డ వెంకట్రావ్ వై.కాంగ్రెస్‌ను వీడుతున్నట్లు ప్రకటించారు. పాదయాత్రలో భాగంగా ఈనెల 22వతేదీ గన్నవరంలో జరిగే లోకేష్ బహిరంగసభలో యార్లగడ్డ టిడిపలో చేరే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో గన్నవరం నుండి ≫7

# రాజ్యసభ బిలియనీర్ ఎంపిల్లో మనోళ్లే అధికం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** రాజ్యసభ సభ్యుల్లో 12శాతం మంది బిలియనీర్లే ఉన్నారు. వారిలో 75 మందిపై క్రిమినల్‌కేసులు కూడా ఉన్నట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ ప్రకటించింది. తెలంగాణలో ఉన్న ఏడుగురు ఎంపిల ఆస్తులు మొత్తం 5596 కోట్లుగా ఉన్నాయి. అలాగే 11మంది ఆంధ్రప్రదేశ్ ఎంపిల ఆస్తులు 3823 కోట్లుగా ఉన్నట్లు తేలింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచేఎక్కువ మంది బిలియనీర్లు పార్లమెంటు ఉభయసభల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఎడిఆర్‌తోపాటు నేషనల్ ఎలక్షన్ వాచ్ సంయుక్తంగా క్రిమినల్, ఆర్థిక, ఇతర బ్యాక్‌గ్రౌండ్ వివరాలను మొత్తం పరిశీలనచేసింది. మొత్తం 233 రాజ్యసభ ఎంపిల్లో 225 మంది వివరాలను ఈ సంస్థలు సంయుక్తంగా అధ్యయనం చేసాయి. ప్రస్తుత రాజ్యసభలో ఒక స్థానం ఖాళీగా ఉంది. ఈ నివేదికప్రకారం 45శాతం అంటే ఆంధ్రప్రదేశ్‌నుంచి వచ్చిన 11మంది ఎంపిల్లో ఐదుగురు,తెలంగాణలో ఏడుగురు ఎంపిల్లో ముగ్గురు మహారాష్ట్రనుంచి 19 మంది ఎంపిల్లో ముగ్గురు, ఢిల్లీలోని ముగ్గురు ఎంపిల్లో ఒకరు పంజాబ్‌లోని ఏడుగురుఎంపిల్లో ఇద్దరు, హార్యానాలోని ఐదుగురు ఎంపిల్లో ≫7



# 'వివేకా' కేసులో అజయ్ కల్లం పిటిషన్ స్వీకరణ

**హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వివేకా హత్య కేసులో ఎపి మాజీ సిఎ స్, ఆ రాష్ట్ర ముఖ్య సలహాదారు అజయ్ కల్లం దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు శుక్రవారం విచారణకు స్వీకరించింది. వివేకా హత్య కేసులో తాను ఇచ్చిన వాంగ్మూలం బదులు వేరే అంశాలను సిబిఐ అధికారులు ఛార్జిషీట్ రూపంలో దాఖలు చేయడంపై అజయ్ కల్లం అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే.అయితే అజయ్ కల్లం పిటిషన్‌పై రిజిస్ట్రీ అభ్యంరాలు వ్యక్తం చేయగా వీటిని హైకోర్టు తోసిపుచ్చింది. అజయ్ కల్లం పిటిషన్‌ను మెయిన్ నంబర్ ఇవ్వాలని రిజిస్ట్రీని హైకోర్టు ఆదేశించింది. ≫7

# మావోయిస్టు అగ్రనేత రాజిరెడ్డి కన్నుమూత

## అగ్రనేత తలపై కోటిరూపాయల నజరాన

## పెద్దపల్లి జిల్లా మంథనిలో విషాదం


రాజిరెడ్డి (ఫైల్)

**మంథని - ప్రభాతవార్త :** నాటి పీపుల్స్‌వార్ నేటి మావోయిస్టు అగ్రనాయకుడు నాలుగు దశాబ్దాలకు పైగా ఉద్యమబాటలో ఉండి కొండపల్లి సీతారామయ్య, సత్యమూర్తి, గణపతి లాంటి అగ్రనాయకులతో కలిసి పనిచేసిన మల్లా రాజిరెడ్డి (74) అలియాస్ సంగ్రామ్ అలియాస్ దేశ్‌పాండే అలియాస్ గోపన్న మీసాలన్న అనారోగ్యంతో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ అడవుల్లో కన్నుమూశారు. మావోయిస్టులు రాజిరెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పించే వీడియోను సోషల్ మీడియాలో ≫7

వార్త

రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ, ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.

–రూసో

# రాక్షసత్వానికి మించిన ఉన్మాదం

మహిళా రక్షణకోసం చట్టాలమీద చట్టాలు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా నేరస్తులపై కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా అవేమీ ఆగడంలేదు. అంతకంతకు పెరిగిపోతున్నాయి. మానవీయ సంబంధాలకు తిలోదకాలు ఇస్తున్నారు. నైతికవిలువలు పట్టించుకోవడం లేదు. అగ్నిసాక్షిగా పెళ్లాడిన భర్తే కాలయముడుగా మారి కర్కశంగా హత్యలుచేస్తున్నారు. సొంత కూతురిపైనే అత్యాచారానికి ప్రయత్నించి మట్టుపెట్టాడు మరొక కామాంధుడు. ఇక ప్రేమించలేదని అన్నెంపున్నెం ఎరుగని అమాయక యువతులను దారుణంగా చంపినసంఘటనలు కోకొల్లలు. తాజాగా పెద్దపల్లిజిల్లాలో దారుణ సంఘటన చోటు చేసుకొన్నది. పొట్టచేతపట్టుకొని కూలీపనుల కోసం మధ్యప్రదేశ్ నుండి వచ్చిన పదిహేనేళ్ల బాలికపై ఓనలుగురు కిరాతకులు సామూహిక అత్యాచారానికి పాల్పడి, నరకం చూపించారు. చికిత్స అందక వాంతులతోపాటు, రక్తస్రావంతో తీవ్ర అస్వస్థతకు గురై మరణించింది. పోలీసుల జోక్యంతో ఈ కిరాతకం వెలుగు చూసింది. నిందితులను అదుపులోకి తీసుకొన్నారు. దాదాపు అన్ని సంఘటనల్లోనూ పోలీసులు నిందితులను ఒకటి, రెండు రోజుల వ్యవధిలోనే పట్టుకుంటున్నారు. కటకటాల వెనక్కిపంపుతున్నారు. అయినా మార్పురావడం లేదు. ఇటువంటి నేరాలకు పాల్పడినవారిని న్యాయస్థానాలుకూడా కఠినంగానే శిక్షిస్తున్నాయి. కుమార్తెపై లైంగికదాడికి పాల్పడిన తండ్రికి మరణించేవరకు కారాగారశిక్ష విధిస్తూ మొన్న మార్చిలో హైదరాబాద్‌లోని నాంపల్లి పన్నెండవ అదనపు ఎంఎస్‌జెకోర్టున్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఇలా ఎన్నోకేసుల్లో కఠిన శిక్షలుపడుతున్నాయి. అయినా పోలీసులన్నా, చట్టాలన్నా జంకు గొంకు లేకుండాపోతున్నది. ఇటీవల చదువులు నేర్పే గురువులే విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. కొన్ని కేసుల్లో తల్లిదండ్రులు నేరుగా వెళ్లి ఆ అధ్యాపకులకు దేహశుద్ధి చేసిన సందర్భాలుకూడా ఉన్నాయి. ఇక సామూహిక అత్యాచారాలు కూడా అంతేలేకుండాపోతున్నది. ఇటీవల హైదరాబాద్‌లో ఒక బాలికపై ఆరుగురు కామాంధులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన సంచలనం రేపింది. మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, లైంగిక వేధింపుల కేసుల్లో త్వరితగతిన విచారణ జరపాలని కేంద్ర హోంశాఖామంత్రి విజ్ఞప్తిచేశారు. జాతీయ నేరగణాంకాల ప్రకారం 2016–20 మధ్యకాలంలో మహిళలపై ఒక లక్షా అరవైనాలుగు వేలు అత్యాచార కేసులు నమోదుకాగా ఒక్క 2020లో దాదాపు ఇరవై ఎనిమిది వేలకుపైగా నమోదయ్యాయి. అయితే ఈ అఘాయిత్యాలను అరికట్టే విషయంలో ప్రభుత్వాలు ముందుజాగ్రత్త చర్యలుతీసుకోవడం లేదు. జరిగిన తర్వాత అభివృద్ధి చెందిన సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానంతో నిందితులను తొందరలోనే పట్టుకోగలుగుతున్నారు. కానీ జరగకుండా నిరోధించలేకపోతున్నారు. సమాజం కూడా ఈ విషయంలో సరైనరీతిలో స్పందించడం లేదేమోననిపిస్తున్నది. మొన్న హైదరాబాద్‌లో ఒక మహిళను వివస్త్రచేసి నానాహింస పెడు తుంటే ఒక్కరు కూడా అడ్డుకోకపోవడం అటుంచి వినోదం చూస్తున్నట్టు సెల్‌ఫోన్‌లలో వీడియోలు తీస్తున్నారంటే ఏమనుకోవాలి? సమాజం ఎటువైపు వెళ్తుంది? మొత్తంమీద దేశవ్యాప్తంగా కూడా ఈ వేధింపులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. చదువుసంధ్యలు పెరిగేకొద్దీ మనుషుల ప్రవర్తనలోమార్పు రావాలి. సాంకేతికంగా అభివృద్ధి చెందేకొద్దీ, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మంచిఏదో, చెడేదో గ్రహించేవిచక్షణా జ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమో ననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. మహిళలపై జరుగుతున్న దాడులు సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. మొన్న హైదరాబాద్‌లో జరిగిన సంఘటన ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు అద్దంపడుతున్నది. పదేళ్లలోపు బాలబాలికలు సైతం బాధితులవుతున్నారనే సమాచారం గందరగోళం కలిగిస్తున్నది. పాఠశాలకు వచ్చిపోయే మార్గాల్లో ఆకతాయిలు సూటిపోటిమాటలతో లేతమనస్సులను గాయపరుస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పోలీసులరికార్డులకు ఎక్కే అవకాశాలే తక్కువ. సంఘటనలు జరిగి గాయపడినప్పుడో, ప్రాణాలు పోయినప్పుడేతప్ప పోలీసుల దృష్టికి రావడంలేదు. ఇలాఎన్నో కేసులు నమోదుకాకుండానే మరుగునపడిపోతున్నాయి. ఏ యువతీ తాను వేధింపులకు గురవుతున్నానని పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఫిర్యాదుచేయడానికి సాహసించడం లేదు. పోలీసులు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పడం సాక్ష్యాలతో రుజువు చేయడం అయ్యే పనికాదని, ఒకవేళ అన్ని సమకూర్చినా వారు తీసుకునే చర్యలతో ఈ వేధింపులు ఆగిపోతాయని ఏ ఆడపిల్లనమ్మే పరిస్థితుల్లో లేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీటీమ్‌లు కొంతవరకు ఆకతాయిల ఆటలు కట్టించగలుగుతున్నాయి. కొందరు వలపన్ని పట్టుకుంటున్నారు. కానీ పటిష్టమైన కఠినమైన శిక్షలు వేయించలేకపోవడంతోతిరిగి జైలునుంచి వచ్చి అదే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఈ విషసంస్కృతి రోజురోజుకు పెరిగే సూచనలే కన్పిస్తున్నాయి. దీనిని నిరోధించాల్సిన బాధ్యత అటు పాలకులపైనే కాదు ఇటుసమాజంపై కూడాఉంది. ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారనేది నానుడి. సంస్కృతి, సంప్రదాయాలకు పెట్టింది పేరైన భారత్‌లో మాత్రం మహిళలకు భద్రత కొరవడుతున్నది. ఆదర్శణీయమైన, అత్యంత విలువైన మానవ వనరుల సంపదగా మహిళలను కొలవాల్సినదేశంలో నిత్యంవారిపై లైంగిక దాడులు, దౌర్జన్యాలు, వేధింపులు జరగడంఅత్యంత దురదృష్టకరం. చట్టాలు చేయడంతోనే సరిపోదు. రాజకీయాలకు అతీతంగా, త్రికరణశుద్ధిగా మహిళా రక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

# ప్రాణాలు తీస్తున్న చదువులను సంస్కరించాలి

*తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలో చెల్లించడం, వారు ఆశించిన మేరకు తాను చదవలేకపోవడం, చదివినా మనసుకెక్కకపోవడంతో మానసిక సంఘర్షణలకు గురై అటు తల్లిదండ్రులకు తాము ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను చెప్పిఒప్పించ లేక, ఇటు బోధన చేసిన అధ్యాపకులతో మనసు విప్పి తమ బాధలను వివరించలేక, మానసిక ఒత్తిడిని తట్టుకోలేక తనువు చాలిస్తున్నారు.*

దామెర్ల సాయిబాబ

మేధస్సును పంచేవారు మనిషి. మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతో ఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారే కరవైపోయారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాల పాలవుతున్నారు. విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం అందరిలోనూ ఆందోళన కలిగిస్తున్నది. విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువు చాలిస్తున్న భావిభారత పౌరులను చూసి దేశం నివ్వెరపోతున్నది. ఒకరు కాదు, ఇద్దరుకాదు యేటా దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడం సర్వత్రా ఆవేదన, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేరుస్తూ, కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటి వారు, భవిష్యత్‌లో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన దివ్వెలు అర్థాంతరంగా, ఆకస్మికంగా ఆరిపోతున్నారు. కనీ, పెంచినవారి ఆశలను చిదిమేస్తూ కుటుంబాల్లో అంధకారాన్ని నింపుతూ కనుమరుగవుతున్న ఈ విద్యాదీపాల వెనుక ఎన్నో కారణాలు పైకి కన్పిస్తున్నా ఒత్తిడికి తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులు ఆ గర్భశోకాన్ని భరించలేక అనారోగ్యంపాలై తనువులు చాలిస్తుంటే, మరికొందరు బలవంతపు చావులకు కూడా వెనుకాడడం లేదు. గతవారంలో తమిళనాడులో మెడికల్ కాలేజీలో ప్రవేశ అర్హత కోసం నీట్ పరీక్ష రెండుసార్లు రాసినా ఫలితం లేకపోవడంతో మూడోసారి వస్తుందో లేదో అనే అనుమానంతో పంతొమ్మిదేళ్ల జగదీశ్వరన్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఫొటోగ్రాఫ్ వృత్తిలో ఉన్న తండ్రి సెల్వశేఖర్ ఇంటికి చేరుకునేసరికి కుమారుడు ఉరివేసుకొని చనిపోయి ఉండడంతో జీర్ణించుకోలేకపోయారు. కుమారుడికి నాలుగేళ్ల వయసు ఉన్నప్పుడే తల్లిని కోల్పోయాడు. ఒక్కగాను ఒక్క కొడుకును తల్లి, తండ్రి అన్నీతానై అల్లారుముద్దుగా పెంచుకొని డాక్టర్ చేయాలని కలలు గన్నాడు. రెండేళ్ల క్రితం పన్నెండో తరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యాడు. ఆ తర్వాత ఒక ప్రైవేట్ విద్యాసంస్థలో శిక్షణ పొంది రాత్రింబవళ్లు కష్టపడి చదివి ప్రయత్నించినా సీటు రాలేదు. వస్తుందో, రాదో అనే అనుమానంతో జగదీశ్వరన్ ఉరివేసుకొని చనిపోయాడు. అంత్యక్రియలు పూర్తి చేసిన తర్వాత కుమారుని మరణాన్ని దిగమింగుకోలేక సెల్వశేఖర్ కూడా ఆ రాత్రి అదే ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అక్కడే కాదు దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. భారత్‌లో 1995 –2019 మధ్యకాలంలో వివిధ కారణాలతో లక్షాడెబ్బైరెండువేల అరవై మంది బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం ఎంసిఆర్‌బి స్పష్టంచేసింది. దేశంలో ప్రతి గంటకు సగటున ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నాడని ఎంసిఆర్‌బి గతంలో పార్లమెంటుకు నివేదించింది. పోనీ పది, ఇంటర్ పరీక్షలలో మంచిమార్కులతో పాస్ అయి పోటీ పరీక్షల్లో ర్యాంకులు సంపాదించి ఐఐటిల్లో సీట్లు పొందిన వారు సైతం ఈ చదువుల ఒత్తిడికి బలైపోతున్నారు. ప్రతిష్టాకరమైన ఐఐటీల్లో సీటు వచ్చిందని ఆనందంగా చేరుతున్న విద్యార్థులు కూడా అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. గత నెలలో హైదరాబాద్ ఐఐటిలో చదువుతున్న విద్యార్థి విశాఖపట్నం వెళ్లి సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ సంఘటన మరువకముందే మమతా నాయక్ అనే మరో విద్యార్థిని మొన్న బలవన్మరణానికి పాల్పడింది. 2019 నుంచి ఈ ఒక్క ఐఐటీలోనే ఏడుగురు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇక్కడే కాదు ప్రతిష్టాకరమైన జాతీయ విద్యాసంస్థల్లో చేరిన మెరికల్లాంటి విద్యార్థినీ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఐఐటీల్లో ఇప్పటి వరకు ముప్పైతొమ్మిది మంది విద్యార్థులు, కేంద్రీయ యూనివర్సిటీల్లో ఇరవైఐదు మంది, ఎన్ఐటిలలో మరో ఇరవైఐదు మంది, ఐఐఎంలలో నలుగురు, ఐసర్లలో ముగ్గురు, ట్రిపుల్ ఐటిల్లో ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. దేశంలో విద్యార్థుల బలవన్మరణాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని సైతం కదలించాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలని తెలియచేస్తూ 'ఎగ్జామ్స్ వారియర్స్' అనే పుస్తకాన్ని ప్రధానే

**ఒక్క మాట**

స్వయంగా రాశారు. పది, పన్నెండు తరగతుల విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని ఎలా తట్టుకొని జయించాలనే విషయాన్ని ఆ పుస్తకంలో విశ్లేషించారు. మార్కులకన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. ఈ బలవంతపు చావులకు కారణాలు ఎన్నో ఉన్నాయి. కారకులెందరో ఉన్నారు. ప్రాచీన భారత విద్యావిధానంలో కళలకు చక్కటి స్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షా విధానాలను అవలంబించేవారు. నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల పరీక్షల్లోపాల్గొనేందుకు విదేశాల నుంచి విద్యార్థులు తరలివచ్చేవారు. అప్పట్లో తరగతి గదుల్లో తక్కువ బోధించేవారు. ప్రయోగాత్మక విద్యకు అధికప్రాధాన్యత ఇచ్చేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వబడులే కానీ ప్రైవేట్ బడులు అంతగా లేకపోయేవి. ఎక్కడో ఒకటి, రెండు ఉన్నా వాటి నిర్వాహకులు కూడా లాభాపేక్షలేకుండా విద్యాబోధనే ధ్యేయంగా నడిపేవారు. తెలంగాణాలో వాటిని 'కాణిగ' బడులనేవారు. కానీ రానురాను విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందింది. మారుతున్న కాల, మాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో ప్రభుత్వపరంగా విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. విధానాలు, ఆలోచనలెన్నో ఉన్నాయి. అమలుకు నోచుకోవడం లేదు. ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మరొక పక్క పిల్లల చదువులకై తల్లిదండ్రులకు ఆరాటం, ఆసక్తి అంతకంతకు పెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే వారి జీవిత లక్ష్యంగా మారింది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సిందే. పిల్లల చదువుల కోసం పల్లెల నుంచి కడుపు చేతపట్టుకొని పట్టణాలకు, నగరాలకు వలసవచ్చి చిన్నాచితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. వచ్చేకొద్దిపాటి జీతంతో పొదుపు చేసి ఫీజులు కడుతున్నారు. మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. కేవలం కార్పొరేట్ కాలేజీల్లో చదివితేనే తాము కోరుకున్న కాలేజీల్లో కావాల్సిన కోర్సులో సీటు దొరుకుతుందనే ప్రచారం పెరిగిపోయింది. మరొక పక్క ఇంజినీరింగ్, ఐఐటి, మెడికల్ వంటి ఉన్నత విద్యను అభ్యసించినపిల్లలకు వెంటనే ఉద్యోగాలు దొరకడమో, లేక విదేశాల్లో జీవనోపాధిలభించడమో చూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలు కూడా అలాంటి జీవన సుఖాన్ని పొందాలని ఆరాటపడుతున్నారు. ఈ బలహీనతలను సొమ్ముచేసుకోవడంలో కొన్నికార్పొరేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఎన్నివేలమంది తమకాలేజీలో చదివితే ఎందరికి ర్యాంకులు వచ్చాయో చెప్పరు. కేవలం పదుల సంఖ్యలో వచ్చిన ర్యాంకులగూర్చి పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నారు. తమ కాలేజీలో చదివినవారికే ర్యాంకులు, సీట్లు వస్తాయని భ్రమలు కల్పిస్తున్నారు. ఇక పిల్లలపై పడుతున్న ఒత్తిడి అంతా ఇంతా కాదు. ఆటపాటల్లేవు, మరో ధ్యాస, వ్యాపకానికి అవకాశం లేకుండా చదివే లక్ష్యంగా రాత్రింవబళ్లు వారిపై ఒత్తిడి పెంచి చదివిస్తున్నారు. వారుపడుతున్న మానసిక ఒత్తిడి అంతా ఇంతా కాదు. ఈ మానసిక ఒత్తిడితోపాటు అశాంతి భరించలేక అటు తల్లిదండ్రులను ఒప్పించలేక, తమలో తాము నలిగి నలిగి విపరీతమైన టెన్షన్‌కు గురైఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తాను ఎందుకు ఆత్మహత్యకు పాల్పడాల్సి వచ్చిందో స్పష్టంగా లేఖలు రాసి తనువు చాలిస్తున్నారు. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలో చెల్లించడం, వారు ఆశించిన మేరకు తాను చదవలేకపోవడం, చదివినా మనసుకెక్కకపోవడంతో మానసిక సంఘర్షణలకు గురైఅటు తల్లిదండ్రులకు తాము ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను చెప్పిఒప్పించ లేక, ఇటు బోధన చేసిన అధ్యాపకులతో మనసు విప్పి తమ బాధలను వివరించలేక, మానసిక ఒత్తిడినితట్టుకోలేక తనువుచాలిస్తున్నారు. అయితే కొందరు అధ్యాపకులకు కొన్నిసంధర్భాల్లో అర్థమైనా యాజమాన్యాలవ్యాపారకాంక్ష వెరసి పెదవి విప్పలేకపోతున్నారు. ఇలా బట్టీపట్టి ర్యాంకులు సంపాదించిన వారిలో కొందరికి ఐఐటి లాంటి సంస్థలో చేరినా, అక్కడ బోధనాపద్ధతులు, విధానంలో ఇమడలేకపోతున్నారు. ఇలా ఈ చావులకు ఎన్నో కారణాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధానాల రూపకల్పన దిశగా మేధావులు ఆలోచించాలి. విద్యార్థిలోకాన్ని ఈ బలవంతపు చావులనుంచి బయటపడేసేందుకు ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన తరుణమిది. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థులను దేశం కోల్పోతుంది. ఏకోణంలో చూసినా చదువులపేరుతో లేత మనసులను బలిపీఠం ఎక్కించడం ఏమాత్రం సమంజసంకాదు. ●

> అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.



జార్జి బెర్నార్డ్ షా

> అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతి శాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

## ప్రజావాక్కు

### తమకోనీతి పరులకో నీతి

తమ పార్టీ ఎమ్‌పి మహిళల పట్ల ఎలా ప్రవర్తించినా వారిని ఎంతలా బాధించినా పర్వాలేదు అనుకుంటారు. బాధిత మహిళలను పట్టించుకోరు. కనీసం సానుభూతి అయినా చూపరు. బాధించినా ఎమ్‌పిని ఏమీ చేయరు. ఆయనకు ఎటువంటి శిక్ష విధించరు. తమపార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో మహిళలను సమాజంలోని ప్రతి పౌరుడు సిగ్గుతో తలవంచుకునేలా అవమానించినా అంతే వారికి బాధ అనిపించదు. అయితే తమ పార్టీకి చెందిన మహిళా ఎమ్‌పికో మహిళా మంత్రికో అవమానం జరిగితే ఊరుకుంటారా? తెలిసో, తెలియకో వారి పట్ల ఎవరైనా చిన్నపొరపాటు పని చేసినా నానా యాగీ చేస్తారు. గోరంతని కొండంతచేయడం కొండంత విషయాన్ని గోరంతగా భావించి తీసిపారేయడం బిజెపి నాయకులకి తెలిసినంతగా మరొకరికి తెలియదేమో.

-మిథునం, హైదరాబాద్

### వృద్ధులపై దయ చూపాలి

రాష్ట్రంలో వృద్ధులకు కలిగే ఇబ్బందులు సచివాలయం సిబ్బంది తొలగించాలి. ఒకవృద్ధునికి వయసు 60సంవత్సరాలు దాటే ఉంది. అయితే అతనికి ఆధార్ కార్డులో 59 సంవత్సరాలు అని ఉంది. అందుకే నీకు వృద్ధాప్య పింఛన్ రాదు అని సచివాలయం సిబ్బంది, వాలంటీర్ అంటున్నారు. సచివాలయం, వాలంటీర్ల తప్పుకాదు. ఇటువంటి పరిస్థితుల్లో మెడికల్ ఆఫీసర్, తహశీల్దార్‌ల వద్ద వయసు నిర్ధారించే పత్రాలు ఇవ్వాలని ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక జి.ఓ.ను జారీ చేసి సచివాలయానికి, మెడికల్ ఆఫీసర్‌లకు, తాహాశీల్దార్‌లకు జిల్లా కలెక్టర్‌లకు జి.ఓ నకళ్లు పంపాలి.

-శీరాపు శ్రీనివాసరాజు, విజయనగరం జిల్లా

### భాషా పండితుల పట్ల నిర్లక్ష్యమేలా?

స్కూల్ అసిస్టెంట్‌తో సమానమైన విద్యార్హత కలిగి ఉండి, సెకండరీ గ్రేడ్ టీచర్ హోదాతో ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతినుండి పదవ తరగతివరకు మాతృభాష బోధిస్తున్న పండితులకు ఉన్నతస్థాయిహోదా మాత్రం దక్కడం లేదు. సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదు. స్కూల్ అసిస్టెంట్లతో సమానంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న భాషా పండితుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి. వెట్టిచాకిరికి స్వస్తి పలకాలి. ముఖ్యమంత్రి ప్రపంచ తెలుగు మహాసభల హామీ మేరకు, స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు ఇస్తే న్యాయం కలుగుతుంది.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేటజిల్లా

### వీడని కులవివక్ష

బ్రిటిష్ వలస పాలన ముగిసినప్పుడు కులవివక్ష, మహిళల అణచివేత, మతపరమైన హింసతోసహ అన్ని రకాల దోపిడీ, అణచివేత నుండి విముక్తి పొందాలనిభారతదేశ ప్రజలు ఆశించారు. కొత్త పాలకులు మనదేశ ప్రజల కన్నీళ్లు తుడుస్తామని హామీ ఇచ్చారు. స్వతంత్ర భారతరాజ్యం సమాజంలోని సభ్యులందరినీ మనుషులుగా, పౌరులుగా సమాన హక్కులతో పరిగణిస్తుందని ప్రజలు ఆశించారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా మణిపూర్, హర్యానాలలో ఇటీవల జరిగిన సంఘటనలు దేశంలోని భయంకరమైన పరిస్థితులకు నిదర్శనం. ప్రజలు తమతమ కులం, జాతి, గిరిజన గుర్తింపు ఆధారంగా హింసాత్మక దాడులకు గురి అవుతున్నారు. వలస పాలన నుండి విముక్తి, ఆర్థిక దోపిడీ నుండి లేదా పేదరికం, ఆకలి నుండి స్వేచ్ఛను తీసుకురాలేదు.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### ఊహాలోకంలో హీరోలు

సినిమాహీరోలు పాల్గొనే బహిరంగ సభలకు తండోపతండాలుగా జనం వస్తారు. వారితో ఆ హీరో అభిమానులు కూడా ఉంటారు. వారు తమ అభిమాన హీరో మాట్లాడే ప్రతిమాటకు చప్పట్లు కొడతారు. ఈలలు వేస్తారు. కేకలు పెడుతూ నానా గొడవ చేస్తారు. చిరంజీవి విషయంలోనూ ఇలానే జరిగింది. ఆయన ఎక్కడ బహిరంగ సభ పెట్టినా ఇసుక వేస్తే రాలనంత మంది జనం వచ్చారు. అడుగడుగునా హారతులు పట్టి ఆశీర్వదించారు. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. దాంతో తాను గెలిచేసినట్టు అధికారంలోకి వచ్చేసినట్టు ముఖ్యమంత్రిని అయిపోయినట్టు ఊహాలోకాల్లో విహరించారు. అయితే ఆయన ఊహలు నిజం కాలేదు. అనుకున్నదొక్కటిఅయిందొక్కటిబోల్తాపడ్డావులే అన్నట్టుగా అయింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పెరుగుతున్న అవినీతి

బిజెపి జాతీయనాయకులు ఆంధ్రప్రదేశ్‌కివెళ్లి జగన్ పాలన అంతా అవినీతిమయం అంటారు. తెలంగాణకు వచ్చి కెసిఆర్ పాలనను అదేమాట అంటారు. ఇంతటి అవినీతి ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలోను లేదని అంటారు. మరో ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రానికి వెళ్లినా అంతే. ఎన్నికలు జరిగేముందు వారి నోటి నుంచి వచ్చే మాట ఇదే. అయితే నిన్నమొన్నటివరకు వారిపాలనలో ఉన్న కర్ణాటకలో బహిరంగంగా అవినీతి కార్యకలాపాలు జరిగాయి. బొమ్మై ప్రభుత్వంనలభైశాతం కమిషన్ల ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంది.

-జి. అశోక్‌రాయ్, నెల్లూరుజిల్లా

# సమగ్ర భావాల చిత్రమే ఫొటోగ్రఫీ


కామిడి సతీష్‌రెడ్డి

అందమైన జ్ఞాపకాలు, తియ్యటి అనుభూతులు, మధుర ఘట్టాలు, విషాద సన్నివేశాలు, వెలకట్టలేని దృశ్యాలను పదికాలాలపాటు పదిలంగా మనకళ్లముందు ఉంచేది ఫొటో. జీవితంలో అత్యంత సంతోషకరమైన క్షణాలను, గత స్మృతులను నెమరవేసుకోవడం ఫొటోలతోనేసాధ్యం. వంద మాటలతో చెప్పలేనిది ఒక్క ఫొటోతో చెప్పొచ్చు. మనసు దోచే దృశ్యాలు. ఆలోచింపచేసే రూపాలు, వెరసి ఫొటోగ్రఫీ. అంతటి శక్తివంతమైనది ఫొటోగ్రఫీ. ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఎన్నో భావాలను ఒక చిత్రంతో తెలిపే గొప్పదనం ఫొటోగ్రఫీకి ఉంది. ఆధునిక కాలంలో మానవజీవితంతో ఫొటోగ్రఫీకి విడదీయలేని బంధం ఉంది. ఫొటోగ్రఫీకి శతాబ్దాల చరిత్ర ఉంది. రసాయనాలతో రూపొందించిన ప్లేటుపై కాంతిచర్యతో ఓ రూపాన్ని బంధించడాన్ని ఫొటోగ్రఫీ అంటారు. రెండు గ్రీకు పదాల కలయికే ఫొటోగ్రఫీ. ఫొటో అంటే చిత్రం. గ్రఫీ అంటే గీయడం అని అర్థం. ఫొటోగ్రఫీ అంటే కాంతితో చిత్రాన్ని గీయడం. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు తెలుపులతో ప్రారంభమైన ఛాయాచిత్రం కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది. డిజిటల్ సాంకేతిక విప్లవం ఫలితంగా ఇప్పుడది సెల్‌ఫోన్‌లో ఒదిగిన కెమరాలు, పాకెట్ కెమెరాల రూపాల్లో సామాన్యుడి చేతిలో ఇమిడి ఉంది. ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జే.ఎం. డాగ్యూరే 1837లో ఫొటోగ్రఫీ ప్రాసెస్‌ను కొనుగొన్నారు. అంతకుముందు 1826లో ఫ్రాన్స్‌కు చెందిన జోసెఫ్ నైసిఫోరా నీప్స్ ఫొటోగ్రఫీ చరిత్రలో తొలిసారిగా ఛాయాచిత్రాన్ని తయారు చేశారు. ఇంటి వెనుక పెరట్లో ఎనిమిది గంటలపాటు ఛాయాచిత్రాన్ని సిల్వర్ అణువులు ఉన్న ప్లేట్‌పై బంధించారు. కానీ దానిని ఎక్కువ రోజులు నిల్వ చేయలేకపోయారు. 1839జనవరి 9 ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం ఫొటోగ్రఫీపై పెటెంట్ హక్కులను కొనుగోలు చేసి దానిని ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే యేటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా జరుపుతున్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కౌన్సిల్ 1991 నుంచి దేశంలో ప్రతియేటా ఆగస్టు 19న ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జరపడం ప్రారంభించింది. మనదేశంలో 1857 వరకు కూడా ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. కేవలం బ్రిటిష్‌రాజు, జమిందారులు, సిపాయిలు మాత్రమేదీన్ని ఉపయోగించేవారు. 1877 నుంచి ఫొటోగ్రఫీ సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. దేశంలో మొట్టమొదటిసారిగా లాలా దీనదయాళ్ ఫొటోగ్రఫీకి శ్రీకారం చుట్టారు. ఫొటోగ్రఫీకి ప్రాణమైన కెమెరాలు మొదట్లో చాలా పెద్ద సైజులో డబ్బా అంత ఉండేవి. ఆ పరికరాల ధర తక్కువే అయినా మానవ కృషి నైపుణ్యంపైనే ఫొటోగ్రఫీ ఆధారపడి ఉండేది. మొదట్లో ఎయిమ్ అండ్ షూట్ కెమెరాలు వాడుకలో ఉండేవి. ఇవి ఆకారంలో పెద్దగా ఉన్నా కొద్దిదూరంలోని వస్తువులనే కెమెరాలలో బంధింగలిగేవి. తర్వాత ఫీల్డ్ కెమెరాలు వచ్చాయి. ఇవే నల్లగుడ్డతో ముసుగు వేసుకొని ఫొటోతీసే కెమెరాలు. ఆ తర్వాత టిఎల్ఆర్ (ట్విన్‌లెన్స్ రిఫ్లెక్టర్) కెమెరాలు వచ్చాయి. మెడలో కెమెరా వేసుకొని కిందికిచూస్తూ ఫొటోలు తీసేవారు. ఎస్ఎల్ఆర్ (సింగిల్ లెన్స్ రిఫ్లెక్టర్) కెమెరాలు వచ్చిన తర్వాత 35 ఫొటోలు తీసే సామర్థ్యం వచ్చింది. ఇందులో లెన్స్ మార్చుకునే సదుపాయమూ వచ్చింది. ఆ తర్వాత డిజిటల్ కెమెరాల రాకతో ఫొటోగ్రఫీకి నిర్వచనమే మారిపోయింది. చిన్న సైజు మెమొరీ కార్డుతో వందలాది ఫొటోలు తీసే సామర్థ్యం, స్పష్టమైన రంగుల్లో అద్భుతమైన ఫొటోలు తీసే నైపుణ్యం అందరికీ అందుబాటులోకి వచ్చింది. కేవలం ఫొటోగ్రఫీనే వృత్తిగా ఎంచుకునేవారు కొందరైతే మరికొందరు సృజనాత్మకతను చాటుకునేందుకు ఫొటోగ్రఫీపై మక్కువ చూపిస్తున్నారు. హైదరాబాద్‌లో ఫొటోగ్రఫీ సంబంధిత రంగాల్లో విస్తృతమైన అవకాశాలున్నాయి. రోజుకో కొత్తదనాన్ని ఆస్వాదించే నగరంలో ఫ్యాషన్ రంగంలో ఎక్కువ అవకాశాలున్నాయి. నగరంలోని జెఎన్‌టియూలో బ్యాచలర్ ఆఫ్‌ఫైన్ ఆర్ట్స్, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వెంకటేశ్వర ఫైనార్ట్స్ కళాశాల, లకోటియా ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఫొటోగ్రఫీలో శిక్షణనిస్తున్నారు. వీటిలోనే కాకుండా పలు ప్రైవేట్ శిక్షణ కేంద్రాల్లో కూడా ఫొటోగ్రఫీలో శిక్షణ ఇస్తున్నారు. ఆర్థికంగా వెనుకపడ్డ ఫొటోగ్రాఫర్‌లను గుర్తించి వారికిలోను సౌకర్యంకల్పించాలి. 51 సంవత్సరాలు దాటిన వారికి నెలనెల పింఛన్ ఇవ్వాలి. ●

# పెరుగుతున్న ఆర్థిక అసమానతలకు కారకులెవరు?

బి.లలితానంద ప్రసాద్

అతి పురాతన ప్రజాస్వామ్య దేశంగానే కాక అత్యంత సంపన్న దేశంగా ఆర్థికంగా, వాణిజ్యపరంగా, సాంకేతికంగా, సైనికంగా వివిధ రూపాల్లో అగ్రరాజ్యం అమెరికా ఎన్నెన్నో ఇతర దేశాలకు ఒక ఆదర్శంగా, అమెరికా అనుసరించే మార్గం చిరకాలంగా భాసిల్లుతుంది. అన్ని ప్రజాస్వామ్యదేశాల్లో మాదిరిగానే ఇక్కడ కూడా ఆర్థికం రాజకీయం కలగలిసి పోయింది. పర్యవసానంగా అక్కడ ఆర్థిక అసమానతలు అనూహ్యంగా పెరిగిపోయాయి. వీటికి ప్రోద్బలం అక్కడి స్వతంత్ర ఆర్థిక వ్యవస్థ, స్వేచ్ఛ వాణిజ్యం, ఫ్రీ మార్కెట్ లాంటివి కారణాలుగా నిపుణులు పరిగణిస్తూ ఉంటారు. వీటి వెనుక అసలు కారణాలు ఇప్పుడు బహిర్గతం అవుతున్నాయి. కటిక వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. అక్కడ జరిగిన, జరుగుతున్న ఆడిట్‌పై ఆడిట్ నివేదిక రూపంలో, తనిఖీలలో అత్యున్నత ప్రమాణాలు అమెరికాతోపాటు ఎక్కడైనా పెట్టుబడుల మార్కెట్లు, పెట్టుబడిదారులకు ఎల్లప్పుడూ అత్యవసరం. తప్పనిసరి. ఈ దృష్టితోనే ఇదే విషయంలో అప్పటిఅమెరికా అధ్యక్షులు జార్జ్ డబ్ల్యూబుష్ ఆడిట్‌పై పర్యవేక్షణ నియామక బోర్డుపై సంతకం చేసే సందర్భంగా స్వేచ్ఛ మార్కెట్ ప్రాథమిక సూత్రాల అయిన కొనుగోళ్లు, అమ్మకాలు, పొదుపు, పెట్టుబడి, లాంటి వాటిలో స్పష్టమైన నిబంధనలు, పూర్తి నిజాయితీతో కూడిన విశ్వసనీయత అవసరం. అసలైన సవాళ్లు, నిజమైన సవాళ్లు వీటి వాస్తవిక నిజాయితీ సమాచారంపై ఆధారపడి ఉంటుంది అని ఇచ్చిన సందేశం వీటి ప్రాధాన్యతను ప్రస్ఫుటం చేస్తుంది. ఇది వీటి అవశ్యకతను తెలుపుతుంది. ఈ ఆడిట్‌పై ఆడిట్ చేసే పర్యవేక్షక బోర్డు రిపోర్టులు గమనిస్తే అమెరికాలో వరుసగా రెండవ సంవత్సరం కూడా అక్కడి సంస్థలు, కంపెనీలు ఇచ్చే రిపోర్టుల్లో నాణ్యత పడిపోవడం గమనార్హం. ఇది ఎంతో అసమర్ధనీయం. ఈ బోర్డు గత నెల 24న రిలీజ్ చేసిన అంతిమ రిపోర్టు ప్రకారం వారి తనిఖీ 2022కు సంబంధించిన రిపోర్టులోదాదాపు నలభై శాతానికి మించిన లోపాలతో ఉన్నట్లు పేర్కొన్నారు. ఆ లోపాలలో వారు కనుగొన్నది, వాటిని అంతకు ముందు ఆడిట్ చేసిన వారు వ్యక్తపరిచిన అభిప్రాయాలకు ఎలాంటి ఆధారాలు లేవు. ఈ బోర్డు రిపోర్టు తెలిపేది ఏమంటే రిపోర్ట్‌లపై అమెరికాలో ప్రామాణికతపై సంతకాలు చేసేవారు సంబంధిత ఫైనాన్షియల్ స్టేట్మెంట్‌పై తనిఖీ చేయాల్సినంతగా చేయడం లేదని రుజువు అవుతుంది. ఏ విధంగా పరిగణించినా ఇది చాలా తీవ్ర



సమస్య. ఈ తనిఖీ బోర్డు సంబంధిత ఆడిట్ సంస్థలపై తగు చర్యలను ఎన్ఫోర్స్మెంట్ విభాగాలకు అప్పగించుటకు ఏమాత్రం సంశయించలేదు. గత సంవత్సరం 2022లో ఈవిధంగా చర్యలు గైకొని అపరాధ రుసుము విధించినవి అంతకుముందు 2021లో కన్నా రెట్టింపు ఉన్నట్లు బోర్డు పేర్కొంది. ఆడిట్ క్వాలిటీ పెరగాలంటే ఆడిటర్లు తమ బాధ్యతల నిర్వహణలో పారదర్శకత కీలకం. అది శక్తివంతమైనదిగా గుర్తించాలి. పాటించాలి. వీటిలో పారదర్శకత కొరకు చేసే ప్రయత్నాలలో భాగంగా ఈ బోర్డు తమ రిపోర్టుల్లో అదనపు సమాచారం పొందుపరుస్తుంది. గతంలో ఎన్నడూలేనంతగా వాటిలో ఆడిటర్ల స్వతంత్ర నియంత్రణతో సహా, గత నెల జులై మధ్యలో వారి వెబ్‌సైట్లలో ఇందుకొరకు అదనపు పరికరాలు ఏర్పరిచారు. తద్వారా ఆడిట్ సంస్థల దేశవ్యాప్త వైఫల్యాలను పరస్పరం పోల్చుకోవడానికి, స్వీయ మెరుగుదలకు. వీటి ద్వారా కంపెనీ డైరెక్టర్లు, ఆడిట్ కమిటీలు వీటిని ఉపయోగించుకోవడం ద్వారా ఆడిట్ సంస్థల తనిఖీ ఫలితాల్లో మరింత బాధ్యతాయుతంగావించడానికి, పెట్టుబడిదారుల తరపున మరింత క్లిష్టమైన ప్రశ్నలు సంధించడానికి కాను. అంతిమంగా ఈ వైఫల్యంపై బాధ్యత అంతా ఆడిటర్లదే. కాబట్టి వారే దీన్ని సరిదిద్దాలి. తాము ఆడిట్ చేసే సంస్థల జవాబుదారీ తనం కూడా ఈ విషయంలో వారికి అదనపు ప్రోత్సాహాన్ని ఇస్తుంది అనేది కాదనలేని వాస్తవం. ఈ ప్రతి సంవత్సరం పెరిగే ఆడిట్ రిపోర్టులో నాణ్యత లోపాలకు కారణాలు అనేకం. అవి సంస్థ, సంస్థకు తేడాలు ఉంటాయి. అందువలన వీటన్నింటిని సరిదిద్దాలి. అంటే ఒకమూస ప్రమాణాలు చాలవు. దీనికి సంబంధించిన కారణాలను బట్టి అందుకు అనుగుణంగా అవసరమైన చర్యలు చేపట్టాలి. కొందరి అభిప్రాయం వీటికి కొవిడ్–19 కారణమంటున్నారు. అప్పటి రాజీనామాలు, టాలెంట్ కొరతతో తీవ్ర పోటీకి దారితీసిందంటున్నారు. మూడు సంవత్సరాల అనంతరం కూడా ఇంకా ఈ సాకులు చెల్లవు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి సంస్థలన్నీ సరికొత్త వ్యూహాలు రూపొందించుకోవాలి. అలాగే కొవిడ్–19 వివరణతో 40 శాతం లోపాల్ని ఏమాత్రం కప్పిపుచ్చలేదు. ఈ బోర్డు తనిఖీ చేసిన అనేకసంస్థలు సంవత్సరాల తరబడి ఈ లోపాలకు పాల్పడుతున్నాయి. పెట్టుబడిదారులు సహజంగా ఆడిట్ రిపోర్ట్‌లను విశ్వసిస్తారు. క్యాపిటల్ మార్కెట్లో పెట్టుబడులకు వారి ఫైనాన్షియల్ రిపోర్టింగ్‌లతో సరిచూసుకుంటారు. ఆ విశ్వాసాన్ని సదా నిలుపుకోవడానికి, పెంచుకోవడానికి ఆడిటర్లు బాధ్యతగా, నిజాయితీతో, పూర్తి విశ్వసనీయ రిపోర్టులు మాత్రమే ఇవ్వాలి. లేకుంటే ఆయా సంస్థలపై పెట్టుబడి, పెట్టుబడిదారుల భవిష్యత్తు తలకిందులవుతాయి. అమెరికా లాంటి అగ్రదేశంలోనే సాంకేతికంగా, చట్టపరంగా, ప్రభుత్వజోక్యం ఏమాత్రం లేకుండా ఎంతో పటిష్టంగా ఉందనుకునే చోటే ఈఆడిట్ల బాగోతం ఇంత లక్షణంగా ఉంటే ఇక మనలాంటి వర్ధమాన దేశాల పరిస్థితి ఏమిటో ఆలోచించాలి. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మణిపూర్‌లో సురక్షిత ప్రాంతాలకు పోలీసులు, ఉద్యోగుల బదిలీ!

**ఇంఫాల్, ఆగస్టు 18:** మణిపూర్‌లో వివిధ జాతుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొంది. దాదాపు 2వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను సురక్షిత ప్రాంతాలకు బదిలీ చేసింది. వీరిలో పోలీసులు కూడా ఉండడం విశేషం. ఇటీవల ఆ రాష్ట్ర



ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అందచేసిన నివేదికలో ఈ విషయాన్ని పేర్కొంది. దాదాపు నాలుగు నెలల నుంచి మణిపూర్‌లో జాతుల మధ్య తీవ్రమైన హింస చెలరేగిన విషయం విదితమే. దీంతో ప్రభుత్వ కార్యాలయాలు, న్యాయస్థానాల్లో పనిచేసే సిబ్బంది మధ్య కూడా తీవ్రమైన అంతరాలు తలెత్తాయి. ఇటీవల రాష్ట్రానికి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు ప్రధాని మోడీకి లేఖ రాశారు. పర్వత ప్రాంతాల్లోని ఐదు జిల్లాల వరకు ప్రత్యేకంగా ఓ చీఫ్ సెక్రటరీ, డిజిపిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ లేఖ రాసిన వారిలో బిజెపి ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. వారు కోరిన ఐదు జిల్లాల్లో చురాచాంద్‌పుర్, కాంగ్‌పోక్పి, చందేల్, తాంగ్‌నౌపాల్, ఫర్జాల్‌కు కలిపి ఈ అధికారులను నియమించాలని వారు కోరుతున్నారు. ఈ ప్రాంతాల్లో కుకీ-జో ఆదివాసులు అధికంగా నివసిస్తుంటారు. ఇంఫాల్ లోయ తమకు ఏమాత్రం సురక్షితం కాదని పేర్కొన్నారు. ప్రభుత్వ పనితీరులో కీలకమైన హైకోర్టు, సచివాలయం, పోలీసు ప్రధాన కార్యాలయం ఇంఫాల్‌లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో తమకు ప్రత్యేక కార్యాలయాలు అవసరమని కుకీ-జో ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. అప్పుడు తమ వర్గాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు సమస్యలను ఎదుర్కోవడం తగ్గుతుందని పేర్కొంటున్నారు. ఈ నేలారంభంలో మణిపూర్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు స్టేటస్ రిపోర్టును అందించింది. ఐఎఎస్ అధికారులు, డ్రైవర్లు, ఫ్యూన్లు, సెక్యూరిటీ గార్డులు, స్కూల్ టీచర్లను వారు సురక్షితంగా భావించే ప్రాంతాలకు బదిలీ చేసినట్లు పేర్కొంది.

# మధ్యప్రదేశ్‌లో బిజెపి 18 యేళ్ల పాలనంతా కుంభకోణాలమయం




## కాంగ్రెస్ 'అభియోగపత్రం' విడుదల

**భోపాల్, ఆగస్టు 18:** మధ్యప్రదేశ్‌లో గత 18 యేళ్లలో బిజెపి ప్రభుత్వ ఆధ్వర్యంలో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలను క్రోడీకరించి ఓ 'అభియోగపత్రం'ను కాంగ్రెస్ పార్టీ శుక్రవారం విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్ శాఖ చీఫ్ కమల్‌నాథ్ ఇక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గూగుల్‌లో 'స్కామ్' అని వెతికితే ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చిత్రం తెర పైకి వస్తుందని ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్‌లో గత 18 యేళ్ల కాలంలో అవినీతి కుంభకోణాల్లో శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వం ప్రపంచ రికార్డు నెలకొల్పిందని కమల్‌నాథ్ అన్నారు. బిజెపి స్కామ్‌ల చిట్టా చాంతాడంతా ఉందని, అందులో ప్రధానమైన కుంభకోణాల గురించి పేర్కొంటూ అభియోగాల చిట్టాలో పేర్కొన్నామని ఆయన అన్నారు. 50 శాతం కమీషన్ రాజ్‌ను ఏకంగా కుంభకోణాల రాష్ట్రంగా బిజెపి ప్రభుత్వం మార్చేసిందని మధప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ కమల్‌నాథ్ దుయ్యబట్టారు. 2018 నుంచి 2020లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ కుంభకోణాలపై ఎందుకు దర్యాప్తు చేయించలేదని విలేఖరులు ప్రశ్నించగా తాను 2018 మోడల్‌ను కాదని, తానిప్పుడు 2023 మోడల్‌నని కమల్‌నాథ్ అన్నారు. తమ ప్రభుత్వం కేవలం 15 నెలల కాలమే అధికారంలో ఉందని, అందులో రెండున్నర నెలలు 2019 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి నమూనా ప్రవర్తనా నియమావళితోనే సరిపోయిందన్నారు. తమ ప్రభుత్వ హాయాంలో ఎంతసేపు మధ్యప్రదేశ్‌కు పెట్టుబడులు వచ్చేలా ఎలా తీర్చిదిద్దాలనే యోచనలోనే ఉన్నామె తప్ప అవినీతి, కుంభకోణాలపై దర్యాప్తుపై దృష్టి కేంద్రీకరించలేకపోయామని కమల్‌నాథ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన అభియోగపత్రంలో 254 కుంభకోణాల జాబితాను ఇచ్చామని, అందులో ప్రధానంగా 2,000 కోట్ల వ్యాపమ్ స్కామ్, అక్రమ మైనింగ్ (50,000 కోట్లు), ఇ-టెండర్ కుంభకోణం (3,000) కోట్లు, ఆర్టీఓ స్కామ్ (25,000 కోట్లు), మద్యం కుంభకోణం (86,000 కోట్లు), మహాకాళ్ లోక్ (100 కోట్లు), విద్యుత్ స్కామ్ (94,000 కోట్లు) వీటి ప్రస్తావన ఉందన్నారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మీడియా సమావేశంపై మధ్యప్రదేశ్ బిజెపి అధ్యక్షుడు విష్ణుదత్ శర్మ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కమల్‌నాథ్‌ను కరప్షన్‌నాథ్‌గా అభివర్ణించారు. కమల్‌నాథ్ 2023 మోడల్ కాదని, ఆయన 1984 మోడల్ అని అన్నారు. అప్పటి కాలంలో కాంగ్రెస్ హాయాంలో సిక్కు వ్యతిరేక విధ్వంసం, చాలా అంశాలకు ఆయన మోడల్ అని విష్ణుదత్ శర్మ విరుచుకు పడ్డారు. ఇదిలా ఉండగా ఈ యేడాది ఆఖరులో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉందని, ఈ నేపథ్యంలోనే తమ పార్టీ గురువారం అభ్యర్థుల జాబితాను విడుదల చేసిందని అన్నారు.

# రాణా పిటిషన్ కొట్టివేత.. భారత్‌కు అప్పగించేందుకు లైన్ క్లియర్?



**వాషింగ్టన్, ఆగస్టు 18:** 26/11 ముంబైపై దాడుల కేసులో కీలక నిందితుడైన తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించడంపై కాస్త ముందడుగు పడింది. తనను భారత్‌కు అప్పగించాలన్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ రాణా వేసిన ది రైటాఫ్ హెబియస్ కార్పస్ పిటిషన్‌ను అమెరికా కోర్టు కొట్టేసింది. అయితే కోర్టు నిర్ణయాన్ని రాణా సవాల్ చేసేందుకు ఇంకా అవకాశాలు మిగిలే ఉన్నాయి. తహవూర్ రాణాను అప్పగించాలని భారత్ చేసిన అభ్యర్థనకు అనుకూలంగా ఇటీవల కాలిఫోర్నియా జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. భారత్-అమెరికా మధ్య ఉన్న నేరస్థుల అప్పగింత ఒప్పందానికి అనుగుణంగా కోర్టు ఈ ఆదేశాలిచ్చింది. అయితే ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ రాణా ఇదే కోర్టులో ది రైటాఫ్ హెబియస్ కార్పస్ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఇది రెండు రకాలుగా అమెరికా-భారత్ నేరస్థుల అప్పగింత ఒప్పందాన్ని ఉల్లంఘిస్తుందని రాణా తరపు అటార్నీ సదరు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికాలో ఈ కేసుకు సంబంధించి అపరాధిగా తేలినా లేదా నిరపరాధిగా నిరూపించినా, అమెరికా-భారత్ ఒప్పందం ప్రకారం సదరు వ్యక్తిని అప్పగించడం కుదరదని రాణా తరపు అటార్నీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే రాణాను ఇల్లినాయిస్ కోర్టు నిర్దోషిగా పేర్కొంది.

అయితే రాణా వాదనలను తోసిపుచ్చిన కాలిఫోర్నియా జిల్లా కోర్టు, అతడి పిటిషన్‌ను కొట్టేసింది. దీంతో రాణాను భారత్‌కు అప్పగించేలా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఆదేశాలు జారీచేసేందుకు మార్గం సుగమమైంది. అయితే అప్పగింత ఆదేశాలను సవాల్ చేసేందుకు రాణాకు ఇంకా అవకాశాలున్నట్లు తెలుస్తోంది. రైటాఫ్ పిటిషన్ కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ రాణా నైన్త్ సర్క్యూట్ కోర్టులో అప్పీల్ చేశాడు. ఈ అప్పీల్‌పై విచారణ పూర్తయ్యేదాకా తన అప్పగింతపై స్టే విధించాలని కోరాడు. దీనిపై న్యాయస్థానం త్వరలోనే విచారణ జరపనుంది. 2008 నవంబరు 26న ముంబైలో ఉగ్రమూకలు జరిపిన భీకర దాడిలో దాదాపు 166 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ కేసులో రాణా కీలక నిందితుడిగా ఉన్నాడు. పాకిస్థాన్ మూలాలున్న రాణా, ఆ దాడులకు ఆర్థికసాయం చేశాడన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు.


# తాజా కరోనా కేసులు 50

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,96,476కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,111మంది కోలుకోగా 1441 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,924కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.

## విద్యార్థుల వరుస ఆత్మహత్యల ఎఫెక్ట్

# కోటాలో కొత్త రకం ఫ్యాన్లు!


**కోటా, ఆగస్టు 18:** వివిధ పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన రాజస్థాన్‌లోని 'కోటా' విద్యార్థుల వరుసప ఆత్మహత్యలు కలవ రపెడుతున్నాయి. దీంతో అప్రమత్తమైన స్థానిక యంత్రాంగం ఆత్మ హత్యల నివారణకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగం గానే కోటాలోని



అన్ని హాస్టళ్లు, పెయింగ్ గెస్ట్ (పిజి) వసతుల్లో స్ప్రింగ్ లోడెడ్ ఫ్యాన్లను ఏర్పాటుచేయాలని జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశించారు. ఐఐటి, జెఇఇ, నీట్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు పొరుగు రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు కోటాకు వచ్చి శిక్షణ పొందుతారు. ఈ యేడాది దాదాపు 2.5 లక్షల మంది అక్కడ శిక్షణ తీసుకుంటున్నట్లు అంచనా. అయితే గత కొద్ది రోజులుగా ఇక్కడ తరచూ విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ యేడాది ఇప్పటికే 20 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. గత ఎనిమిదేళ్లతో పోలిస్తే ఈ యేడాది కోటాలో ఆత్మహత్యల సంఖ్య ఎక్కువగా ఉంది. ఈ క్రమంలోనే కోటా జిల్లా యంత్రాంగం గతవారం సమావేశం నిర్వహించింది. విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు పలు నిర్ణయాలు తీసుకుంది. మృతి చెందిన విద్యార్థుల్లో ఎక్కువ మంది ఫ్యాన్‌కు ఉరేసుకునే మరణించినట్లు గుర్తించిన అధికారులు, హాస్టళ్లు, పిజి గదుల్లో తక్షణమే వాటిని తొలగించాలని నిర్ణయించింది. వాటి స్థానంలో స్ప్రింగ్ లోడెడ్ ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. లోడ్‌ను గుర్తించిన క్షణంలోనే అన్‌కాయిన్ అయ్యేలా ఈ ఫ్యాన్లను తయారుచేశారు. అంటే లోడ్ గుర్తించగా ఫ్యాన్ సీలింగ్ నుంచి విడిపోయి కిందకు వేలాడుతుంది. ప్రస్తుతం కోటాలోని హాస్టళ్లలో ఈ ఫ్యాన్లను శరవేగంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇక దీంతో పాటు కోచింగ్ సంస్థలు కచ్చితంగా విద్యార్థులకు వీక్లీ ఆఫ్‌లు ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. అంతేకాకుండా ఒక తరగతి గదిలో 80 మంది మాత్రమే విద్యార్థులు ఉండాలని స్పష్టం చేశారు.

# బీహార్‌లో హిందీ పత్రిక జర్నలిస్టు కాల్చివేత

**పాట్నా, ఆగస్టు 18:** ఒక హిందీ దినపత్రిక పాత్రికేయుడు విమల్‌కుమార్‌యాదవ్‌ను నలుగురు గుర్తుతెలీనిసాయుధ నేరగాళ్లు కాల్పులుజరిపి హత్యచేసారు. అరారియా జిల్లాలో జర్నలిస్టు తన ఇంట్లో ఉండగానే తాపీగా నడుచుకుంటూ వచ్చిన నలుగురు నిందితులు సమీపంనుంచి గుళ్లవర్షం కురిపించడంతో అక్కడికక్కడే చనిపోయారు. బుల్లెట్లు ఛాతిలోకి దూసుకుపోయినట్లు వైద్యులు వెల్లడించారు. ఉదయం ఐదున్నరగంటలకు అరారియా జిల్లాలోని రాణిగంజ్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో ప్రేమ్‌నగర్‌లో ఉంటున్న విమల్‌కుమార్ ఇంటికి ఇద్దరు నిందితులు మోటార్‌బైక్‌పై వచ్చారు. ఒక బుల్లెట్ ఆయన కుడివైపు



ఛాతిలో దిగిపోవడంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు ధృవీకరించారు. హత్యచేసిన తర్వాత కూడా నిందితులు తాపీగా వచ్చిన మోటారుబైక్‌పైనే వెళ్లిపోయారు. నిందితులను గుర్తించేందుకు పోలీస్ జాగిలాలను రప్పించామని, గాలింపు బృందాలు రంగంలోకి దిగాయని నిందితులను సత్వరమే పట్టుకుంటామని అరారియా ఎస్పీ అశోక్‌కుమార్‌సింగ్ తెలిపారు. హతుడు జర్నలిస్టు విమల్‌కుమార్ తన తమ్ముడు గబ్బుయాదవ్ హత్యకేసులో కీలక సాక్షిగా ఉన్నాడు. 2019లో ఆయనసోదరుడి హత్యజరిగింది. హత్యకేసును ముందుకు తీసుకెళితే తీవ్రపరిణామాలుంటాయని ముందునుంచీ దుండగులు హెచ్చరిస్తున్నట్లు తేలింది. ఈకేసు విచారణ ఈనెల 19వ తేదీన ఉండటంతో హతుడు కోర్టుకు హాజరుకాకుండానే ఆగంతకులు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. కేసును ఈకోణంనుంచి కూడా దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. 24గంటల్లోనే కేసును ఛేదిస్తామని ఆఆయన అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయనడానికి తాజా సంఘటన ఉదాహరణ. 2016లో జర్నలిస్టు రాజ్‌దేవ్‌రంజన్‌ను దుండగులు సివాన్‌లో కాల్చిఇ చంపారు. ఈకేసును సిబిఐకి అప్పగించారు. అప్పటినుంచి కనీసం ఐదుగురు జర్నలిస్టులు రాష్ట్రంలో వివిధ కారణాలపై కాల్పులకు గురయ్యారు. తాజా సంఘటన రోహతాస్ జిల్లాలో ధర్మేంద్రకుమార్‌సింగ్‌ను స్టోన్‌క్రషింగ్ మాఫియా హత్యచేసింది. అంతకుముందు మరో జర్నలిస్టు మిథిలేష్ పాండేను కూడా గయా జిల్లాలో హత్యచేసారు.

# అణుబాంబులు వాడటానికి మేమూ రెడీ!

**కీవ్, ఆగస్టు 18:** మా దేశంపై విదేశీ దాడులు జరిగితే మాత్రం రష్యా నుంచి తీసుకొన్న అణ్వాయుధాలను ప్రయోగించడానికి ఏమాత్రం వెనుకాడమని బెలారస్ హెచ్చరికలు జారీచేసింది. ఈ మేరకు ఆ దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో తెలిపారు. నాటో దళాల మోహరింపులతో సరిహద్దులు ఉద్రిక్తంగా మారిన సమయంలో ఆయన ప్రభుత్వ రంగ వార్తా సంస్థ బెల్టా వద్ద ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. తాజాగా బెల్టాతో లుకషెండో మాట్లాడుతూ ఉక్రెయిన్ సేనలు హద్దులు దాటనంత వరకూ తమ దేశం ఈ యుద్ధంలో భాగస్వామి కాదని పేర్కొన్నారు. కానీ తమ మిత్రదేశమైన రష్యాకు మాత్రం



సాయం చేయడం కొనసాగిస్తామని తేల్చి చెప్పారు. ఒకవేళ నాటో దేశమైన పోలాండ్, లిథువేనియా, లాత్వియా వంటి దేశాలు కవ్విస్తే మాత్రం బెలారస్ తన వద్ద ఉన్న అణ్వాయుధాలతో సహా సర్వశక్తులతో స్పందిస్తుందన్నారు. అంతేకాకుండా తాము భయపడి దాక్కోవడం, ఎదురుచూడడం వంటివి చేయమని చెప్పారు. 'మేము ఎవరినో బెదిరించడానికి ఇక్కడికి అణ్వాయుధాలు తీసుకురాలేదు. కానీ అవి ప్రత్యర్థులను బాగా భయపెడుతాయన్నది నిజం. ఇవి చిన్న అణ్వాయుధాలే పెద్దవి కాదు. అందుకే మాపై దాడి మొదలుపెట్టిన తక్షణమే వాటిని వాడతాం' అని పేర్కొన్నారు. ఇప్పటికే ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో బెలారస్ కీలక పాత్ర పోషిస్తున్న విషయం విదితమే. ఈ దేశాన్ని మాస్కో ఓ లాంఛ్‌ప్యాడ్‌గా వాడుకొంటోంది. గతేడాది రష్యా దళాలతో కలిసి బెలారస్ సేనలు యుద్ధ విన్యాసాలుచేశాయి. అప్పుడే ఇవి కూడా ఉక్రెయిన్‌పై దాడిలో భాగస్వాములవుతాయని అందరూ భావించారు. ఈ యేడాది జూన్‌లో రష్యా నుంచి కొన్ని అణ్వాయుధాలను రక్షణ కోంస బెలారస్‌కు తరలించారు. ఈ విషయాన్ని వ్లాదిమిర్ పుతిన్ స్వయంగా ప్రకటించారు. దీనిలో సందేహించాల్సిన అవసరమే లేదని ఆయన వ్యాఖ్యానిచారు. ఇప్పటి వరకు రష్యా నుంచి ఎన్ని అణ్వాయుధాలు సరహద్దులు దాటి బెలారస్‌కు చేరాయన్న విషయంపై ఎటువంటి సమచారం లేదు. మరోవైపు పశ్చిమ దేశాలు కూడా బెలారస్ వద్ద అణ్వాయుధాలున్న విషయాన్ని ధ్రువీకరించడం లేదు. దీనికి తోడు అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అంచనా ప్రకారం ఒక వేళ బెలారస్‌లో అణ్వాయుధాలున్నా వాటిపై లుకషెంకో నియంత్రణ ఉండదు. పూర్తిగా రష్యా ఆధీనంలోనే ఉంటాయి.

# పాక్ ప్రధానికి సలహాదారుగా యాసిన్‌మాలిక్ సతీమణి

**ఇస్లామాబాద్, ఆగస్టు 18:** పాకిస్థాన్‌లో ఇటీవల ఏర్పాటైన ఆపద్ధర్మ ప్రభుత్వంలో ఓ టెర్రరిస్టు భార్యకు ప్రాధాన్యం లభించింది. ఆమెను ఏకంగా ఆపద్ధర్మ ప్రధానికి సలహాదారుగా పాక్ కేబినెట్ ఎంపిక చేసింది. జూనియర్ మినిస్టర్ హోదాను కట్టబెట్టింది. దీంతో ఈ టెర్రరిస్టు భార్య పాక్‌లో మానవ హక్కులు, మహిళా సాధికారత తదితర అంశాల్లో ప్రధానికి సలహాలు ఇవ్వనున్నారు. కశ్మీర్ వేర్పాటువాది యాసిన్ మాలిక్ భార్య ముషాల్ హుస్సేన్ ముల్లిక్‌ను ఈ పదవి వరించింది. కాగా, టెర్రర్ ఫండింగ్ కేసులో యాసిన్ మాలిక్ ఢిల్లీలోని తీహార్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. మాలిక్‌కు కోర్టు జీవి ఖైదు విధించగా ఎన్ఐఎ మాత్రం మరణశిక్ష విధించాలని వాదిస్తోంది. ఈ కేసులో ఈ నెల 9న వీడియో లింక్ ద్వారా యాసిన్ మాలిక్ కోర్టు విచారణకు హాజరయ్యాడు. టెర్రరిస్టు యాసిన్ మాలిక్‌తో ముషాల్‌హుస్సేన్‌వివాహం 2009లో జరిగింది. పాకిస్థాన్‌లో ప్రస్తుతం అన్వర్ ఉల్



హక్ కాకర్ నేతృత్వంలో ఆపద్ధర్మ ప్రభుత్వం కొనసాగుతోంది. ప్రెసిడెంట్ ఆరిఫ్ అల్వీ ఇటీవల పార్లమెంట్‌ను రద్దు చేసి ఆపద్ధర్మ ప్రధానిగా అన్వర్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదని పాకిస్థాన్ రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. డీలిమిటేషన్ ప్రాసెస్ కొనసాగుతుండటంతో ఎన్నికల నిర్వహణ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉందని ఎలక్షన్ కమిషన్ అధికారులు భావిస్తున్నారు.



# వివేక్ నమ్మకమైన అభ్యర్థి: మస్క్ ప్రశంసలు

**వాషింగ్టన్, ఆగస్టు 18:** అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ఉన్న వివేక్ రామస్వామిని టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ ప్రశంసించారు. ఆయన నమ్మకమైన అభ్యర్థి అంటూ కొనియాడారు. ఓ మీడియా సంస్థకు వివేక్ ఇచ్చిన ఇంటర్వ్యూను షేర్ చేస్తూ, ఈ మాట అన్నారు. వివేక్ భారత సంతతి వ్యక్తి. రిపబ్లికన్ పార్టీ నుంచి పోటీ పడుతున్నారు. ఇటీవల వివేక్ తనపై విమర్శలు చేసినప్పటికీ, ఆయనను మస్క్ పొగడడం విశేషం. ఇటీవల మస్క్ చైనాలో పర్యటించారు. ఈ పర్యటనను వివేక్ తీవ్రంగా వ్యతిరేకించారు. 'మస్క్ చైనా విదేశాంగ మంత్రితో భేటీ సందర్భంగా రెండు దేశాల మధ్య దూరం పెరగడాన్ని వ్యతిరేకించడంతో పాటు రెండు దేశాలను కవలలుగా పేర్కొనడం అత్యంత ఆందోళన కలిగించే విషయం. ఈ విషయాన్ని చైనాలోని టెస్లా వైస్ ప్రెసిడెంట్ అక్కడి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. కానీ అమెరికాలో కాదు అని వివేక్ రామస్వామి వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. బీజింగ్ అజెండాకు అనుకూలంగా అమెరికా వ్యాపారవేత్త ప్రచారం చేస్తున్నారని, ఇది చైనాకు అనుకూలిస్తుందన్నారు. అమెరికాకు కావాల్సింది చైనా జేబుల్లో ఉండే నేతలు కాదని, బైడెన్‌తోనూ ఇదే తరహా సమయ్య అని వివేక్ విమర్శలు గుప్పించారు. ప్రముఖ వ్యాపారవేత్త అయిన వివేక్ రామస్వామి ఒహాయోలో ఆగస్టు 9, 1985లో జన్మించారు. ఆయన వయస్సు 37 సంవత్సరాలు.

# మణిపూర్‌లో మళ్లీ రెచ్చిపోయిన అల్లరిమూకలు.. ముగ్గురి మృతి

**ఇంఫాల్, ఆగస్టు 18:** తెగల మధ్య వైరం కారణంగా గత 100 రోజులుగా హింసాత్మకంగా మారిన మణిపూర్‌లో మరోసారి అల్లరి మూకలు రెచ్చిపోయాయి. ఉఖ్రుల్ జిల్లాలో శుక్రవారం ఉదయం సాయుధులైన దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఉఖ్రుల్ జిల్లా పోలీసు అధికారి ఎన్.వాషుమ్ వెల్లడించిన వివరాల ప్రకారం, జిల్లా కేంద్రానికి 47 కిలోమీటర్ల దూరంలో కుకీ తెగవారు నివసించే తోవాయి కుకీ అనే గ్రామంపైకి ఉదయం 4.30 గంటల ప్రాంతంలో కొండపై నుంచి సాయుధ మూకలు విచక్షణా రహితంగా కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు గ్రామస్థులు మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. కాల్పులు జరిపిన వారి కోసం రాష్ట్ర పోలీసులు, భారత సైన్యం సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టినట్లు ఎస్పీ వెల్లడించారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. మరోవైపు కుకీ-జో తెగల నివాసిత ప్రాంతాలకు స్వయంప్రతిపత్తిని ప్రకటించాలని గిరిజన మహిళల వేదిక కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో చెలరేగిన హింస కారణంగా సుమారు 160 మంది ప్రాణాలు కోల్పోగా, మూడు వేల మంది వరకు గాయపడ్డారు. ఆందోళనలను కట్టడి చేసి, శాంతి నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం సుమారు 40వేల కేంద్ర బలగాలను మోహరించింది.



# భారతీయ విద్యార్థులకు షాక్ - ఎయిర్‌పోర్టు నుంచే వెనక్కు పంపించేసిన అమెరికా

**వాషింగ్టన్, ఆగస్టు 18:** పై చదువుల కోసం అమెరికాకు వెళ్లిన కొందరు భారతీయ విద్యార్థులకు అక్కడి ప్రభుత్వం ఊహించని షాకిచ్చింది. మొత్తం 21 మందిని ఎయిర్‌పోర్టు నుంచే రిటర్న్ ఫ్లైట్లలో వెనక్కు పంపిచేసింది. వీరిలో అధికశాతం తెలుగు రాష్ట్రాల వారేనని తెలిసింది. అట్లాంటా, శాన్‌ఫ్రాన్సిస్కో, షికాగో ఎయిర్‌పోర్టులకు చేరుకున్న కొంత సేపటికి విద్యార్థులను తనిఖీ చేశారు. ఈ క్రమంలో కొందరిపై అనుమానం రావడంతో వారి పత్రాలను లోతుగా పరిశీలించారు. విద్యార్థుల ఆర్థిక పరిస్థితులు, ఫోన్లు, మెయిళ్లు, కన్సల్టెన్సీలు, వారు ప్రవేశాలు పొందిన వర్సిటీల్లో ఫీజులకు సంబంధించిన వివరాలన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. చివరకు కొందరి వద్ద ఉన్న పత్రాల్లోని వివరాలు సక్రమంగా లేకపోవడంతో వారిని వెనక్కు పంపించేశారు. ఇలా తిరస్కరణకు గురైన వారు మళ్లీ అమెరికా వీసాకు దరఖాస్తు చేసుకునేందుకు అయిదేళ్ల దాకా అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు.

# గాల్లో ఉండగా ఇంజిన్ ఫెయిల్ - మంటలతో విమానం ల్యాండింగ్




**డల్లాస్, ఆగస్టు 18:** విమానం గగనతలంలో ఉండగా అత్యవసర పరిస్థితి ఎదురైంది. ఆకస్మికంగా ఇంజిన్‌లో మంటలు చెలరేగడంతో విమానాన్ని టేకాఫ్ చేసిన వెంటనే ల్యాండ్ చేయాల్సి వచ్చింది. దాంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారాయి. సౌత్ వెస్ట్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం టెక్సాస్‌లోని విలియం పి హాబీ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయింది. అది మెక్సికోలోని కాంకస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బయల్దేరింది. కానీ టేకాఫ్ అయిన వెంటనే ఒక ఇంజిన్ నిప్పులు చిమ్మింది. దాంతో వెనకవైపు మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది 30 నిమిషాల వ్యవధిలో టేకాఫ్ అయిన చోటే విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేశారు.' మాకు ఏదో పేలిన శబ్దం వినిపించింది. ఆ తర్వాత ఇంధనం వాసన వచ్చింది' అని ప్రయాణికుడు ఒకరు వెల్లడించారు. మెకానికల్ సమస్య రావడంతో ఈ పరిస్థితి తలెత్తిందని విమానయాన సంస్థ తెలిపింది. ప్రయాణికులందరినీ వేరే విమానంలో గమ్యస్థానాలకు పంపించామని తెలిపింది.

# డబ్బుకుకోసం రాఫెల్ ఫోటోలు ఐఎస్ఐకి పంపిన యుపి యువకుడు

ఇస్లామాబాద్, ఆగస్టు 18: పాకిస్థాన్లఓ ఉన్న బంధువులను కలిసేందుకు వెళ్లిన ఉత్తరప్రదేశ్ యువకుడిని ఐఎస్ఐ ఏజెంట్లు ట్రాప్ చేశారు. ఊహించనంత డబ్బు ఇస్తామని ఆశపెట్టడంతో వాళ్లు అడిగిన పని చేయడానికి సిద్ధమయ్యాడు. భారత్‌కు తిరిగి వచ్చాక దేశంలోని భద్రతా ఏర్పాట్లు, రాఫెల్ యుద్ధ విమానం సహా కీలకమైన ఏర్పాట్లకు సంబంధించి వాట్సాప్ ద్వారా ఐఎస్ఐ టెర్రరిస్టులకు చేరవేశాడు. దేశంలో దాడులు చేయడం ద్వారా అశాంతిని సృష్టించాలని కుట్ర పన్నాడు. అయితే సదరు యువకుడి గురించి పక్కా సమాచారం అందడంతో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఉత్తరప్రదేశ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది వెల్లడించిన వివరాల ప్రకారం, మీరట్‌కు చెందిన కలీమ్ అహ్మద్ డబ్బు కోసం ఐఎస్ఐ ఏజెంట్లతో చేతులు కలిపాడు. పాకిస్థాన్ పర్యటనకు వెళ్లి వచ్చాక మారు పేరు, తప్పుడు చిరునామాతో సిమ్‌కార్డు తీసుకున్నాడు. ఆ సిమ్ ద్వారా మన దేశంలోని వివిధ ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లుకు సంబంధించిన ఫోటోలను పాకిస్థాన్‌లోని ఐఎస్ఐ ఏజెంట్లకు పంపించాడు. యువతను రెచ్చగొట్టి జిహాదీలుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. అదేవిధంగా పలు చోట్ల పేలుళ్లకు పాల్పడి దేశంలో అశాంతిని సృష్టించేందుకు ఐఎస్ఐ ఏజెంట్లతో కలిసి పనిచేస్తున్నాడు. రాఫెల్‌యుద్ధ విమానానికి సంబంధించిన ఫోటోలను కూడా ఐఎస్ఐ ఏజెంట్లకు పంపించాడని ఎస్టీఎఫ్ అధికారులు తెలిపారు. కలీమ్ వ్యవహారంపై ఓ ఇన్ఫార్మర్ ద్వారా సమాచారం అందిందని, వెంటనే దాడులు చూసి కలీమ్‌ను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. కలీమ్ ఇంట్లో సోదాలు జరపగా, మారుపేరుతో తీసుకున్న సిమ్ కార్డు, అందులో పాకిస్థాన్ నంబర్లు, ఆయుధాలతో పాటు పలు కీలక ఆధారాలు దొరికాయని వివరించారు.

# లాలూకు షాక్.. బెయిల్‌పై సుప్రీంకు సిబిఐ



**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** కిడ్నీ సంబంధిత సమస్య నుంచి కోలుకుంటున్న ఆర్జేడీ అధ్యక్షుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ షాకిచ్చింది. దాణా కుంభకోణం కేసుల్లో ఆయనకు మంజూరైన బెయిల్‌ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. సిబిఐ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం ఆగస్టు 25న విచారించనుంది. దాణా కుంభకోణానికి సంబంధించిన పలు కేసుల్లో జైలు శిక్షపడిన లాలూ ప్రస్తుతం బెయిల్‌పై బయటే ఉన్న విషయం విదితమే. అనారోగ్య కారణాల రీత్యా జార్ఖండ్ హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. జైలు నుంచి విడుదలైన లాలూ గతేడాది డిసెంబరులో సింగపూర్‌లో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆయన కుమార్తె రోహిణి తండ్రికి కిడ్నీ దానం చేశారు. ఆ ఆపరేషన్ తర్వాత లాలూ కోలుకున్నారు. ఇటీవల విపక్షాల ఉమ్మడి కూటమి సమావేశానికి కూడా ఆయన హాజరయ్యారు. ఈ క్రమంలోనే ఆయన బెయిల్‌ను సవాల్ చేస్తూ సిబిఐ సుప్రీం కోర్టును ఆశ్రయించడం ప్రాధాన్యత సంతరించుకుంది. బీహార్‌లో 1996లో దాణా కుంభకోణం వెలుగు చూసిన విషయం విదితమే. మొత్తం రూ.950 కోట్లకు సంబంధించిన ఈ వ్యవహారంలో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న లాలూ ప్రసాద్ యాదవ్, దుమ్కా, దేవ్‌గఢ్, ఛాయ్‌బాసా కోశాగారాల నుంచి అక్రమంగా నగదు ఉపసంహరించారనే ఆరోపణలు వచ్చాయి. 1991 నుంచి 1996 వరకు పలు దఫాల్లో విత్‌డ్రా చేసినట్లు ఆరోపణలు రావడంతో ఆయనపై మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయి. ఈ ఐదు కేసుల్లోనూ ఆయన దోషజగా తేలారు. తొలి నాలుగు కేసుల్లో మొత్తంగా 14యేళ్ల జైలు శిక్ష పడగా, నకిలీ బిల్లులు చూపించి డోరండా ట్రెజరీ నుంచి రూ.139.50 కోట్లు కొల్లగొట్టారన్న చివరి కేసులో సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ కేసుల్లో మూడేళ్లకు పైగా జైలు శిక్ష అనుభవించిన లాలూ, అనారోగ్య కారణాలతో బెయిల్‌పై విడుదలయ్యారు.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

Short Tender Notice No:27/2023-24/SE(W-IV)/EE-VII/DB/Dt : 17-08-2023
01. Number of works : 2 Nos - Double Packing System & 1 No (Reverse Tendering)
02. Value of Works (ECV) : Rs.169.55 Lakhs + Rs. 137.36 Lakhs

| | Tender Notice | Double Packing System | Reverse Tendering System |
|---|---|---|---|
| 01 | Downloading Starting Date | 17-08-2023 @ 05.30 PM | 17-08-2023 @ 05.30 PM |
| 02 | Downloading End Date | 21-08-2023 @ 02.30 PM | 21-08-2023 @ 02.30 PM |
| 03 | Last date of Submission of bid | 21-08-2023 @ 03.00 PM | 21-08-2023 @ 03.00 PM |
| 04 | Date of Opening Tenders (PQ) | 21-08-2023 @ 03.30 PM | 21-08-2023 @ 03.30 PM |
| 05 | Date of Opening Tenders | 22-08-2023 @ 03.00 PM | 22-08-2023 @ 03.00 PM |
| 06 | Date of evaluation tenders (TQ) | | 23-08-2023 @ 03.00 PM |

E-Tender Website : https://tender.apeprocurement.gov.in/
E-Mail ID for Clarifications / Communication : eeakp2015@gmail.com
*Note :* Any addendum / corrigendum / bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued. Tel No: 9966333342.
For Commissioner, GVMC

# ఫోర్బ్స్ మ్యాగజైన్ యువ స్టార్టప్ లిస్టులో సాయి ప్రజ్వల్ స్థానం



**మంగళగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఫోర్బ్స్ అనే పత్రిక వెబ్‌సైట్‌లో గుంటూరుకు చెందిన కెఎల్‌యు పూర్వపు విద్యార్థి సాయి ప్రజ్వల్ కు అరుదైన గౌరవం దక్కింది. ప్రపంచస్థాయిలో అతివేగ స్టార్టప్ ప్రారంభించిన 30ఏళ్లలోపు యువకుల లిస్టులో సాయిప్రజ్వల్, అతని స్నేహితుడు జోర్డాన్ జక్సన్‌లు తమ పేర్లు చిరస్థాయిలో నిలిచిపోయే విధంగా రికార్డును సృష్టించారు. దీంతో ఫోర్బ్స్ అనే పత్రిక వీరిని ప్రపంచ యువ స్టార్టప్ అధినేతల్లో ఒకరుగా చేర్చి వ్యాసం రాయడంతో ప్రపంచదృష్టి వీరివైపు మళ్ళింది. ప్రపంచస్థాయిలో స్టార్టప్‌ను ప్రారంభించిన తెలుగువ్యాపి గుంటూరులో పుట్టి పెరిగిన ప్రజ్వల్ శ్రీవెంకటేశ్వర బాలకుటీర్‌లో పాఠశాల విద్యను పూర్తిచేశాడు. ఘనత సాధించిన సాయి ప్రజ్వల్ కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో బిటెక్ చదవడం, కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కాటంరాజు సుబ్బారావు తనయుడు కావడం మరో విశేషం. చదువుకోసం అమెరికా వెళ్లి అక్కడ తనక పరిచయమైన ఓ స్నేహితుడ్ని జతగా చేసుకొని నూతన టెక్నాలజీకి తెరతీశాడు. ఆ టెక్నాలజీ భారత కరెన్సీ ప్రకారం సుమారు వందకోట్ల రూపాయల ప్రాజెక్టుగా రూపుదిద్దుకుని ఇప్పుడు ఆ యువకుల జీవితాన్నే మలుపుతిప్పింది. ట్రాఫిక్ రద్దీగా ఉండే రోడ్ల సమాచారాన్ని ఎప్పటికప్పుడు వాహనదారులకు చేరవేసి ప్రయాణాన్ని సుగమనం చేసే నూతన టెక్నాలజీని అమెరికా ముందు ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా నగరాలు, విమానాశ్రయాల్లో బాగా రద్దీ కారణంగా ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో ఆటోమోటెక్ అనే ఆటోమేటెడ్ కర్బ్ మేనేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఫోర్బ్స్ అనే పత్రిక వీరిని ప్రపంచ యువ స్టార్టప్ అధినేతల్లో ఒకరుగా చేర్చి వ్యాసం రాయడంతో ప్రపంచ దృష్టి వీరి వైపు మళ్ళింది. ప్రస్తుతం వీరి టెక్నాలజీని అమెరికాలోని 12నగరాలతోపాటు, 1000ప్లస్ ఆపరేటర్లు ఉపయోగిస్తున్నారు.

# నడకమార్గాల్లో ఆపరేషన్ చిరుత.. ఎలుగుబంటి!

## - పట్టివేతకు మహారాష్ట్ర నుండి అధునాతన బోన్లు
## - 300 సిసికెమెరాలతో నిరంతర నిఘా
## - పూర్తి రక్షణవలయంలో కాలినడక భక్తులు



**తిరుమల. ఆగస్టు 18:** దట్టమైన శేషాచలం కొండల్లోని సప్తగిరులకు కాలినడక మార్గాల్లో "గోవిందా...గోవింద"నామస్మరణలతో భక్తివిశ్వాసాలతో వచ్చే భక్తులకు పూర్తిరక్షణ కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ అమలుచేస్తోంది. ఇప్పటికే అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం వద్ద నుంచి ఏడవమైలు మీదుగా లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మెట్లమార్గంలో వందమంది వరకు భక్తులను గుంపుగా పూర్తి రక్షణవలయంలో కొండకు పంపుతున్నారు. ఇదే సమయంలో అడవిలో నడకమార్గాల సమీపంలో సంచరిస్తూ భక్తులను భయపెడుతున్న క్రూరమృగాలు చిరుతపులులు, ఎలుగుబంట్లు పట్టివేతకు టిటిడి ,పోలీసు, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా ఆపరేషన్ చిరుత,బంటి చేపట్టారు. ఇప్పటివరకు వీటి కదలికలను గమనిస్తూ సిసికెమెరాల ట్రాఫ్ చేస్తూ బోనుల్లో బందీచేస్తున్నారు. గత కొంతకాలంగా మూడు చిరుతపులులను బంధించి తిరుపతి ఎస్వీజూకు తరలించారు. ఇక ఎలుగుబంట్లు సంచారంపై ఫోకస్ పెట్టి వాటి కదలికలను గమనిస్తూ పట్టుకునేందుకు ప్రత్యేకంగా మహారాష్ట్ర నుండి తెప్పించిన అధునాతన 6బోనులు శుక్రవారం రాత్రికి కాలినడక మార్గాల్లోని అటవీప్రాంతంలో ఏర్పాటుచేశారు. ఈ బోనులు అటు ఎలుగుబంటి, ఇటు చిరుతలను బంధించేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నారు. అయితే ఈనెల 11వతేదీ రాత్రి కాలినడకన కొండకు వస్తున్న భక్తుల్లో నెల్లూరుజిల్లా కోవూరు పోతిరెడ్డిపాళెంకు చెందిన లక్షిత ఆరేళ్ళబాలికపై చిరుత దాడిచేసి పూర్తిగా తలభాగం తినేసి చంపిన విషాద ఘటన జరిగింది. ఈ ఘటన తరువాత అప్రమత్తమైన టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవ ధర్మారెడ్డి, అటవీశాఖ అధికారులు చేపట్టిన సాహసోపేత ప్రయత్నాలు కూడా ఫలించాయి. నడక మార్గంలో ఐదువరకు చిరుతలు సంచరిస్తున్నట్లు సిసికెమెరాల ద్వారా గుర్తించారు. వీటిల్లో ఇప్పటికే 3 చిరుతలను బంధించారు. అయితే చిరుతల భయం వీడిందని భక్తులు భావిస్తున్న సమయంలో ఎలుగుబంటి భయం వణికిస్తోంది. శ్రీవారిమెట్టు, అలిపిరి కాలినడకన మార్గాల్లో ఎలుగుబంట్లు ఏకంగా భక్తులకు కనిపించాయి. సాధారణరోజుల్లో 25వేలమంది వరకు భక్తులు కాలినడకన తిరుమలకు వస్తున్నారు. వీరికి రక్షణవలయంగా భద్రత సిబ్బందిని, వారిచేతుల్లో ఊతకర్రలు ఉండేలా చర్యలు తీసుకున్నారు శేషాచలంలో కాలినడక మార్గాల్లో భక్తులను భయపెడుతున్న ఎలుగుబంట్లు పట్టివేతకు టిటిడి అటవీశాఖ అధికారులు నూతనంగా బోనులు తెప్పించి ఏర్పాటుచేస్తున్నారు. ఈ బోనుల్లో బ్రెడ్‌ముక్కలు, వాటిపై తేనె,బెల్లం ఆహారంగా ఉంచుతున్నారు. బ్రెడ్.తేనె వాసనకు ఎలుగుబంట్లు ఎక్కడ వున్నా బోనుకు చిక్కుతాయని అటవీవర్గాల సమాచారం. శ్రీవారి మెట్టు,అలిపిరి ఏడో మైలు ప్రాంతంలో తరచూ ఎలుగుబంటి సంచరించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. భక్తులు కూడా చాలాసార్లు ఎలుగుబంటి కనిపించిన విషయాన్ని టిటిడి సిబ్బంది దృష్టికి తీసుకువచ్చారు. కొంతమంది భక్తులు మొబైల్ ఫోన్లో కూడా ఫోటోలు తీశారు. భక్తులు అందించిన సమాచారంతో టిటిడి ఆపరేషన్ బంటి కార్యక్రమం చేపట్టింది. ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపింది .ఇందుకోసం 25మంది సిబ్బందిని ఇప్పటికే నడకదారిలో ఏర్పాటు చేసింది. ఎలుగుబంటిని బందించేందుకు ప్రత్యేక బోన్లు,వలలతో ఆపరేషన్ మొదలు పెట్టింది. రెండుసార్లు వలలకు చిక్కినట్టే చిక్కి తప్పించుకుంది. అడవిలో తనదైన శైలిలో తప్పించుకుంటూ నన్ను పట్టుకోండి చూద్దాం అంటూ ఎలుగుబంటి అటవీశాఖ అధికారులను ముప్పుతిప్పలు పెడుతోంది. ఎలుగును బంధించడానికి ఏర్పాటుచేసిన బోన్లను కూడా లెక్కచేయకుండా వాటి చుట్టే తిరుగుతోంది. దీంతో ఎలాగైన దానిని బందించటం కోసం అదనంగా పటిష్టమైన ఏర్పాట్లే చేశారు.

# రోడ్డు ప్రమాదంలో శ్రీకాళహస్తీశ్వరాలయ శానిటరీ ఇన్స్‌పెక్టర్ మృతి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శానిటరి ఇన్సె పెక్టర్‌గా సుమారు 28 సంవత్సరాలుగా పని చేస్తున్న రఘునాథ్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం కడపజిల్లా రాజంపేట సమీపంలోని టన్నెల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం అందింది. శుక్రవారం ఉదయం వివిఐపి కార్యక్రమాలు ఉండటంతో ఆలయ ఇఓ సాగర్ బాబు శానిటరి ఇన్సె పెక్టర్ రఘునాథ్‌రెడ్డిని పర్యవేక్షించి వెళ్ళమనటంతో ఆయన సెలవు పెట్టి కూడా ఇక్కడే ఉన్నారు. వారి స్వగ్రామంలో ఆలయాన్ని నిర్మించిన ఆయన గ్రామానికి రోడ్డు పనులను చేయిస్తున్నట్లు సమాచారం. కడపజిల్లా సుండుపల్లికి చెందిన రఘునాథ్‌రెడ్డి 1995లో శ్రీకాళహస్తీశ్వరాలయంలో శానిటరీ ఇన్సె పెక్టర్‌గా నియమించబడ్డారు. అప్పటి పాలకులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తన బంధువు అయిన రఘునాథ్‌రెడ్డికి అవకాశం కల్పించారు. అప్పటి నుంచి ఇక్కడే పనిచేస్తూ పారిశుద్ధ్యాన్ని పర్యవేక్షిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో శానిటరీ ఇన్సె పెక్టర్‌గా పని చేస్తున్న రఘునాథ్‌రెడ్డి రెండు రోజుల క్రితమే తన స్వగ్రామంలోని ఓ రోడ్డు విషయంగా తహాశీల్దార్‌తో మాట్లాడటానికి సెలవు పెట్టారు. అయితే వివిఐపిల పర్యటనలు ఉండటంతో శుక్రవారం ఇక్కడే ఉన్నారు.



# ఏపీపీఎస్‌సీలో సత్తాచాటిన నారాయణ ఐఏఎస్ అకాడమీ

ఏపీ ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-1 పరీక్షల్లో డిప్యూటీ కలెక్టర్లుగా ముగ్గురు నారాయణ విద్యార్థులు

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్తః ఏపీపీఎస్‌సీ అధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో నారాయణ విద్యార్థులు విజయఢంకా మోగించారు. శుక్రవారం ప్రకటించిన ఏపీపీఎస్‌సీ-2023 గ్రూప్-1 ఫలితాల్లో నారాయణ ఇంటిగ్రేటెడ్ ఐఏఎస్ అకాడమీ విద్యార్థులు కీలకమైన ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ వంటి మూడు దశలను దాటి ముగ్గురు విద్యార్థులు డిప్యూటీ కలెక్టర్లుగా ఉద్యోగాలను సాధించారు. మొత్తం 13 మంది డిప్యూటీ కలెక్టర్స్‌గా ఎంపిక కాగా వారిలో ముగ్గురు నారాయణ విద్యార్థులే కావటం గర్వకారణమని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. ఎం భానుప్రకాష్‌రెడ్డి, కె సాయి ప్రత్యూష, పి సువర్ణరెడ్డి డిప్యూటీ కలెక్టర్లుగా, వసంత పల్లవి మెడికల్ అడ్మిన్‌గా నియమితులయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ విద్యార్థులు డిప్యూటీ కలెక్టర్లుగా సెలక్ట్ అవడం నిజంగా అభినందనీయమన్నారు. పట్టుదల, నిరంతర కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నారాయణ విద్యార్థులు నిరూపించారని పేర్కొన్నారు. 21 సంవత్సరాలకే ఐఏఎస్ కలను నెరవేర్చేందుకు నారాయణ ఇంటిగ్రేటెడ్ ఐఏఎస్ అకాడమీని తీర్చిదిద్దినట్టు తెలిపారు. గత 11 సంవత్సరాలుగా వేలాది మందిని ప్రభుత్వ ఉన్నతోద్యోగులుగా తీర్చిదిద్దిన ఘనత నారాయణకు ఉందన్నారు. అందుకు సాక్ష్యమే నేడు సాధించిన విజయాలుగా అభవర్ణించారు. ఇదేవిధంగా ఐఏఎస్ అకాడమీలో విద్యార్థులను తమ లక్ష్యాలవైపు నడిపిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా సివిల్స్ అకాడమీలో శిక్షణ తీసుకుని నేడు విజేతలుగా నిలిచిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించారు. అలాగే ఈ కార్యక్రమంలో నారాయణ ఐఏఎస్ అకాడమీ డీఎన్ ఎన్ రామలింగారెడ్డి, ఏ మనోజ్‌కుమార్, ప్రిన్సిపాల్స్, లెక్చరర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# సగం పూర్తయిన పనులకు ఇప్పుడు టెండర్లు ఆమోదిస్తారా ?

## - ఊరచెర్వు ఆధునీకరణ పనులను ఆక్షేపిస్తూ డీసెంట్ సమర్పించిన ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు
## - అభివృద్ధి పనులను అడ్డుకోకుండా సహకరించాలి : ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను




**మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, సభాధ్యక్షుడు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర**

**జగ్గయ్యపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మున్సిపల్‌శాఖకు సంబంధంలేని నిధులు, సంబంధంలేని మైనర్ ఇరిగేషన్, మైనింగ్‌శాఖల నిధులు పనుల నిర్వహణలో అవినీతి జరుగుతోందని, ఇప్పటికే సగం పనులు పూర్తికాగా ఈరోజు ఆపనులకు సంబంధించిన టెండర్లను సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకోవటం ఏమిటంటూ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్‌ను, ప్రభుత్వయంత్రాంగాన్ని నిగ్గదీశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సభకు చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. సభ పూర్తికావచ్చిన సమయంలో ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను సమావేశానికి విచ్చేశారు. తొలుత సభలో ఎజెండాలోని నాల్గవ అంశమైన ఊర చెర్వుకు సంబంధించిన పనుల గురించి ఇప్రొక్యూర్ ద్వారా వచ్చిన ఏకైక టెండర్ గురించి చర్చ ప్రారంభం కాగా టిడిపి కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు పాలకపక్షంపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఒకపక్క ఊరచెర్వు పనులు సగం వరకు పూర్తి అవుతుండగా ఇప్పుడు టెండర్ ఆమోదించటం ఏమిటంటూ ప్రశ్నించారు. చట్టాన్ని అమలుపర్చకుండా ఇష్టం వచ్చిన రీతిలో పనులు చేస్తారా అంటూ నిగ్గదీశారు. కౌన్సిలర్ రామలక్ష్మి మాట్లాడుతూ చెరువులో కట్టడాలు నిర్మించకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని, ప్రజాధనం దుర్వినియోగంచేస్తూ చెరువును ఆక్రమిస్తూ నిర్మాణాలు చేయటం ఏమిటంటూ అసలు నిధులు ఏశాఖ నుండి వచ్చాయి, వాటిని ఏవిధంగా వినియోగిస్తున్నారు అంటూ ప్రశ్నించారు. అవినీతి ఆరోపణలు చేసే వారు ఏమైనా ఆధారాలుంటే చూపండంటూ చైర్మన్ రాఘవేంద్ర ప్రశ్నించారు. మీ పార్టీకి చెందిన ఒక మాజీమున్సిపల్ చైర్మన్ ఇక్కడ అవినీతి, అక్రమాలు జరుగుతున్నట్లు ఫిర్యాదుచేశారని రామలక్ష్మి అన్నారు. మరొక కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు మాట్లాడుతూ మైనర్ ఇరిగేషన్‌శాఖ నిధులతో పనులు చేస్తున్నప్పుడు మున్సిపాల్టీ సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ఇందుకు చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ సిఎస్‌ఆర్ కింద అల్ట్రాటెక్ ఫ్యాక్టరీ వారు కోటి రూపాయలు ఇవ్వగా ఆపనులను వారే పూర్తిచేయించుకున్నారని కేవలం మున్సిపాల్టీ నుండి పర్యవేక్షణ మాత్రమే చేశామని వివరణ ఇచ్చారు. వాటిని టెండర్ లేకుండానే చేస్తారా అంటూ ప్రశ్నించటంతో వారు ఏర్పాటుచేసిన కోటి రూపాయలు మున్సిపల్ ఖాతాలో జమ చేయలేదని, వారే కాంట్రాక్టర్‌ను ఏర్పాటుచేసుకుని పనులు పూర్తిచేసుకున్నారన్నారు. చెరువు ఆయకట్టు రైతులు వందలాది మంది ఇబ్బంది పడేలా చెరువులో దాదాపు పదిహేను, ఇరవై ఎకరాలను ఆక్రమిస్తూ కట్టడాలు ఎలా చేస్తారు. హైకోర్టు, సుప్రీం కోర్టుల ఆదేశాలను పట్టించుకోరా అంటూ సైదేశ్వరరావు, కౌన్సిలర్ వెంకట్ ధ్వజమెత్తారు. వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో బుద్ధవిహార్ అంటూ బుద్ధుడి విగ్రహాన్ని చెరువులో ఎలా పెట్టారని ప్రశ్నించారు. చెరువులోని ఒక గట్టుపైనే ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా రాంకో సిమెంట్ వారి వితరణతో చేసిన నిర్మాణానికి దీనికి పొంతన లేదని కౌన్సిలర్ వెంకట్ అన్నారు. తుదకు చెరువు పనులపై టిడిపి కౌన్సిలర్లు డీసెంట్‌ను చైర్మన్‌కు సమర్పించారు. సభలో టిడ్కో ఇండ్ల గురించి, మున్సిపల్ కార్యాలయ ప్రహారీగోడ కూల్చి బడ్డీకొట్టు పెట్టుకుంటే దాన్ని తొలగించకుండా ఆక్రమణలు ప్రోత్సహించటం ఏమిటంటూ టిడిపి కౌన్సిలర్లు ప్రశ్నించారు. వీధిలైట్లు, ఎర్రకాల్వ పనులు, అభివృద్ధి పనుల గురించి కౌన్సిలర్ కంచేటి గీతారాణి, గింజుపల్లి వెంకట్రామయ్య ప్రశ్నించారు. మున్సిపల్ పాత కార్యాలయ భవనం ఆక్రమించి బడ్డీ కొట్టు ఏర్పాటుచేసుకుంటే పట్టించుకోలేదని, తాను కూడా పేద వర్గానికి చెందిన కుటుంబమే కనుక తాను కూడా ఆపక్కనే మరొక బడ్డీ పెట్టుకుంటానని టిడిపి కౌన్సిలర్ గీతారాణి అన్నారు. అంతకు ముందే సభకు వచ్చిన ఎంఎల్‌ఏ ఉదయభాను మాట్లాడుతూ మరో నెల రోజుల్లో పాత కార్యాలయం తొలగించి కొత్త కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతుందని, ఊరంతా చాలా చోట్ల బడ్డీ ఆక్రమణలు ఉన్నాయని అన్నారు.

# పెన్షనర్ల కోసం టిటిడి చరవాణి యాప్ - టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, ఆగస్టు18 ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో నాలుగు దశాబ్దాలపాటు అటు సంస్థకు ఇటు భక్తులకు అంకితభావ సేవలందించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు టిటిడి ఉన్నతాధికారులు సేవలను మరింత సులభతరం చేస్తున్నారు. ఇందుకు ప్రత్యేకంగా పెన్షనర్లకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు "టిటిడి పెన్షనర్ మొబైల్ యాప్" పేరుతో ఐటి విభాగం యాప్‌ను రూపొందించింది. ఈ యాప్‌ను శుక్రవారం టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి తిరుపతి పరిపాలనా భవనంలో ఆవిష్కరించారు. పేస్లిప్పులు, వ్యక్తిగత వివరాలు,జీవనప్రమాణ్, పెన్షన్ బెనిఫిట్లు ,కుటుంబ వివరాలను యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఆండ్రాయిడ్ ఫోన్లలో యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టిటిడి ఐటి విభాగం,అకౌంట్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సిజిజి సర్వీసెస్ దీనిని రూపకల్పనచేశారు. కార్యక్రమంలో ఎఫ్ ఏసిఏవో బాలాజి, ఐటి జిఎంఎల్ ఎం సందీ ప్, అదనపుఎఫ్ఏసిఏవోరవిప్రసాదు పాల్గొన్నారు.




# విశాఖలో ఎపిఇ ఆర్సీ క్యాంప్ కార్యాలయం ప్రారంభం

**విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి క్యాంపు కార్యాలయాన్ని విశాఖలోని ఏపీఈపీడీసీఎల్ ప్రధాన కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో ఏపీఈఆర్సీ సభ్యులు ఠాకూర్ రామ్ సింగ్ పీ వెంకట్రామరెడ్డి ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఉభయ గోదావరి జిల్లాల విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉండేందుకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు.

# ఇప్పుడున్న లోకేష్ వేరు

## - నియంత, పెత్తందారుపై పోరాడుతున్నా
## - టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్

**అమరావతి, ఆగస్టు 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ఒక నియంత, పెత్తందారులపై, వైకాపా గోబెల్స్ పై పోరాడుతున్నానని తెదేపా జాతీయ అధికారప్రతినిధి నారా లోకేష్ వ్యాఖ్యానించారు.. అడుగడుతునా నాపై నిరాధార ఆరోపణలు చేయటం, నిరూపించమంటే తోక ముడవంటం వైకాపావారికి బాగా అలవాలటైందని, అందుకే న్యాయం కోసం , న్యాయస్థానాల్ని ఆశ్రయించానని అన్నారు. జగన్‌లాగా అవినీతికి పాల్పడి శిక్షల నుంచి తప్పించుకోవటానికి నేను కోర్టులకు వెళ్లటం లేదన్నారు. తనపై ఆరోపణలు చేసిన వారిపై కేసుల్లో భాగంగా శుక్రవారం మంగళగిరి కోర్టులో వాంగ్మూలం ఇచ్చిన లోకేష్ అనంతరం మీడియాతో మాట్లాడారు. నేను విదేశాలకు వెళ్లాంటే పాస్‌పోర్ట్, వీసి ఉంటే చాలని, కానీ జగన్ విదేశాలకు వెళ్లాంటే సిబిఐ, ఈడీ, ఐటి విభాగాలతోపాటు , కోర్టుల అనుమతి కావాలన్నారు. జగన్ అవినీతిని, క్విడ్‌ప్రోకో పద్ధతిలో చేసిన దోపిడీని మేం ఆధారాలతో సహా బయటపెట్టామన్నారు. ప్రజల సొమ్ము కొట్టేసి, దాన్నిఎటో మళ్లించి మళ్లీ తన ఖజానాకు చేరేలా చేశారో కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పామన్నారు. న్యాయస్థానాల ముందు రుజువు చేశామన్నారు. దాంతో ఆయన 16 నెలలు జైల్లో ఉండివచ్చారన్నారు. వైకాపా వాళ్లైనా, ఇతరులైనా, మీడియా సంస్థలైనా, ఎవరైనా సరే, విషప్రచారం చేస్తాం, బురదజల్లుతాం అంటే ఊరుకోనని, ఎవరినీ వదిలపెట్టనని అన్నారు. ఈ ప్రభుత్వం , ఈ సిఎం , వైకాపా నేతలు తనపై అనేక ఆరోపణలు చేశారని, ఇప్పటికీ చేస్తున్నారని అన్నారు.. వారు చేసిన ఆరోపణల్లో మొదటిది పింక్ డైమండ్.. అన్నారు. అలాగే రూ.6లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డామని, ఫైబర్ గ్రిడ్‌లో కుంభకోణానికి పాల్పడామని,స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో కుంభకోణమని, ఆస్తి తగాదా వల్ల మా పిన్నిచనిపోయారని, మంత్రిగా ఉన్నపుడు నేను ఐటి కంపెనీలకు ఇచ్చిన ఇన్సెంటివ్‌ల్లో కూడ అవినీతి జరిగిందన్నారని అన్నారు. విశాఖపట్నం విమానాశ్రయంలో ఏకంగా నేను ఒక్కడినే రూ.25లక్షల ప్రజల సొమ్ముని చిరుతిళ్లకోసం ఖర్చుపెట్టానని నీతిమాలిన ఆరోపణలు చేశారన్నారు. అంతటితో ఆగకుండా నాపై, నా కుటుంబపై నీచాతినీచంగా వ్యక్తిగత ఆరోపణలు చేశారన్నారు. దారుణాతి దారుణంగా సోషల్‌మీడియా వేదికగా ట్రోల్స్ చేశారన్నారు. ఇలా బరితెగించి ప్రవర్తించినవారినెవ్వరినీ విడిచిపెట్టను అని అన్నారు..ఆరోపణలుచేసినవారిని నిరూపించాలని సవాల్ చేసున్తన్నారనని అననఆనరు. యువగళం పాదయాత్రలో వైకాపా ఎమ్మెల్యేల అవినీతిని నేను ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతున్నానని, ఆది మా పార్టీ ద్వారా నేను నేర్చుకున్న చిత్తశుద్ధి, క్రమశిక్షణ అన్నారు. నా తాత, తండ్రి 22 ఏళ్ల సిఎంలుగా ఉన్నా, ఎపుడూ ప్రజాధనం జోలికిపోలేదన్నారు. హద్దులు మీరి ప్రవర్తించలేదన్నారు. రాజశేఖరరెడ్డి 6ఏళ్ల సిఎంగా ఉన్నపుడు తండ్రి అధకారాన్ని అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి లక్షకోట్లకు పైగా ప్రజాధనాన్ని లూటీ చేశారన్నారు. నిజంగా నేను తప్పుచేస్తే మొదట నన్ను జైలుకు పంపేది నా తండ్రేనని గర్వంగా చెప్పగలను అన్నారు. పోసాని కృష్ణమురళి సమాధానం చెప్పేవరకు వదిలిపెట్టను అన్నారు. నాకు 14 ఎకరాల భూమి ఉంటే ప్రభుత్వం దానికి సంబంధించి ఆధారాలు ఎందుకు బయటపెట్టలేదు? అనిప్రశిన్నంచారు.. గతంలో వైకాపా నేత పోసాని ఒక టివి ఛానల్‌లో మాట్లాడుతూ, కంతేరువద్ద నాకు 14 ఎకరాల భూమి ఉందని చెప్పారని, అపుడే ఆయనకు నేను లీగల్ నోటీసులు పంపానని చెప్పారు. రెండుసార్లు పంపిన లీగల్ నోటీసుల్ని ఆయన స్వీకరించకుండా తిరస్కరించారని అన్నారు. ఎందుకు తిరస్కరించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. అందుకే నేను పోసానిపై పరువునష్టం దావా వేసినట్టు పేర్కొన్నారు.



# జగన్ రాజకీయ నాయకుడు కాదు.. ఆయన బిజినెస్ మేన్

## - నేరాలకు నిలయంగా మారిన ఆంధ్రప్రదేశ్
## - విశాఖలో అదుపుతప్పుతున్న లా అండ్ ఆర్డర్
## జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్

**విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాజకీయ నాయకుడు కాదు....ఆయన ఒక వ్యాపారి అని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఆరోపించారు. శుక్రవారం నగరంలోని ఒక ప్రముఖ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నేరాలకు నిలయంగా మారిందని ముఖ్యంగా విశాఖలో అవినీతి భూదందాలు జాస్తిగా పెరిగిపోయాయని వివరించారు. అదేవిధంగా తాడేపల్లిలో కూడా నేరాల తీవ్రత పెరిగిందన్నారు. ఉత్తరాంధ్రలో పెద్దఎత్తున భూదోపిడీ జరుగుతుందన్నారు. నేటి ప్రభుత్వం రియల్ ఎస్టేట్, మైనింగ్ వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. లెటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వుతున్నారని ఈ నేపథ్యంలో ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులకు వేల కోట్లు రూపాయలు అక్రమంగా వెళ్తున్నాయన్నారు. బ్రిటీష్ హయాంలో కంటే తీవ్రంగా విభజించి పాలిస్తున్నారని ఉదాహరణగా మత్స్యకారుల మధ్య ఏ విధంగా గొడవలు జరుగుతున్నాయి అవి తన నోటీస్‌కి వచ్చాయని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖలో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందన్నారు. చిన్న ఉదాహరణ చెబుతాను అని ఒక బార్ వద్దే మూడు మర్డర్లు జరిగాయి అంటే విశాఖ పోలీస్ ఎలా ఉందో ఆలోచించండన్నారు. గంజాయి, డ్రగ్స్ మత్తులో ఉంది యువత చాలా అన్యాయం అవుతుందన్నారు. ఆడపిల్లలు మిస్సింగ్ అవుతున్నారని చెబుతూనే వున్నాను దాని గురించి ప్రభుత్వం కానీ పోలీసు యంత్రాంగం కానీ సమీక్షించాలని కోరాను అని అన్నారు అయిన పోలీసులు మాత్రం ప్రభుత్వ ఆధీనంలో వుండి పనిచేస్తున్నారన్నారు. జగన్ దోపిడికి సామాన్యుడు ఎలా బతుకుతాడు అని ఆరోపించారు. అరుకు చుట్టుపక్కల ప్రాంతాలలో సహజ వనరులను అడ్డగోలుగా దోచుకుంటున్నారన్నారు. పర్యావరణ సంబంధించి వనరులను దోచేశారు. ఒక రాజధాని లేనప్పుడు మూడు రాజధానుల ఏమిటి అని ప్రశ్నించారు. 30వేల ఎకరాలు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా వున్నప్పుడే కొనేసారు. ఈ నేపథ్యంలో 350 నుంచి 370 వరకు పిటీషన్లు వచ్చాయి. అందులో ఎక్కువగా భూములు దోచేశారు అని వివరించారు. రోడ్డు రేంజ్‌లు ఎక్కువగా వుందన్నారు. ఉదాహరణగా రోడ్డు మీద వెళుతున్న భార్యాభర్తల మీద జులం చేశారని అన్నారు. ఇటువంటి కేసులు బయటకు తీసుకురావడానికి మీడియ ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు, యువత ఒక రకంగా ఆలోచిస్తున్నారు.



# శ్రీకాళహస్తి ఖ్యాతిని ఖండాంతరాల్లో ప్రచారం చేయటానికే కన్నప్ప సినిమా: మంచువిష్ణు



**శ్రీకాళహస్తి,ఆగస్టు 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రాశస్త్యం, పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు ఇక్కడ స్వయంభువుగా వెలసి భక్తులకు వరాలివ్వటమే కాకుండా తన భక్తుడు కన్నప్పకు తనకన్నా ఎత్తులో స్థానం కల్పించే అంశాన్ని ఖండాంతరాలకు తెలియజేయటానికే 'కన్నప్ప' సినిమాను చిత్రీకరిస్తున్నట్లు నటులు,దర్శకులు వివరించారు. శుక్రవారం కన్నప్ప నిర్మాత మంచుమోహన్‌బాబు, నటులు మంచు విష్ణు,దర్శకులు ముఖేష్,నటి నుకోడ్‌లు వివరించారు. సినిమా స్క్రిప్టును సినీనటులుమోహన్‌బాబు తన సెంటిమెంటుతో శ్రీకాళహస్తీశ్వరుని పాదాల చెంత పూజలు జరిపించుటకు వచ్చారు. వారికి అభిమానులు బ్రహ్మరథం పట్టారు. ఆలయం అంతా సిని కళాకారులతో, వారి అభిమానుల సందడి చోటు చేసుకుంది. భక్తకన్నప్ప సినిమాను పూర్తిగా న్యూజిలాండ్‌లో జరుగుతుందని మంచువిష్ణు వివరించారు. శుక్రవారం ఆలయం అవరణలోని పొగడచెట్టు నీడలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రాశస్త్యాన్ని, ఇక్కడ వెలసిన స్వామి వాయులింగేశ్వరుని మహిమలను, భక్తుడు కన్నప్పకు ఇచ్చిన ప్రాధాన్యతను ఖండంతారాల్లో తెలియజేయటానికి మూడేళ్ళుగా ప్రయత్నిస్తున్నామన్నారు. కానీ ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణంతో వాయిదా పడుతూ వచ్చిందన్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణకు ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని అనుమతి లభించిందన్నారు.

# తిరుమలలో మరో నూతన విశ్రాంతి గృహం - భూమిపూజ చేసిన టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఆగస్టు18 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న భక్తుల సౌకర్యార్థం వసతి కల్పించేందుకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇప్పటికే 120కోట్ల రూపాయలతో కాటేజీలు, అతిథిగృహాలు, విశ్రాంతి భవనాలు ఆధునీకరించారు. ఇప్పుడు పాతవి,పాడుబడిన కాటేజీల స్థానంలో విశ్రాంతి గృహం నిర్మాణానికి దాతలనుంచి టిటిడి సహకారం తీసుకుంటుంది. ప్రతి దాత 12గదులతో అదునాతన విశ్రాంతి భవనాలను నిర్మించేలా చూస్తోంది. తాజాగా శుక్రవారం ఉదయం టిబిసి కాటేజీల ప్రాంతంలో ,గోకులం విశ్రాంతి భవనం సమీపంలో ఓ మొబైల్ సంస్థ యాజమాన్యం నూతన విశ్రాంతి భవనానికి ముందుకు రావడంతో భూమిపూజ చేశారు.

# వైఎస్సార్సీకి విశేష ప్రజాదరణ - చంద్రబాబువి దింపుడు కల్లం ఆశలు


## - జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి విజయసాయిరెడ్డి

**అమరావతి, ఆగస్టు 18, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగేళ్లుగా జాతీయ మీడియా సంస్థలు పలు దఫాలుగా నిర్వహించిన సర్వేల్లో వైఎస్సార్‌సిపికి 51శాతం మించి ప్రజాదరణ ఉందని స్పష్టం చేశాయని రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి తెలిపారు. పలు అంశాలపై సోషల్‌మీడియాలో శుక్రవారం ఒక ప్రకటన చేశారు. ప్రజాదరణలో ప్రతిపక్ష పార్టీలన్నిటిని కలిపినా 40 శాతం దాటలేదని చెప్పారు. పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్ప తెదేపాకు గుణపాఠం అని గుర్తుచేశారు.. వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసినా దింపుడు కల్లం ఆశలతో చంద్రబాబునాయుడు ర్పజలక ఏవేవో మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై కుట్రలు చేస్తూనే ఉన్నారని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లోనూ 2019కి మంచి ఎక్కువ సీట్లు గెలిచి వైకాపా విజయదుందుభి మోగిస్తుందని అన్నారు.. చంద్రబాబు ఎన్ని పార్టీతో పొత్తుపెట్టుకున్నా వైకాపా ఒంటరిగానే పోటీ చేసి గత ఎన్నికల్లో గెల్చుకున్న సీట్ల కంటే ఎక్కువ గెలిచి తెదేపాకు గుణపాఠం చెబుతామన్నారు.

# అమెరికా నోవై కార్పోరేషన్ ఎన్నికల్లో ఎపి మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ప్రచారం




**విజయవాడ,ఆగస్టు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికాలో స్థిరపడిన ప్రవాసాంధ్రులు తమ భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్థానిక రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించాలని రాజ్యసభ మాజీ సభ్యులు,పద్మభూషణ్ డాక్టర్ ఆచార్య లక్ష్మీప్రసాద్ కోరారు. మిషిగన్ రాష్ట్రంలోని నోవై నగర కార్పోరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రవాసాంధ్రుడు,కృష్ణాజిల్లాకు చెందిన ప్రవాసాంధ్రుడు పెద్దిబోయిన జోగేశ్వరరావు తన ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోవై ప్రస్తుత, మాజీ మేయర్లతో కలిసి లక్ష్మీప్రసాద్ జోగేశ్వరరావుకు తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ అమెరికాలో ఎదిగి,ఇక్కడ కుటుంబాన్ని ,స్నేహితులను ఉద్యోగాలను ఏర్పాటు చేసుకుని,అమెరికా పౌరసత్వం కలిగిన ప్రవాస భారతీయులు మాతృదేశ రాజకీయాల పట్ల తామరాకు మీద నీటి బింధువులగా వ్యవహరించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏ దేశానికి వెళ్ళినా తన మిత్రులకు,స్నేహితులకు,శిష్యులకు స్థానికంగా మనల్ని మనం బలోపేతం చేసుకునేందుకు ఉన్న వనరులను గుర్తించి సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించినట్లు గుర్తించారు.



చంద్రయాన్-3 తీసిన జాబిల్లి చిత్రాలు

## చంద్రయాన్-3 ద్వారా ఇస్రోకు అందుతున్న జాబిల్లి చిత్రాలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 18 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రయోగించిన చంద్రయాన్-3 తన పనితీరును ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తలకు ఫొటోల రూపంలో అందజేస్తోంది. ఇప్పటికి ఒకసారి చంద్రునిపై ఉన్న బిల్వ దృశ్యాలను ఇస్రో శాస్త్రవేత్తలకు పంపించిన చంద్రయాన్-3, ఈ నెల 15న భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజు మరిన్ని ఛాయా చిత్రాలు తీసి భూకేంద్రాలకు పంపించింది. శుక్రవారం ఈ దృశ్యాలను వీడియో రూపంలో ఇస్రో శాస్త్రవేత్తలు తమ అధికార ట్విట్టర్ ద్వారా సగర్వంగా ప్రకటించారు. ల్యాండర్ విడిపోకముందు ఈ ఫొటోలను చంద్రయాన్-3 తీసింది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో జాబిల్లి చిత్రాలు వైరల్‌గా మారాయి. చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువంపైకి చేరి జాబిల్లిపై శోధన చేయకముందే తన శక్తివంతమైన కెమెరాల ద్వారా పనితీరు మొదలుపెట్టింది. ల్యాండర్, రోవర్‌లు చేసే పరిశోధన అలా ఉంచితే ప్రొపల్షన్ మాడ్యూల్ సైతం కొన్ని నెలల పాటు చంద్రుని చుట్టూ చంద్ర కక్ష్యలోని పరిభ్రమిస్తూ మరిన్ని ఛాయాచిత్రాలను ఇస్రో కేంద్రాలకు అందించనుంది.

# రక్తహీనత నియంత్రణకు చర్యలు

≫గ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చేపట్టామన్నారు.సురక్షిత ప్రసవాలను ప్రోత్సహించే దిశలో చర్యలు చేపట్టామన్నారు.మాతా శిశు మరణాలను నియంత్రించడంలో రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజన ఉందన్నారు.ఇది సుస్థిరాభివృద్ధి సూచీకలో కీలకంశంగా గుర్తింపు పొందిందన్నారు.రాష్ట్రంలో 99.66 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లో జరుగుతున్నాయన్నారు.వీటిని వంద శాతం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఆస్పత్రుల నుంచి బాలింతలను తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఇళ్ళకు చేరుస్తున్నామన్నారు. ఇప్పటికే వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలను సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తు న్నామన్నారు.ప్రతి ఇంటికి అందుబాటులో ఉండేవిధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు. మూడు నెలలకోర్సుగా బి-12 విటమిన్ మాత్రలనువాడటం ద్వారా రక్తహీనతను తగ్గించవచ్చునన్నారు.ఈ విధానాన్ని మొదట ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన జిల్లాల్లో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

# వైఎస్సార్సీకి యార్లగడ్డ గుడ్‌బై

≫ వై.కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన యార్లగడ్డ వెంకట్రావ్ స్వల్పఓట్ల తేడాతో టిడిపి అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ చేతిలో పరాజయం పాలయ్యారు. అనంతరం వంశీ టిడిపిని వీడి వై.కాంగ్రెస్‌లో చేరటంతో వీరి మధ్య ఆదిపత్యపోరు ఏర్పడింది. దీంతో అధిష్టానం యార్లగడ్డకు కెడిసిసి చైర్మన్ గా నియమించింది. అనంతరం ఆయన పదవీకాలం పూర్తికాగా అప్పటి నుండి యార్లగడ్డ ఖాళీగా ఉంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసినప్పటికీ యార్లగడ్డను అధిష్టానం పట్టించుకోలేదు. వంశీతో కలిసి పనిచేస్తే ఎమ్మెల్సీ ఇస్తామని అధిష్టానం చెప్పినా తాను ససేమిరా అనటంతో తనను వై.కాంగ్రెస్ అధిష్టానం పట్టించుకోవటంలేదని కార్యకర్తల సదస్సులో యార్లగడ్డ పేర్కొన్నారు. దీంతో వారం రోజుల క్రితం గన్నవరంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి గన్నవరంలో వై.సి.పి కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు తీవ్ర అన్యాయం జరుగుతుందంటూ అధిష్టానంపై ధ్వజమెత్తారు. ఇదే వేదికపై రానున్న ఎన్నికల్లో గన్నవరం టిక్కెట్ తనకు కేటాయించాలని సిఎంకు విన్నవించారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఇష్టం లేని వారు వెళ్ళి పోవచ్చు అనేరీతిలో వెంకట్రావ్‌నుద్దేశించి వ్యాఖ్యానించటంతో యార్లగడ్డ శుక్రవారం అనూయులతో సమావేశం నిర్వహించి వై.కాంగ్రెస్‌ను వీడుతున్నట్లు ప్రకటించారు.ఈకార్యక్రమంలో నాయకులు కోటగిరి వరప్రసాద్, కొల్లా ఆనంద్, తుల్లిమిల్లి జాన్సీ, బడుగు జాన్సీ, పడమట రంగారావు, కాట్రు విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక పటంలో ఎపి ప్రత్యేకం

≫ అందుబాటులో ఉండాలన్నారు.ఇప్పటికి మనం అనుకున్నట్లు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్న చోట సెవన్ స్టార్,ఫైవ్ స్టార్ హోటళ్ళు అభివృద్ధి చెందాలన్నారు.విజయవాడ.విశాఖ నగరాలను మరింత సుందరవంతంగా తీర్చిదిద్దాల్సివుందన్నారు.ఎక్కడెక్కడ పర్యాటక రంగాభివృద్ధికి అవకాశాలున్నాయో తదనుగుణంగా కార్యాచరణను రూపొందించాలన్నారు.విజయవాడ భవాని ద్వీపాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు సఫారీ ఏర్పాటు ప్రతిపాదనలకు తగిన సదుపాయాలు.అవకాశాలు గమనించి నివేదికను ఇవ్వాలన్నారు.మనం అనుకున్నట్లుగా రాజస్తాన్‌కు పోటీనిచ్చేరీతిలో రాష్ట్రాన్ని పర్యాటక ఆకర్షనీయంగా తీర్చిదిద్దాలన్నారు,ఇందుకు అనుగుణంగా పొరుగు రాష్ట్రాల్లోని పర్యాటకంశాలను,విదేశాల్లోని అంశాలపై అధ్యయనం అవసరమన్నారు.మనకున్న అన్ని చారిత్రాత్మక ప్రాంతాలను ఖచ్చితంగా పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నారు.అందులో భాగంగా ఆ ప్రాంత చరిత్ర,ఇతర ప్రాధాన్యతలను తెలిపే రీతిలో ప్రదర్శనశాలలు ఆడియో,వీడియోల ద్వారా ప్రదర్శించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు టూరిస్టు ప్యాకేజీని అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.బోటింగ్ సదుపాయాలున్న ప్రాంతాల్లో ఇప్పటికే మనం అనేక కట్టుదిట్టమైన ఏర్పాటు చేపట్టామన్నారు.కంట్రోలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చామన్నారు. విజయవాడ నగరంలో కృష్ణాతీరాన్ని వేగవంతంగా సుందరీకరించాల్సివుందన్నారు.మనకు గుర్తింపులో వున్న బీచ్‌లను అభివృద్ధి చేస్తునే ఇతర బీచ్‌లను గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు.కీలకంగా అక్కడ ఆకర్షనీయకంశాలతో పాటు పరిశుభ్రత,స్వచ్ఛత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తోంది.ఇందులో భాగంగా పర్యాటక ప్యాకేజీని అమలులోకి తీసుకుని వచ్చింది.నది,సముద్ర తీర ప్రాంతాలను గుర్తించి అక్కడ పర్యాటకులను ఆకర్షించే అంశాలను అందుబాటులోకి తీసుకుని వస్తోంది.విశాఖ నగరంలోని బీచ్ తరహాలో సూర్యలంక తదితర బీచ్‌లను అభివృద్ధి చేస్తోంది.టూరిజాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే విధంగా పర్యాటక ప్రాంతాల్లో జాతీయ, అంతర్జాతీయ అతిధేయ సంస్థలను ఆహ్వానిస్తోంది.ఆయా సంస్థలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సహకారం లభించడంతో రూ.7వేల కోట్లకుపైగా పెట్టుబడులకు ముందుకు వచ్చాయని సీఎం జగన్ తెలిపారు. లంబశింగి తదితర శీతల ప్రాంతాలు సహజ సిద్ధ ప్రకృతి సోయగాలతో కూడిన ప్రదేశాలను మరింతంగా పర్యాటకులను ఆకర్షించే దిశలో ఒబరాయ్ వంటి హోటల్,రిసార్ట్ రంగంలో బ్రాండ్ ఇమేజ్ ఉన్న సంస్థలకు ఆ దిశలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. విశాఖలో జరిగిన జీపీసీలో సైతం కొన్ని పేరున్న సంస్థలు రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఎంవోయిలను చేసుకున్నాయి.తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.1700కోట్లుపైగా పెట్టుబడులను కేటాయించింది.ఈ అంశాలన్ని దృష్టిలో ఉంచుకుని పర్యాటక రంగంలో తీసుకుని వచ్చే సంస్కరణలను దృష్టి పెట్టాలని సీఎం జగన్ వివరించారు. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి మనం ఇంకా మెరుగైన రీతిలో వ్యవహరించాలంటూ సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.విశాఖ నగరాన్ని పర్యాటకులను ఆకర్షించే దిశలో తీర్చిద్దాలన్నది సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను సంస్కరిస్తున్నామని తెలిపారు.ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 20కిపైగా ట్రాఫిక్ పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేసారన్నారు.పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా సదుపాయాలు సహ భద్రత కల్పించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.20లోకేషన్లు గుర్తించి అక్కడ కియోస్క్‌లను స్థాపించామన్నారు. బీచ్‌లున్న చోట బీచ్‌పోలీసింగ్‌ను తీర్చిదిద్దేందుకు వీలుగా ఏర్పాటు చేసిన వ్యవస్థకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. విశాఖపట్టణం.విజయవాడ తదితర నగరాల్లో ఏర్పాటు చేసిన పోలీసు బూత్‌లను, ద్విచక్రవాహనాలు.పెట్రోలింగ్ వాహనాలను సీఎం జగన్ ఇదే సందర్భంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో ఆయా జిల్లాల్లో ఏర్పాటు చేసిన పోలీసు స్టేషన్లు,జిల్లా కలెక్టర్లు.ఎస్పీలతో సీఎం సమీక్షను నిర్వహించారు.సీఎం జగన్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణలు మంచి ఫలితాలను ఇతర రాష్ట్రాల దృష్టిని ఆకర్షిస్తున్నాయన్నారు.మన రాష్ట్రంలో మరో మంచి సంస్కరణగా తెస్తున్న మంచి కార్యక్రమంగా పర్యాటక పోలీసు వ్యవస్థను తీసుకుని వచ్చామన్నారు.20లోకేషనుల్లో ఈ కియోస్క్‌లన్ని పోలీసు స్టేషన్ అనుసంధానమై ఉంటాయన్నారు.ప్రతి కియోస్క్‌లోను దాదాపు ఆరుగురు సిబ్బంది రెండు షిఫ్ట్‌ల్లో పనిచేసేలా రూపకల్పన చేసినట్లు సీఎం జగన్ తెలిపారు.దాదాపు ఆరుగురు సిబ్బంది ప్రతి రెండు షిఫ్టలలో పనిచేసేలా రూపకల్పన చేసినట్లు సీఎం జగన్ వివరించారు.కియోస్క్‌లను ఎస్ఐ,ఎఎస్ఐ స్థాయి అధికారి పర్యవేక్షిస్తారన్నారు. పోలీసుశాఖలో చేస్తున్న వాటిలో పర్యాటక పోలీసు స్టేషన్ కుడా గొప్ప సంస్కరణగా నిలబడుతుందన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో మరో మంచి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.హోంమంత్రి తానేటి వనిత,విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ,పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా, గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్,ఉన్నతాధికారులు,పలువురు ఇతర ప్రజా ప్రతినిధులు హయత్ హోటల్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సీఎం జగన్‌తో శాసన మండలి నూతన సభ్యులు కర్రి పద్మశ్రీ, కుంభా రవిబాబు

## సీఎం జగన్‌ను కలిసిన శాసన మండలి కొత్త సభ్యులు

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాప్రతినిధులు పార్టీ ప్రయోజనాలకే అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సిన కీలక బాధ్యతను గుర్తుంచుకోవాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ప్రజాప్రతినిధులుగా అందరికి మంచి చేస్తునే,పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. నూతనంగా గవర్నర్ కోటాల్లో శాసనమండలికి ఎన్నికైన కర్రి పద ్మశ్రీ, డాక్టర్ కుంభారవిబాబులు సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు.తమపై నమ్మకంగా శాసనమండలి సభ్యులుగా ఎంపిక చేసినందుకు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం జగన్ వారితో మాట్లాడుతూ పార్టీ పట్ల బాధ్యత ఉండటం మన ప్రజాప్రతినిధులు కీలకంశంగా గుర్తించాల న్నారు. ఇదే సందర్భంలో ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలు అర్హులైన లబ్దిదారులందరికి చేరే విధంగా కృషి చేయాలన్నారు.ఈ విషయంలో రాజకీయాలకతీతంగా ప్రజలందరికి సంక్షేమ సేవలు అందే విధంగా కృషి చేయాలన్నారు.

# రాజిరెడ్డి కన్నుమూత

≫ పోస్టుచేయటంతో మావో అగ్రనేత రాజిరెడ్డి కన్నుమూసిన విషయం శుక్రవారం బాహ్య ప్రపంచానికి తెలిసింది. మావో యిస్టు అగ్రనేత స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలోని శాస్త్రుల్లపల్లె రాజిరెడ్డి ఇంటర్ పూర్తి చేసిన తరువాత 1982- 83లో పీపుల్స్‌వార్ పార్టీలో చేరాడు అనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా ఆయన పీపుల్స్‌వార్ నక్సల్స్‌లో చేరి భూసామ్య వ్యవస్థపైన పోరా టం చేశారు. రాజిరెడ్డి క్రమక్రమంగా పీపుల్స్‌వార్ నక్సల్స్ ఉద్యమంలో కీలకభూమిక పోషించటంతో పాటు అనేక అగ్రనాయకులతో కలిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాడు. 74 సంవత్సరాల వయసులో కూడా మావోయిస్టు ఉద్యమాన్ని నడిపిస్తూ అనారోగ్యంబారిన పడటంతో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. కాగా రాజిరెడ్డిపైన దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలో పోలీసులు కేసులు నమోదు చేశారు. అదేవిధంగా రాజిరెడ్డిపై ప్రభుత్వం కోటిరూపాయల రివార్డు కూడ ప్రకటించింది. రాజిరెడ్డిమావోయిస్టు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా 2008లో కేరళలో పోలీసులు అరెస్టు చేశారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు హత్య కేసులో రాజిరెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు అన ంతరం మరో కేసులో మెట్‌పల్లి కోర్టులో ఖమ్మం జిల్లా పోలీసులు మరో కేసులో పీటి వారెంట్‌పైన హాజరుపర్చారు. రాజిరెడ్డి మృతి మావోయిస్టులకు తీరనిలోటుగా చెప్పవచ్చురాజిరెడ్డి మృతేహాం వద్ద మావోయిస్టులు నివాళులు ఆర్పిస్తున్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. మావోయిస్టు అగ్రనేత మల్ల రాజిరెడ్డి సోదరుడు మల్ల భూంరెడ్డి ప్రస్తుతం శాస్త్రుల్లపల్లిలోని ఆయన స్వంత ఇంటిలోనే ఉంటున్నాడు. రాజిరెడ్డి కుమార్తె స్నేహలత హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిలో కొనసాగుతుంది. రాజిరెడ్డి మరణం మంథని ప్రాం తంలో విషాదంనింపింది. కాగా తన సోదరుని మృతదేహం తమకు అప్పగిస్తే స్వగ్రామంలో అం త్యక్రియలు చేసుకుంటామని దీనికిప్రభుత్వం సహకరించాలనిరాజిరెడ్డి సోదరుడు భూంరెడ్డి కోరుతున్నాడు.

## అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచం

≫ఇంతకాలం కాలక్షేపం చేయడం సిఎం జగన్ బుద్ధి, జ్ఞానం, లెక్కలేనితనాన్ని చాటుతోం దన్నారు. అధికారం ద్వారా ప్రజలకు సేవ చేయడానికని, వ్యవస్థలను నాశనం చేశాడని, అందరి జీవితాలు నష్టాలు పాలు చేశాడని దుమ్మెత్తి పోశారు. పరిపాలనంటే దోచుకోవడం కాదు సేవ చేయడం అని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రెండో పంట ఇచ్చింది తమ తెలుగుదేశం పార్టీ హాయాంలోనని ఆ ఘనత ఎన్టీఆర్కి దక్కుతుందన్నారు. 200 పెన్షన్ 2వేలు మేమే చేశామని 3వేలు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం ఎప్పటికీ చేస్తారోనని ప్రశ్నించారు. కొత్త కొత్త డ్రామాలు ఆడుతున్న ముఖ్యమంత్రి జగన్ తల్లిని కుర్చీలోంచి లాగేసి, చెల్లిని ఉపయోగించుకుని వదిలేసి, రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌ను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. మీ పిల్లల భవిష్యత్తు బాధ్యత తాను తీసుకుంటున్నానని హామీ ఇచ్చారు. రాజ్యసభ సీట్లలను అమ్ముకున్న దుర్మార్గుడు జగన్ అని, ఎన్నో హామీలు ఇచ్చి లోక్‌సభలో కనీసం నోరు మెదపలేదని ఆరోపించారు. అడగందే అమ్మ అయినా పెట్టదని అందర్ని పిడుగుద్దులు గుద్దుతున్నాడని, తనపై కూడా మర్డర్ కేసులు పెట్టించాడని చంద్రబాబు వాపోయారు. హత్యా రాజకీ యాలు తమకు చేతకాదని అన్నారు. కొబ్బరి పరిశ్రమను రైతులను ఆదుకుంటానని, వెంటిలేటర్ పైన ఉన్న ఆక్వా కల్చర్కు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రైతే రాజును చేసే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. వెనుకబడిన వర్గాలతో పాటు కాపులు, పేదలు అన్ని వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేస్తానని వారి జీవితాలను బాగు చేయాల్సిన బాధ్యత తనదని తన జీవిత ఆశయంగా ఆయన పేర్కొన్నారు. ప్రతీ ఇంట్లోనూ తెలుగుదేశం జెండా ఎగరాలని ప్రతీ యువత సైకిల్ ఎక్కాలని సైకో జగన్ పోవాలి అంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు. టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ హరీష్ మధుర్, అసెంబ్లీల ఇంచార్జ్ అయితా బత్తుల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## బిలియనీర్లలో మనోళ్లే అధికం

≫ ఒకరు, మధ్యప్రదేశ్‌లోని 11మంది ఎంపిల్లో ఇద్దరు తమ ఆస్తులను ప్రకటించారు. వారి ఆస్తులు 100 కోట్లకుపైబడి ఉన్నట్లు వెల్లడించారు. తెలంగాణ లోని ఏడుగురుఎంపిల ఆస్తులు సమిష్టిగాచూస్తే 5596కోట్లుగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని 11 మంది ఎంపిల ఆస్తులు 3823 కోట్లుగా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని 30మంది ఎంపిల ఆస్తులు 1941 కోట్లుగా ఉన్నట్లు ఎడిఆర్ ఎలక్షన్‌వాచ్‌లు ప్రకటించాయి. మొత్తం 225 మంది సిట్టింగ్ రాజ్యసభ ఎంపిల్లో 75 మంది ఎంపిలు తమపై క్రిమినల్‌కేసులున్నట్లు తెలిపారు. వీరిలో 41 మందిపై తీవ్రస్థాయి క్రిమినల్‌కేసులున్నాయి. ఇద్దరుసభ్యులపై ఐపిసి 302 సెక్షన్ కేసులు కూడా ఉన్నాయి. వీరిలో నలుగురు రాజ్యసభ ఎంపిలు మహిళలపై నేరాల కేసులున్నట్లు తెలిపారు. నలుగురు ఎంపిల్లో ఒక సిట్టింగ్ ఎంపి కాంగ్రెస్‌నుంచి కెసి వేణుగోపాల్ రాజస్థాన్‌నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయనపై ఐపిసి సెక్షన్ 376 ఉన్నట్లు ప్రకటించారు. బిజెపినుంచి ఉన్న 85 మంది రాజ్యసభ ఎంపిల్లో 23 మంది, కాంగ్రెస్‌నుంచి 30 మంది ఎంపిల్లో 12 మంది, ఎఐటిసినుంచి ఉన్న 13 మందిలో నలుగురు, ఆర్జేడినుంచి ఉనన ఆరుగురు ఎంపిల్లో ఐదుగురు, సిపిఎం నుంచి ఉన్న ఐదుగురిలో నలుగురు, ఆప్‌నుంచి ఉన్న పదిమంది ఎంపిల్లో ముగ్గురు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌నుంచి ఉన్న తొమ్మిదిమందిలో ముగ్గురు, ఎన్సీపినుంచి ఉన్న ముఇగ్గురుఇలో ఇద్దరుపైనా తమపై క్రిమినల్‌కేసులున్నట్లు తమతమ ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరిచినట్లు ఎడిఆర్,ఎలక్షన్ వాచ్‌లు ప్రకటించాయి.

## వారం - వర్జ్యం

19-8-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
తదియ రా.07-06; ఉత్తర రా.11-56
శేష వర్జ్యం ఉ.07-16
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**వృషభం:** స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. గురువులను సందర్శిస్తారు.

**మిథునం:** పనుల్లో ఆటంకాలుంటాయి. స్వల్ప ధన లాభ సూచనలున్నాయి.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. ఆకస్మిక ధన లాభం.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆలోచనలు అస్థిరం.

**కన్య:** వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది. రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

**తుల:** అకారణంగా ఆందోళన చెందుతారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**వృశ్చికం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. స్వల్ప ధన నష్టం.

**ధనుస్సు:** అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించండి.

**మకరం:** ధన ప్రాప్తి. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** చోర భయం పొంచి వుంది కనుక జాగ్రత్తలు పాటించండి.

**మీనం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్


## బ్రిక్స్ సదస్సులో కలవనున్న మోడీ, జిన్‌పింగ్!

≫ గతంగా పాల్గొనడం లేదని దక్షిణాఫ్రికా ఇటీవలే వెల్లడించింది. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు అరెస్టు వారెంటు ఉండటం, దక్షిణాఫ్రికా వెళితే అరెస్టు తప్పదనే భయంతో పుతిన్ ఇందుకు దూరంగా ఉన్నారు. దీంతో రష్యా అధ్యక్షుడు మినహా బ్రిక్స్ సభ్యదేశాధినేతలు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా సభ్యదేశాలుగా ఉన్న ఈ కూటమి 2019 తర్వాత తొలిసారి ముఖాముఖిగా భేటీ అవుతోంది. సభ్యదేశాల్లో ఒకటైన రష్యా ఉక్రెయిన్‌పై ఏడాదిన్నరగా యుద్ధం చేయడం,దక్షిణాఫ్రికా ఆర్థిక పరిస్థితి దిగజారుతుండటం,భారత్, చైనాల మధ్య పలు అంశాల్లో ఘర్షణ వాతావరణం నెలకొన్న సమయంలో ఈ సభ్యదేశాలన్నీ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## అజయ్ కల్లం పిటిషన్ స్వీకరణ

≫ వివేకా హత్య కేసులో వాంగ్మూలం తీసుకునేందుకు సిబిఐ తనకు సిఆర్‌పిసి 161 ప్రకారం సిబిఐ ఎలాంటి నోటీసు ఇవ్వ లేదని, కేవలం సెల్‌ఫోన్‌కు మెసేజ్ చేసి విచారణకు పిలిచారని, ఇదే సమయంలో తన స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేయలేదని, తనను విచారించిన అధికారి వికాస్ సింగ్ కాగా సంతకం మాత్రం ముఖేష్ శర్మ పేరిట వుదని అజయ్ కల్లం తన పిటిషన్‌లో హైకోర్టుకు వివరించారు. సీనియర్ ఐపిఎస్ అధికారులయి వుండి, ఎక్కడా ని బంధనలను పాటించలేదని, తాను చెప్పిన విషయాలను యధాతథంగా రికార్డు చేయలేదని ఆయన తన పిటిషన్‌లో వెల్లడించారు. సిబిఐ హైకోర్టుకు సమర్పించిన ఛార్జిషీట్‌లో తన వాంగ్మూలం పేరిట వున్న వాటిని తొలగించాలని, తిరిగి కొత్త వాంగ్మూలం తీసుకోవాలని ఆయన కోరారు.

## ఎలుగుబంటిని బంధించిన అధికారులు



≫నిర్వర్తించడం జరు గుతుందని అన్నారు. ఎక్కడైన వన్యప్రాణుల సంచారం తమకు తెలిసిన వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని వివరిం చారు. ఇందుకు అటవిమార్గం రహదారి గుండా ప్రయాణం చేసే వాహనదారులు అటవిశాఖకు కూడా సహకరించాలని వారు కోరారు. వన్య ప్రాణుల సంరక్షణకు అందరం కలసి పనిచేయాలని సూచించారు.ఈ వన్యప్రాణి సంరక్షణలో శ్రీశైలం ఎఫ్.ఎస్.ఓ మధన్‌కుమార్, ఎఫ్.బి.ఓ ఠాగూర్,ఎన్ఎస్‌టిఆర్ డాక్టర్ వెస్లి మరియు వైల్డ్‌లైఫ్‌రెస్క్యూటీం, రేంజ్ సిబ్బంది పాల్గొన్నారన్నారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:18/08/23

DAY - SINGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 375325
2nd Prize Rs.7000/- 41053
3rd Prize Rs.3500/-
01615 11424 11551 18755 20246
20539 56551 60676 65781 86153
4th Prize Rs.200/-
0437 0555 0858 1360 2065 2673 2876
2921 4580 7086
5th Prize Rs.100/-
0317 1190 2898 3407 3927 5831 6023
8363 8427 8972
6th Prize Rs.50/-
0103 2421 4093 5810 6702 8184 9100
0163 2472 4397 5958 6767 8303 9129
0273 2587 4413 5966 6781 8356 9150
0446 2725 4460 5989 7081 8385 9177
0609 2742 4631 6020 7276 8404 9349
0917 2780 4750 6116 7500 8497 9408
1178 2995 4752 6145 7515 8500 9489
1245 3068 4961 6166 7539 8698 9511
1702 3303 5059 6298 7582 8815 9729
1849 3312 5139 6328 7590 8946 9910
2204 3313 5247 6400 7624 8995
2238 3575 5503 6591 7783 9001
2271 3673 5718 6607 7826 9034
2322 3752 5793 6633 7983 9043
2414 4076 5801 6695 8167 9085

DAY - KUIL SERIES Dr No:200
1st Prize Rs.100000/- 369949
2nd Prize Rs.7000/- 39915
3rd Prize Rs.3500/-
12807 29959 38980 43529 44412
65838 66838 71003 86535 91018
4th Prize Rs.200/-
1717 3032 5178 5728 5957 6128 6349
8193 8209 9032
5th Prize Rs.100/-
3614 4552 4784 4992 6942 8240 9211
9741 9822 9913
6th Prize Rs.50/-
0102 2201 3295 4691 5795 7861 8869
0452 2204 3311 4956 5823 7883 8870
0484 2233 3320 5055 5878 7903 8871
0528 2311 3403 5102 6146 8116 8881
0552 2312 3416 5140 6403 8157 9060
0608 2381 3444 5238 6526 8212 9397
0629 2600 3639 5302 6787 8274 9402
0920 2666 3672 5305 6802 8280 9444
1050 2799 3837 5406 6835 8310 9598
1412 2820 4104 5441 7278 8371 9932
1700 2837 4116 5583 7324 8620
1741 2981 4280 5615 7334 8687
1923 3028 4296 5763 7485 8831
2013 3243 4510 5772 7594 8835
2017 3284 4657 5784 7829 8837

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:18/08/23

DAY - ROSA SERIES Dr No:200
1st Prize Rs.100000/- 582541
2nd Prize Rs.7000/- 02026
3rd Prize Rs.3500/-
01696 05347 08010 25244 52338
65190 67412 73642 87505 89329
4th Prize Rs.200/-
0404 1000 1281 2967 3995 4475 5541
6254 7262 9267
5th Prize Rs.100/-
0227 1517 2274 2396 2761 4477 5621
5887 7320 7541
6th Prize Rs.50/-
0031 1774 2920 3879 6123 7902 9199
0468 1825 2940 3891 6179 7905 9204
0845 1938 2965 4014 6243 7948 9228
0925 2027 2983 4130 6347 8048 9237
1038 2149 3006 4353 6348 8128 9671
1061 2154 3265 4606 6454 8163 9688
1208 2271 3496 4693 6624 8248 9699
1239 2331 3575 4713 6719 8253 9718
1244 2340 3624 5058 6825 8303 9873
1419 2367 3655 5316 6910 8334 9921
1511 2391 3674 5379 6954 8486
1555 2530 3692 5663 6987 8859
1584 2671 3693 5679 7133 8891
1606 2718 3701 5902 7415 8923
1766 2891 3815 5911 7653 9121

DAY - DEAR SERIES Dr No:200
1st Prize Rs.100000/- 823286
2nd Prize Rs.7000/- 47270
3rd Prize Rs.3500/-
08226 09306 21028 25623 26805
37261 39120 58716 79352 86132
4th Prize Rs.200/-
0320 0808 0842 2543 4069 4740 6101
6545 8368 8420
5th Prize Rs.100/-
1490 2793 3533 3799 4390 5240 5651
6257 7231 7836
6th Prize Rs.50/-
0025 1966 3324 5156 6030 7064 8499
0237 2044 3454 5337 6161 7082 8517
0279 2171 3469 5366 6214 7182 8594
0586 2178 3474 5427 6251 7191 8728
0652 2406 3575 5435 6269 7360 9164
1023 2459 3834 5488 6281 7368 9258
1026 2522 3840 5492 6306 7487 9490
1077 2558 3955 5655 6338 7541 9674
1230 2590 4176 5745 6342 7840 9862
1318 2789 4605 5761 6401 7861 9898
1433 3016 4664 5796 6558 7909
1569 3024 4751 5810 6613 8040
1737 3030 4910 5822 6739 8055
1738 3080 5007 5977 6918 8260
1907 3100 5081 6018 7048 8454

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:18/08/23

DAY - THANGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 393339
2nd Prize Rs.7000/- 79192
3rd Prize Rs.3500/-
02758 05585 13230 30560 37466
40891 53708 71959 74099 98660
4th Prize Rs.200/-
2248 2725 2786 4644 4774 5432 6422
7264 8764 9667
5th Prize Rs.100/-
0393 2061 2829 3078 3215 3858 3875
4433 6572 7754
6th Prize Rs.50/-
0251 1970 3932 5500 7068 7769 8769
0375 2194 4006 5603 7104 7872 8835
0479 2348 4015 5680 7115 7904 8992
0496 2402 4082 5749 7174 7914 9044
0537 2759 4275 5801 7197 7959 9089
0719 2762 4340 5903 7216 8037 9219
0767 2799 4490 6227 7257 8083 9292
0834 2853 4645 6240 7260 8142 9355
1134 2858 4675 6360 7299 8235 9587
1211 3138 4685 6443 7358 8250 9994
1299 3227 5091 6520 7559 8308
1352 3417 5148 6754 7563 8465
1426 3592 5197 6804 7661 8649
1544 3631 5232 6905 7675 8686
1669 3842 5255 7026 7765 8712

DAY - VAIRAM SERIES Dr No:59
1st Prize Rs.50000/- 672973
2nd Prize Rs.7000/- 71639
3rd Prize Rs.3500/-
09170 18665 43277 44597 50394
61374 63122 67987 69892 82537
4th Prize Rs.200/-
2333 3693 4248 5457 5698 6987 7311
7862 8789 8909
5th Prize Rs.100/-
3255 4350 5541 5642 6053 6104 7518
8905 9054 9264
6th Prize Rs.50/-
0093 0993 2522 3904 5705 7286 8497
0194 1057 2595 3942 5926 7335 8872
0324 1309 2685 3949 5980 7338 8894
0510 1324 2716 4015 6196 7622 8993
0559 1344 2856 4021 6299 7674 9204
0570 1388 2924 4204 6334 7681 9226
0625 1464 2965 4326 6359 7750 9324
0683 1512 3458 4362 6484 7889 9394
0733 1553 3669 4579 6545 7950 9649
0769 1761 3731 4678 6570 8159 9738
0801 1811 3782 5094 6710 8226
0872 2109 3791 5153 6924 8261
0917 2362 3824 5234 7016 8399
0943 2454 3843 5558 7116 8402
0951 2497 3869 5580 7271 8421

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:18/08/23

DAY - NALLANERAM SERIES Dr No:200
1st Prize Rs.50000/- 612114
2nd Prize Rs.7000/- 39883
3rd Prize Rs.3500/-
22326 27287 42222 53920 57823
65347 88918 90243 91514 92829
4th Prize Rs.200/-
2163 3303 4161 5921 6802 7106 7253
7477 7895 8761
5th Prize Rs.100/-
0756 1001 1876 4911 5385 5692 5910
6607 8886 9140
6th Prize Rs.50/-
0134 1128 2616 4230 6206 7309 9169
0164 1211 2755 4288 6209 7335 9182
0197 1262 2775 4329 6333 7498 9193
0390 1339 2808 4355 6480 7683 9411
0463 1397 2823 4496 6526 7709 9439
0555 1433 2845 4656 6696 7773 9559
0561 1474 3057 4882 6703 7812 9564
0693 1482 3189 4980 6798 8013 9913
0707 1822 3485 5114 6963 8173 9927
0795 1850 3488 5392 6972 8316 9939
0816 2066 3586 5588 7020 8568
0878 2247 3628 5777 7082 8591
0971 2367 3806 5834 7193 8884
0999 2425 3813 5876 7240 8976
1074 2573 4021 6163 7259 9121

DAY - MANI SERIES Dr No:59
1st Prize Rs.50000/- 126403
2nd Prize Rs.7000/- 56352
3rd Prize Rs.3500/-
00588 04733 25117 27919 60640
60826 87332 92059 93741 93885
4th Prize Rs.200/-
0072 1012 1120 1174 1764 1794 3246
3738 4253 5176
5th Prize Rs.100/-
0364 1471 1781 3416 4017 6573 7776
7785 8428 9635
6th Prize Rs.50/-
0055 1704 3242 4596 5794 6727 8901
0370 1870 3659 4605 5945 6783 9443
0652 1886 3799 4719 5956 6800 9452
0787 1894 4012 4891 6054 6814 9523
1004 1941 4016 5002 6070 7011 9586
1161 2020 4233 5041 6193 7277 9603
1240 2293 4266 5277 6285 7378 9676
1303 2294 4269 5338 6355 7406 9729
1317 2303 4276 5400 6367 7504 9743
1333 2470 4293 5455 6410 7556 9785
1448 2571 4302 5485 6440 7637
1528 2681 4344 5539 6575 7857
1567 2727 4417 5554 6644 8186
1696 2739 4468 5657 6672 8468
1700 3008 4493 5718 6687 8474

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:18/08/23

DAY - KUMARAN SERIES Dr No:200
1st Prize Rs.50000/- 768913
2nd Prize Rs.7000/- 55326
3rd Prize Rs.3500/-
02139 02567 10300 41107 42200
55740 59794 89200 92416 92577
4th Prize Rs.200/-
1097 3608 4185 4595 4915 5380 5917
6086 8069 8082
5th Prize Rs.100/-
0800 2226 2326 2755 2760 5393 5701
5924 6847 8680
6th Prize Rs.50/-
0019 1575 3613 5246 6636 7776 9424
0074 1857 3616 5264 6680 7879 9500
0119 1990 3697 5309 6691 7975 9501
0347 2000 3716 5517 6772 8006 9527
0486 2052 3827 5899 6794 8157 9584
0514 2295 3907 6053 6801 8236 9589
0528 2639 4051 6098 6975 8472 9680
0673 2737 4275 6157 7005 8616 9798
0716 2827 4439 6164 7011 8623 9891
0748 2904 4467 6202 7364 8631 9963
0788 2944 4520 6211 7376 8683
0844 2955 4790 6336 7455 8952
1012 2965 4825 6477 7498 9076
1490 3009 5032 6582 7586 9356
1529 3324 5095 6594 7695 9406

DAY - VISHNU SERIES Dr No:200
1st Prize Rs.50000/- 748707
2nd Prize Rs.7000/- 64823
3rd Prize Rs.3500/-
07055 09674 22039 40503 63500
65944 71807 74124 75229 94233
4th Prize Rs.200/-
0426 1756 1958 2652 3957 4487 7051
8366 9521 9934
5th Prize Rs.100/-
1539 2710 4587 5015 6243 6403 7291
8557 8774 9301
6th Prize Rs.50/-
0431 2184 3689 4966 6095 7577 9153
0548 2255 4005 5151 6141 7666 9184
0628 2268 4065 5265 6201 7696 9189
0753 2352 4080 5325 6441 7728 9267
0764 2385 4114 5331 6719 7874 9279
0791 2830 4579 5333 6816 7894 9464
0884 2884 4622 5417 6871 7935 9474
0977 3005 4678 5475 6961 8253 9608
1136 3155 4732 5692 6966 8547 9680
1549 3170 4753 5725 7040 8819 9857
1778 3174 4785 5733 7126 8861
1896 3280 4795 5749 7144 8914
1988 3420 4825 5900 7234 8984
2009 3474 4850 5969 7465 9043
2092 3625 4933 5977 7557 9077

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:18/08/23

SWARNALAXMI SERIES Dr No:200
1st Prize Rs.50000/- 638833
2nd Prize Rs.7000/- 62604
3rd Prize Rs.3500/-
16547 27536 38141 49214 51235
51909 62305 73624 84714 95337
4th Prize Rs.200/-
0036 0639 3263 3383 4771 5116 6701
7143 7739 9522
5th Prize Rs.100/-
0359 3834 4116 4182 5404 5746 6047
6123 7984 9953
6th Prize Rs.50/-
0037 1482 2705 4648 5869 7385 9143
0056 1484 2805 4728 5925 7803 9149
0115 1537 3037 4743 5928 7932 9172
0260 1548 3145 5020 6273 7936 9212
0364 1601 3602 5226 6337 7963 9268
0420 1838 3717 5273 6494 7964 9396
0477 1850 3805 5321 6528 8160 9647
0720 1852 3867 5348 6551 8209 9652
0840 1974 3903 5440 6606 8402 9859
0891 2004 4122 5474 6663 8416 9879
1013 2092 4361 5578 6742 8491
1185 2230 4419 5630 6841 8567
1252 2502 4449 5718 6989 8643
1287 2675 4567 5823 7136 8713
1379 2684 4588 5865 7238 8989

DAY - LION SERIES Dr No:59
1st Prize Rs.50000/- 315900
2nd Prize Rs.7000/- 72999
3rd Prize Rs.3500/-
15266 26881 37419 48660 59399
61318 61833 72154 83452 94875
4th Prize Rs.200/-
1925 4134 4932 5714 5837 6000 6537
8441 8574 9890
5th Prize Rs.100/-
0085 2375 4906 6533 7769 8207 9255
9741 9876 9902
6th Prize Rs.50/-
0161 1659 3122 4215 6089 7408 8990
0370 1681 3171 4493 6263 7443 9083
0586 1950 3188 4581 6313 7523 9239
0615 1990 3209 4671 6340 7982 9300
0626 2150 3311 4711 6376 7986 9340
0684 2228 3397 4897 6622 8039 9405
0772 2239 3575 4921 6725 8100 9592
0868 2307 3604 4955 6855 8219 9607
0971 2424 3692 5048 6943 8325 9780
0986 2461 3731 5172 7048 8479 9784
1035 2518 3859 5255 7074 8591
1370 2532 3957 5590 7152 8641
1498 2561 4032 5600 7167 8823
1527 2569 4109 5748 7279 8913
1609 3032 4126 5797 7367 8948

# విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు 'కన్నప్ప'

మంచు విష్ణు తన డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప చిత్రాన్ని శుక్రవారం పూజాకార్యక్రమాలతో ప్రారంభించారు. చాలా రోజులుగా ఈసినిమా కథ పై పనిచేస్తున్న విష్ణు, ఇవాళ కన్నప్ప చిత్రాన్ని శ్రీకాళహస్తిలో పూజలతో ప్రారంభివంచారు.. త్వరలో షూటింగ్ ప్రారంభిస్తారు. అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్‌ఇండియా లెవల్‌లో ఈసినిమాను నిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నారు. విష్ణు తండ్రి నిర్మాత, నటుడు మోహన్‌బాబు ఈసినిమాను అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ



పతాకంపై నిర్మిస్తున్నారు. ముఖేష్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు.. కృతిసనాన్ సోదరి నుపుర్ సనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. అత్యంత భారీ బడ్జెట్‌తోఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. భక్తకన్నప్ప అతని భక్తి గొప్పతనాన్ని ఈ తరానికి కూడ తెలియజేస్తామని విష్ణు తెలిపారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.



న్యూమూవీ లుక్: 'స్కంద' చిత్రంలో రామ్‌పోతినేని, శ్రీలీల

# 'ఆదికేశవ' నవంబర్ 10న రిలీజ్

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో కలిసి ప్రేక్షకులు మెచ్చే చిత్రాలను అందిస్తోంది.. ఓ యాక్షన్ సినిమా కోసం పంజా వైష్ణవ్ తేజ్‌తో చేతులు కలిపారు.. యువ నటుడు వైష్ణవ్‌తేజ్ విభిన్న తరహా చిత్రాలతో తెలుగు చిత్రసీమలోతన స్థాయిని పెంచుకుంటూ పోతున్నారు.. ఇపుడు ఆదికేశవ అనే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నారు.. ఈచిత్రానికి శ్రీకాంత్ ఎస్‌రెడ్డి



రచన, దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమాతో మాస్ మూవీ ప్రియులను, యాక్షన్ ప్రియులను ఆకట్టుకోవాలని నూతన దర్శకుడు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్‌లో ఆమె అందం, పాత్రలోని చిలిపితనం ఆకట్టుకున్నాయి. మలయాళ నటుడు జోజు జార్జ్, అపర్ణా దాస్ నటిస్తున్నారు. ఈచిత్రం విడుదల తేదీని ఆగస్టు 18 నుంచి నవంబర్ 10కి వాయిదా వేసినట్టు యూనిట్ ప్రకటించింది.

# ఆర్జీవీచే 'సగిలేటి కథ' నుంచి సాంగ్

నవదీప్ సిస్పేస్ సమర్పణలో, రవి మహాదాస్యం, విషిక లక్ష్మణ్ జంటగా నటిస్తున్న చిత్రం సగిలేటి కథ,.. రాయలసీమ పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈచిత్రానికి రాజశేఖర్ సుద్మూన్ రచన, ఎడిటింగ్, సినిమాటోగ్రఫీ, దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు ఆర్జీవీ చేతులమీదుగా ఈచిత్రం నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. ఆర్జీవీ మాట్లాడుతూ, సగిలేటి కథ



సినిమాట్రైలర్ చూశాక నాకు చాలా ఎగ్జయిటింగ్‌గా అన్పించిందన్నారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలోప్రొడ్యూసర్స్ దేవీప్రసాద్ బలివాడ, దర్శకుడు రాజశేఖర్ సుద్మూన్, ప్రొడ్యూసర్స్ అశోక్, సిస్పేస్ ఫౌండర్ పవన్, హీరో రవి మహాదాస్యం, హీరోయిన్ విషికా లక్ష్మణ్ తదితరులు మాట్లాడారు.

# ఆదాశర్మ 'సి.డి' ఫస్ట్‌లుక్



హారర్ జానర్‌లోనూ వైవిధ్య సినిమాలైతే సూపర్ హిట్ సాధించాయి.. ఇపుడు అదే బాటలో సరికొత్తగా రాబోతోంది. సిడి క్రిమినల్ ఆర్ డెవిల్.. ఇప్పటి దాకా చూసిన హారర్ జానర్స్‌లో కెల్లా ఆడియెన్స్‌కు డిఫరెంట్ అనుభూతి కల్గించే స్టోరీతో ఈసినిమాను తెరకెక్కిస్తున్నారు.. ఆదా శర్మ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నారు. కృష్ణ అన్నం దర్శకత్వం వహిస్తున్నారు.. ఎస్ఎస్‌సిఎం ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కుతుండగా, గిరిధర్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరి స్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.


# 'గాండీవధారి అర్జున' సెన్సార్ కంప్లీట్



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ తాజాగా హీరోగా నటించిన యాక్షన్, ఎమోషనల్ థ్రిల్లర్ గాండీవధారి అర్జున. ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన టైటిల్ గూజ్ బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలను చూసి ప్రేక్షకులు ఆశ్చర్య పోయారు. సినిమాను ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 25న గ్రాండ్ రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తు న్నారు. ఈచిత్రం ఇపుడు సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. యుబైఏ సర్టిఫికెట్ అందుకుంది. వరుణ్‌తేజ్ సరసన సాక్షివైద్య హీరోయిన్‌గా నటిసోతనంది.. నాజర్, విమలారామన్ ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్రబ్యానర్‌పై బివిఎస్‌ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రం ఆగస్టు 25న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది.

# నిఖిల్ 'స్వయంభు' ఘనంగా ప్రారంభం

ప్రముఖ హీరో నిఖిల్ తన మైల్‌స్టోన్ 20వ సినిమా కోసం దర్శకుడు భరత్ కృష్ణమాచారితో జతకట్టారు. స్వయంభు టైటిల్‌తో ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెస్ స్టూడియోస్ పతాకంపై భువన్, శ్రీకర్ ఈచిత్రాన్ని నిర్మించనున్నారు. స్వయంభు టైటిల్ క్యూరియాసిటీని పెంచగా, పవిత్రమైన సెంగోల్‌న చూపించే టైటిల్ పోస్టర్ ప్రాజెక్టు గురించి మరింత తెలుసుకోవటానికి ఆసక్తి



కల్గించింది.. శ్రావణ శుక్రవారం సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా లాంచింగ్ ఈవెంట్‌ను నిర్వహించారు. దిల్‌రాజు కెమెరా స్విచ్చాన్ చేశారు. అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. రామజోగయ్యశాస్త్రి తొలిసన్నివేశానికి దర్శకత్వం వహించారు. చదలవాడ శ్రీనివాస్‌రావు స్క్రిప్టును అందించారు. నిర్మాత అభిషేక్ అగర్వాల్, సితార నాగవంశీ, దామోదర్ ప్రసాద్ పాల్గొన్నారు. నిఖిల్ యోధుడిగా గుర్రపుస్వారీ చేస్తూ డ్రాగన్‌పై బాణం వేస్తున్నట్టు కన్పించారు. ఈచిత్రంలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# ఒక్కడే నెం1 పోస్టర్, టీజర్ రిలీజ్

క్లాసిక్ సినీ క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ పారిశ్రామికవేత్త తల్లాడ వెంకన్న హీరోగా నటించిన చిత్రం ఒక్కడే1.. సునీత,, శృతిక, మధువని హీరోయిన్లుగా నటించారు. శ్రీపాద రామచంద్రరావు దర్శకత్వం వహించారు. తాజాగా హైదరాబాద్‌లో ప్రసాద్‌ల్యాబ్స్‌లో ఈచిత్రం పోస్టర్,



టీజర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మాజీ ఐపిఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ, తెలంగాణ ఎమ్మెల్సీ బి.దయానంద్ పాల్గొన్నారు. జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడూత, పాటలు వేటికవే బాగున్నాయని అన్నారు. తప్పకుండా ఈచిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బి.దయాకర్, హీరో వెంకన్న, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు ప్రసంగించారు.

# 'ఖుషి' నుంచి మరోసాంగ్

విజయ్ దేవరకొండ, సమంత హీరోహీరోయిన్లుగా నటిస్తున్నసినిమా ఖుషి.. ఈచిత్రాన్ని మైత్రీ మూవీమేకర్స్ నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. మనసుకు హత్తుకునే ప్రేమకథతో లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు శివ నిర్వాణ రూపొందించారు.. ఈచిత్రం సెప్టెంబర్



1న రిలీజ్ అయ్యేందుకు రెడీ అవుతోంది.. తాజాగా ఈచిత్రం నుంచి లవ్ పెయిన్ తెలిపేలా ఉండే సాంగ్‌ను విడుదల చేశారు. సంగీతం, సాహిత్యం ఎంతో అందంగా కలిసిపోయిన ఈ పాట వినగానే మ్యూజిక్ లవర్స్‌ను ఫేవరేట్ సాంగ్‌గా మారిపోవటం ఖాయం అంటున్నారు.

# సుహాస్ 'కేబుల్‌రెడ్డి' స్టార్ట్



హీరో సుహాస్, అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ కోసం నూతన దర్శకుడు శ్రీధర్‌రెడ్డితో చేతులు కలిపారు. ఫ్యాన్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలు వల్లు, ఫణి ఆచార్య నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి కేబుల్‌రెడ్డి అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు.షాలిని కొండేపూడి హీరోయిన్‌గా నటిస్తోం ది. ఈచిత్రాన్ని శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. శ్రీధర్‌రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు శైలేష్ కొలను క్లాప్ ఇచ్చారు. సుహాస్ మాట్లాడుతూ, దర్శకుడు శ్రీధర్ మంచి స్నేహితుడు అన్నారు. తనకి ఇదే తొలిచిత్రమనానరు. రెండు రోజుల్లో షూటింగ్ స్టార్ట్ అవుతుంద న్నారు. కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, షాలిని కొండేపూడి, బాలు వల్లు తదితరులు మాట్లాడారు.

# 'ఏందిరా ఈ పంచాయతీ' ఫస్ట్‌లుక్



డిఫరెంట్‌గా టైటిల్, ఇదే ఈతరం ప్రేక్షక లోకం మెచ్చే సినిమా స్టార్ హీరో హీరోయిన్స్ సంగతి పక్కన బెట్టి రియాలిటీకి దగ్గరంగా ఉండే ఈసినిమాలకే ఓటేస్తు న్నారు ఆడియెన్స్.. ఈ సినిమాను ప్రభాత్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రదీప్ కుమార్ ఎం. నిర్మిస్తు న్నారు. గంగాధర టి. దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. భరత్, విషికా లక్ష్మణ్‌లు ఈచిత్రంతో హీరో హీరోయిన్లుగా ఎంట్రీ ఇస్తున్నారు. రీసెంట్‌గా ఈచిత్రం నుంచి విడుదల చేసిన టైటిల్ లోగో ఆకట్టుకుంటోంది. పూర్తి పల్లెటూరి వాతావరణం నేపథ్యంలో రాబోతున్న ఈసినిమా ప్రేక్షకులకు ఒక మంచి ఫీల్ తెప్పిస్తుందని తెలుస్తోంది.

# పవర్‌ఫుల్ టైటిల్ 'ఓటు' పస్ట్‌లుక్

హృతిక్ శౌర్య హీరోగా ప్లిక్ నైన్ స్టూడియోస్ ప్రొడక్షన్ నెం1గా రవి దర్శకత్వం లో రూపొందు తున్న చిత్రానికి ఓటు అనే పవర్‌ఫుల్ టైటిల్ ఖరారు చేశారు.. ఫస్ట్‌లుక్ చాలా ఆసక్తికరం గా ఉంది.. పేపర్ కట్స్ బ్యాక్‌డ్రాప్‌లో హీరో హృ తిక్ శౌర్య సీరియస్‌గా ఆలోచిస్తూ ఇంటెన్స్‌లుక్‌లో కన్పించారు. ఈచిత్రంతో హృతిక్ శౌర్య హీరోగా పరిచయం అవుతున్నారు. ఫస్ట్ లుక్‌లో ప్రామిసింగ్‌గా కన్పించారు. హీరోయిన్‌గా తన్వినేగి నటిస్తున్నారు. సినిమా షూటింగ్ పూర్తయింది.. ఇపుడు ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేస్తున్నారు. ఫస్ట్‌లుక్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది.



# మహిళల ఉమ్మడి శక్తి 'రసోయి'



మా ఆయన కిరాణా దుకాణంలో పని చేస్తాడు. నాకేమో వంట తప్ప మరో ప్రపంచం తెలీదు. ముగ్గురు పిల్లలు..పోషణే కష్టం. ఇక చదువులేం చదివిస్తామన్న బెంగ ఉండేది. ఇప్పుడు నా పిల్లలు కాన్వెంట్‌లో చదువుతున్నారు' అని ఆనందంగా చెబుతోంది. రూపాయి కావాలన్నా మా ఆయన ముందు నిల్చోవాల్సిందే. నాకంటూ ఓ గుర్తింపే ఎరుగను. ఎప్పుడైనా బయటికి వెళ్లినా కొందరు ఏం మాట్లాడుతున్నారో అర్థం కాక ముడుచుకుపోయేదాన్ని. అలాంటి నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. ఎవరి ఆధారమూ లేకపోయినా బతకగలనన్న ధైర్యం వచ్చింది. కొంత ఇంగ్లీష్ కూడా నేర్చుకున్నా'నంటోంది దేవి.

వీళ్లిద్దరే కాదు.. బిహార్‌లో గడపదాటి కాలు బయటపెట్టని ఎంతోమంది గృహిణులు సంపాదిస్తున్నారు. ఉమ్మడిగా చేరి వాళ్ల కాళ్లమీద వాళ్ల నిలబడటమే కాదు. రూ.55 కోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించారు. వాళ్ల కథేంటో తెలుసుకుందాం.

**ది దికి రసోయి...**

2018లో పైలట్ ప్రాజెక్టు కింద బిహార్‌లోని వైశాలీ జిల్లాలో ప్రారంభమైంది. గ్రామీణ ప్రాంత మహిళల అభివృద్ధి కోసమని అక్కడి ప్రభుత్వం 'జీవిక' అనే కార్యక్రమం ద్వారా దీన్ని ఆరంభించింది. కేరళలోని 'కుడుంబశ్రీ కేఫ్' దీనికి ఆదర్శం. ఇదో విమెన్ నెట్‌వర్క్. చిన్న రెస్టారెంట్లు, హోటళ్ల మహిళలే నిర్వహించుకుంటూ ఉపాధి పొందుతున్నారు. వీళ్లను అనుసరించే బిహార్‌లో 'దీదీ కి రసోయి' ప్రారంభమైంది. ప్రపంచ బ్యాంకూ దీనికి సాయమందించింది. ఆసక్తి ఉన్న మహిళలను జీవిక బృందం ఎంపిక చేస్తుంది. వారికి శుభ్రత నుంచి కస్టమర్ సర్వీస్, వంట గది నిర్వహణ, కస్టమర్లతో ప్రవర్తించే తీరు మొదలైన వివిధ అంశాల్లో శిక్షణనిస్తారు. ఆపై పెట్టుబడి దగ్గర్నుంచి, ఎక్కడ ప్రారంభిస్తే లాభాలొస్తాయనేదీ ఆ బృందమే పరిశీలిస్తుంది. సరకులు, కావల్సిన సామగ్రి సహా అందిస్తాయి. అంతేకాదు. ఆరోగ్యం సహా వివిధ ప్రభుత్వ విభాగాలు వీరికి అండగా ఉంటాయి. వీళ్ల చేయాల్సిందల్లా ఆరోగ్యకరమైన ఆహారాన్ని వండి, అందివ్వడం. మొదట ప్రభుత్వ ఆసుపత్రుల్లో మొదలైన ఈ గృహిణుల సేవలు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. ఎస్‌బిఐ, ఆర్‌బిఐ ఆఫీసులు, రెసిడెన్షియల్ స్కూళ్లకు విస్తరించాయి. రాష్ట్రవ్యాప్తంగా 97 కిచెన్లు ఏర్పాటు అయ్యాయి. నిర్వహణ అంతా మహిళలదే. హెడ్ కుక్, కౌంటర్ స్టాఫ్. ఇలా హోదాలూ ఉంటాయి. విధులను బట్టి ఒక్కొక్కరికీ నెలకు రూ.8వేల నుంచి 10వేల వరకూ జీతాలొస్తున్నాయి. పోషకాలతో కూడిన ఆహారమే వీళ్ల మెనూలో దొరుకుతుంది. ఏ రోజుకారోజు మహిళలే నిర్ణయించుకొని వంటకాలు సిద్ధం చేస్తారు. ఆసుపత్రుల్లో ఆరోగ్యకరమైన ఆహారం అందివ్వడంతోపాటు మహిళలకు ఉపాధి కల్పించినట్లు అవుతుందన్న ప్రభుత్వ ఆలోచన రెండు వేల మందికి ఉపాధి కల్పిస్తోంది. వీధి కన్నురుగని గృహిణులను తమ కాళ్లమీద తాము నిలబడేలా చేస్తోంది. ఏర్పాటు చేసిన ప్రతిచోటా లాభాల బాట పట్టడమే కాదు. ఆన్‌లైన్ సేవలూ అందిస్తున్నారు. ప్రస్తుతం దీదీ కా రసోయి రూ.55 కోట్ల టర్నోవర్‌నీ అందుకుంటోంది. అందుకే ఇతర ప్రాంతాకీ విస్తరించే ఆలోచనలో ఉంది బిహార్ ప్రభుత్వం. మహిళల ఉమ్మడి శక్తికి ఈ రసోయీ చిహ్నంలా ఉంది కదూ ? ❑

# వెనిగర్‌తో శుభ్రం చేయండి..



నేల, వంటగట్టు, స్నానాలగది.. ఇలా ఒక్కోదాన్నీ శుభ్రం చేయడానికి ఒక్కో లిక్విడ్ వాడుతుంటాం. వాటల్లోని రసాయనాలతో ప్రమాదం కదా.. బదులుగా వైట్ వెనిగర్ ప్రయత్నించి చూడండి.

- ఒక వంతు నీళ్లకు, రెండు వంతుల వెనిగర్ కలిపి, స్ప్రే బాటిల్‌లో పోయండి. దాంతో అద్దాలు, కిటికీలను తుడిస్తే దుమ్ము, మరకలు పోవడమే కాదు..మెరుస్తాయి కూడా!
- వంటగట్టు పదే పదే తుడుస్తుంటాం. శుభ్రంగా కనిపించడానికే కాదు.. బ్యాక్టీరియా వగైరా చేరతాయన్న భయమూ దానికి కారణమే. అరగ్లాసు చొప్పున వెనిగర్, నీళ్ల తీసుకుని, దానికి కొన్ని చుక్కల లిక్విడ్ సోప్ కలిపి తుడవండి. మొండి మరకలు పోతాయి. ఇంకా దుర్వాసనలూ, కీటకాల బెడదా ఉండదు.
- రెండు టేబుల్ స్పూన్ల వెనిగర్‌కి చెంచా ఉప్పు కలిపి వాటర్ ట్యాప్‌లకు పట్టించి, రాత్రంతా వదిలేయాలి. ఉదయాన్నే నీటితో కడిగేస్తే సరి. నీటి మరకలు, వాటిపై పేరుకున్న తుప్పు వంటివన్నీ పోతాయి.
- స్నానాలగది గోడంతా సబ్బు మరకలతో నిండి, త్వరగా వదలవు. వైట్ వెనిగర్‌కు బేకింగ్ సోడా కలిపి, స్పాంజ్‌తో రుద్దండి. కొద్ది సేపయ్యాక రుద్ది కడిగితే మరకలు మాయం.
- టాయ్‌లెట్ కద్దిరోజులకే రంగు మారడం గమనిస్తుంటాం కదా! దాని మీ వెనిగర్‌ని నేరుగా పోసి 2,3, గంటల వదిలేయండి. తర్వాత నీటితో రుద్ది కడిగేస్తే సరి. అయితే వెనిగర్ గాఢత పోవడానికి మాత్రం కొంత సమయం పడుతుంది. త్వరగా వదలాలంటే ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్‌ని చల్లడం మేలు.
- గచ్చు తుడిచాక నేలమీద ఎండిన నీటి మరకలు కనిపిస్తుంటాయి. అరబకెట్ నీళ్లకి పావుకప్పు వెనిగర్ కలిపి తుడిచి చూడండి. ❑

# అందమైన కుచ్చుల బ్లౌజ్..



ట్రెండింగ్ దుస్తుల్ని ఎంచుకోవడంలో తగ్గేదే లేదంటున్నారు మగువలు. వారి అభిరుచులకు తగ్గట్టుగానే ఎప్పటికప్పుడు కొత్త డిజైన్లు మార్కెట్లోకి వస్తున్నాయి. నిన్నమొన్నటి వరకు బ్లవుజుల్లో డీప్‌నెస్, బోట్‌నెస్‌ల హవా నడిచింది. కానీ ప్రస్తుతం ఈ తీరు మారింది. మగువల మెడల్లో నగలకు చోటులేకుండా రకరకాల డిజైనర్ నెక్‌లు ఆ స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. ఈ హెవీ హై నెక్‌లను వేసుకుని తారలూ మురిసిపోతున్నారు. ఇంకెందుకు ఆలస్యం మీరు ప్రయత్నించేయండి మరి.













## చెలి చిట్కా

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో కండ్లకలక-2



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

రకాలు....వ్యాధి తీవ్రతను బట్టి

**మైల్డ్ కంజెక్టివైటిస్ :** వ్యాధి లక్షణాలు మైల్డ్‌గా ఉండి దానంతట అదే 3-4 రోజుల్లో తగ్గిపోతోంది.

**సివియర్ కంజెక్టివైటిస్ :** వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లల్లో ఇన్ఫెక్షన్స్ వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుంది.

**రికరెంట్ కంజెక్టివైటిస్ :** స్టీవెన్స్ జాన్సన్ సిండ్రోమ్, ఎలర్జీల వల్ల కొందరిలో తరుచుగా లేదా ప్రతి సంవత్సరం కండ్ల కలక వస్తుంది.

4. అక్యూట్ కంజెక్టివైటిస్ : వ్యాధి లక్షణాలు 1-2 వారాలకి తగ్గిపోతుంది. 5. క్రానిక్ కంజెక్టివైటిస్ : వ్యాధి లక్షణాలు తగ్గడానికి 4-5 వారాలు పడుతుంది.

**వ్యాధి లక్షణాలు :** దురదలు, ఇరిటేషన్ కనురెప్పల వాపు, కళ్ళు ఎర్రబడడం, నీళ్ళు కారడం, కళ్ళ మంటలు, వెలుతుర్ని చూసిన నొప్పి, కండ్లు పొడిబారినట్లు, ఇసుక పోసినట్లుండి, తాకినా బాధగా ఉంటుంది. కళ్ల నుండి పచ్చటి/ చిక్కటి స్రావాలు కారడం, పసుపు పచ్చని లేదా నీళ్ళ వంటి స్రావాల వల్ల కనురెప్పలు ఉదయాన అంటుకొని పోతాయి. కనురెప్పలపై పక్కులు కట్టడం, జ్వరం, చూపు మసకగా ఉండడం, చెవి, ముక్కు గొంతు ఇన్ఫెక్షన్స్, దగ్గు, జలుబు వంటి లక్షణాలుంటాయి.

**వ్యాధి నిర్ధారణ :** కన్ను వ్యాధి లక్షణాల్ని బట్టి వ్యాధిని నిర్ధారించ వచ్చు.

కాంప్లికేషన్స్ : కార్నియా అల్సర్, కంటిపై మచ్చలు, తరుచు ఇన్ఫెక్షన్‌స రావడం, కనుర్బ్బెల వాపు, కన్నీటి గ్రంథులు బ్లాక్ కావడం వంటి కాంప్లికేషన్స్ వస్తాయి.

**జాగ్రత్తలు :** చికిత్స : ఏ కారణం వల్ల, ఏ రకం కండ్లకలక వచ్చిందో గమనించాలి. 5% మందిలో ఎటువంటి కారణం కన్పించదు. అంటువ్యాధులు (మజిల్స్, చికెన్‌పాక్స్) ప్రబలినపుడు వ్యాధి వ్యాపించకుండా చూడాలి. ఇంట్లో, స్కూల్‌లో ఎవరికైనా కండ్లకలక ఉంటే సపరేట్‌గా ఉంచాలి. తాకినా, దగ్గినా, తుమ్మినా, స్రావాల వల్ల రోగి వస్తువుల వాడినా వ్యాపిస్తుంది. కాబట్టి రోగికి క్లోజ్‌గా ఉండరాదు. రోగి వస్తువుల్ని సపరేట్‌గా ఉంచాలి. మురికి చేతులతో కళ్ళు నూసుల్ని తీయరాదు. గోరు వెచ్చని శుభ్రమైన క్లాత్ లేదా దూదితో తడిపి క్లీన్ చేయాలి. కంటిని శుభ్రమైన నీటితో కడగాలి. చల్లని క్లాత్ అప్లై చేయడం వల్ల వాపు, నొప్పి తగ్గుతుంది. దురదలున్నప్పుడు కళ్ళు రుద్దుకూడదు. గర్భిణీల్లో గనేరియా, క్లామిడియా వంటి సుఖ వ్యాధులు లేకుండా ఆంటినేటల్ చెకప్‌లో చూసుకోవాలి. ఆంటి హిస్టమిన్ ఐ డ్రాప్స్ ఎలర్జిక్ కంజెఇక్టవైటిస్‌కి, ఆంటి బయాటిక్ ఐ డ్రాప్స్ ఇన్ఫెక్టివ్ కంజెఇక్టవైటిస్‌కి వాడాలి. ఇవేగాక నోటి ద్వారా మందులు, డ్రాప్స్, ఆంటి ఎలర్జిటిక్ మందుల్ని వాడాలి. గోరు వెచ్చని నీటితో స్రావాల్ని, కంటిని క్లీన్ చేసి కాపడం పెట్టాలి. చేతుల పరిశుభ్రత పాటించాలి.

**హోమియో చికిత్స :** ఎకోనైట్ 6-30 కండ్లలో ఇసుకపోసి నట్లు బాధ, వాపు, కళ్ళు, ఎర్రబడి వెలు తుర్ని చూడ లేకపోవ డం, చంటి పిల్లల్లో వచ్చే కండ్లకల కకి మంచి మందు. **బ్లెడోనా : 3- 30 :** కండ్లు ఎర్ర బడి నీళ్ల కారడం, కండ్లు ఆర్చు కొని పోయిన ట్లుండి వెలు తుర్ని చూడ లేకపోవ డం ఉన్నప్పుడు ఆక్యుసెటే కంజెఇక్టవైటిస్‌కి మంచి మందు.

**యుఫ్రేషియా 3-30 :** కనురెప్పలు వాచి ఎర్రబడి ఒరుపు కల్గించే నీళ్లవంటి స్రావం, ముక్కు గొంతు ఇన్ఫెక్షన్స్, పొంగు, చికెన్ పాక్స్ వ్యాధులున్నప్పుడు ప్రివెంటివ్‌గా వాడుకోదగ్గ మందు.

**మెర్క్‌సాల్ 30:** పసుపు పచ్చని స్రావంతో కళ్ళు అంటుకొని పోవడం, రాత్రిళ్ళు బాధ ఎక్కువ. కనురెప్పలు దళసరెక్కడం, వంటి బాక్టీరియల్ కంజెక్టివైటిస్‌కిది మంచి మందు.



**సల్ఫర్30:** రికరెంట్, క్రానిక్ కంజెక్టివైటిస్‌వల్ల కళ్ళ మంటలు ఎర్రబడి నీళ్ల కారడం, తలనొప్పి ఉన్నప్పుడు వాడుకోవచ్చు. ఇనేగాక రూస్టాక్స్, గ్రాఫైటిస్, నేట్రం మూర్, అర్జెంటిమ్ నైట్రికమ్, ఎపిస్, ఫాస్ఫరస్, పల్సటిల్లా మందుల్ని లక్షణాల్ని బట్టి వాడుకోవచ్చు. ❑

# హెర్బల్ బ్లీచ్ ఇంట్లోనే ఇలా..



ఫేషియల్ బ్లీచ్ అనగానే అందరి చూపూ బ్యూటీ పార్లర్ల వైపే ఉంటుంది. కానీ, కాస్త ఓపిక వహిస్తే ఇంట్లోనే సులభంగా బ్లీచ్ తయారు చేసుకోవచ్చు. ఇదేదో బాగుందే! ఎలా సాధ్యం అనుకుంటున్నారా? అదెలాగో తెలుసుకోవాలంటే ఇది చదవాల్సిందే మరి !

కావాల్సినవి : పుల్లటి పెరుగు-పావుకప్పు, పసుపు-పావు టీస్పూన్, చందనం పొడర్-పావు టీస్పూన్, నిమ్మరసపం - ఒక స్పూన్, తేనె-2 టీస్పూన్లు, నిమ్మతొక్కల పొడి-పావు టీస్పూన్, నారింజ తొక్కల పొడి-పావు టీస్పూన్,

**బ్లీచ్ వేసుకునే విధానం :** పైన చెప్పినవన్నీ ఒక గిన్నెలో వేసి బాగా కలపాలి. ముఖాన్ని శుభ్రపరుచుకుని తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖానికి పూతలా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాల తర్వాత మర్దన చేస్తూ శుభ్రపరచుకోవాలి. దీన్ని వారానికి ఒకసారి వేసుకోవచ్చు. సున్నిత చర్మ తత్వం ఉన్నవారు దీనిని వాడే విషయంలో ఓసారి వ్యక్తిగత సౌందర్య నిపుణులను సంప్రదించడం మంచిది. ❑

# దత్తాత్రేయుడు

దాత్తత్రేయుడిని మాయాయుక్తావ ధూత అని, విశ్వంభరావధూత అని కూడా అంటారు. ఒక్కొక్క లీల అలా వారికి ఒక్కొక్క పేరును తెచ్చిపెట్టింది. కౌపీనధారి, యువకుడు, ద్విబాహువు, దండ భిక్షాపాత్రధారియై ఆయన ఒక రోజు భిక్ష కోసం శీలుడు అనే బ్రాహ్మణుని ఇంటిలోకి ఒక కుక్కతోపాటి ప్రవేశించాడు. శీలుడు శ్రాద్ధ కర్మలను జరిపిస్తున్నాడు. ఆ మధ్యాహ్నవేళ, ఈ భిక్షువు సరాసరి వెళ్లి పీటమీద కూర్చొన్నాడు. ప్రక్కనే నల్లని కుక్క నిల్చొంది శీలుడు, ఇతరులు ఆశ్చర్యచకితులయ్యారు. శీలుడు తిరస్కార భావంతో కొన్ని ప్రశ్నలేశాడు. భిక్షుమిచ్చిన సమాధానాలు ఆతని కళ్ళు తెరిపించాయి. శీలుడు ఆయన శరణువేడి, నెయ్యి తెనె పూలతో పూజించాడు. ఆయనకు శ్రాద్ధాన్నమిచ్చి, తాంబూల ఆరతులిచ్చాడు. దీన్నంతా చూసిశ్రాద్ధభోక్తలు శీలునిపై ఆగ్రహించి వెళ్లిపోయారు పట్టణములోకి పోయి బ్రాహ్మణులనంతా ప్రోగు చేసి విషయాన్ని చెప్పారు. అందరూ శీలుని ఇంటికివచ్చి దత్తాత్రేయుని నిలదీశారు. బ్రహ్మకర్మను భ్రష్టంచేస్తారా? అన్నారు. భిక్షురూపంలో వున్న దత్తుడు వారితో బ్రహ్మ కర్మ అంటే నాకు తెలీదు. ఆత్మ ఒక్కటే తెలుసు అన్నాడు. వారు 'ఓంకారమే బ్రహ్మము. నిత్యనైమిత్తికమని కర్మలు ద్వివిధము. నీవు భ్రష్టుడవు గనుక వేదాలు వినరాదు, అన్నారు. అప్పుడు భిక్షువు, కుక్కవంటి సగుణమైన నిత్యనైమిత్తిక కర్మలకు అనర్హుడనే, కారణం నేను మాయా రహితుడను. అయినా కుక్కకు అవన్నీ తెలుసు అంటూ తన కుక్కవైపు చూశాడు. ఆ కుక్క వేదాలు, శాస్త్రాలు వల్లించింది, అందరూ ఆ భిక్షు శరణుపొందారు. శీలుడికి ఉపదేశించి ఆ భిక్షువు వెళ్లిపోగా అందరు ఆయన్ను అనుసరించారు.కర్మలను గూర్చి వివరించే శాస్త్రాలకన్నా ఆత్మజ్ఞానం మిన్న అని దత్తాత్రేయుల వారు సూచించారు. వేదాలు వరమాత్మచుట్టూ తిరిగే కుక్కలు. మనం కోరాల్సింది పరమాత్మను (ఆత్మను)గానీ కుక్కల్నికాదు. ఆత్మజ్ఞానమే శాస్త్రం జ్ఞానము కన్నా ముఖ్యం. ఆధారం 'శ్రీగురుగీత' ఆచార్య ఎక్కిరాల భరద్వాజ శ్రాద్ధకర్మలను చేస్తూ కాలాన్ని గడపటం కన్నా ఆత్మజ్ఞానం కొరకు శ్రమించటం శ్రేష్టం అను సూచన కూడా ఉంది ఇందులో.

**- రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

# మైగ్రెయిన్‌ను తగ్గించే చిట్కాలు..

చాలామంది మహిళల్లో భరించలేని మైగ్రెయిన్ నొప్పి వస్తూ ఉంటుంది. పోషక విలువలున్న ఆహారం తీసుకోకపోవడంతో కూడా ఈ సమస్య ఎక్కువయ్యే అవకాశం ఉందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మైగ్రెయిన్‌ను నియంత్రించడానికి కొన్ని ఆహార పదార్థాలను సూచిస్తున్నారు.

**ఆకుకూరలు :** ఆకు కూరలు, ఆకుపచ్చ కూరగాయలు శరీరానికి కావాల్సిన పోషకాలు అందిస్తాయి. వీటిలోని మెగ్నీషియం, విటమిన్ బి మైగ్రెయిన్‌ను తగ్గిస్తాయి. పచ్చగా ఉన్న కూరగాయలు తినడం వల్ల మహిళల్లో ఈస్ట్రోజెన్ స్థాయిలు మెరుగుపడి తలనొప్పి దూరం అవుతుంది.

**అరటి పండ్లు :** ఈ సమస్యను తగ్గించటంలో అరటిపండు చక్కగా ఉపయోగపడుతుంది. దీనిలో 74 శాతం నీరు, ప్రొటీన్లు, విటమిన్‌లు ఉంటాయి. తలనొప్పి అనిపించినప్పుడు అరటిపండు తింటే కొంచెం ఉపశమనం ఉంటుంది.

**చాక్లెట్స్ :** కొందరు మాములుగానే చాక్లెట్స్ తింటుంటారు. కానీ వాటి కన్నా డార్క్ చాక్లెట్ తినడంవల్ల ఒత్తిడి తగ్గుతుంది. దీంతో మైడ్రెయిన్ నొప్పికి ఉపశమనం దొరుకుతుంది.



**నీరు తాగటం :** డీహైడ్రేషన్ కారణంగా మైగ్రెయిన్ కనిపిస్తుంటుంది. తగినంత నీరు తీసుకుంటే ఉపశమనం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

**పుట్టగొడుగులు :** మైగ్రెయిన్ని ఎదుర్కొనడంలో పుట్టగొడుగులు ఉపయోగ పడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. పుట్టగొడుగు, గుడ్లు, నట్స్ వంటి ఆహార పదార్థాలతో రిబోఫ్లావిన్ అధికంగా ఉంటుంది. ఇది తలనొప్పిని తగ్గించడంలో సాయపడుతుంది. ❑



# తొలి సారి బిజినెస్ క్లాస్.. మంచి ఫీలింగ్

## టీమిండియా బ్యాటర్ రింకూసింగ్

**డబ్లిన్ :** ఐర్లాండ్‌పర్యటనలో భాగంగా భారత క్రికెట్‌జట్టు టి20 సిరీస్‌కు సిద్ధం అయింది. సీనియర్లు అందరికీ రెస్ట్ ఇచ్చిన యాజమాన్యం ఐపిఎల్‌లో సత్తాచాటిన రింకూసింగ్, జితేశ్‌శర్మ వంటివారికి తొలిసారి ఛాన్స్ ఇచ్చింది. ఐపిఎల్ చివరి ఓవర్‌లో ఐదు సిక్స్‌లు కొట్టి తన జట్టు కెకెఆర్‌ను గెలిపించిన రింకూసింగ్ ఈసిరీస్‌తో టీమిఇండియా తరపున అరంగేట్రం చేస్తున్నాడు. జట్టుకు ఎంపికైన రింకూసింగ్; జితేశ్‌శర్మలు తొలిసారి బిజినెస్ క్లాస్‌లోప్రయాణించారు. రింకూసింగ్ తన మొదటి బిజినెస్ క్లాస్ విమానప్రయాణాన్ని తాను టీమిండియాకు ఎంపికైనపుడు అనుభవించిన మొదటి విమానప్రయాణం ఫీల్‌ను వెల్లడించాడు. ఈమేరకు బిసిసిఐ ఇందుకు సంబంధించిన విడియోను పోస్టుచేసింది. చాలాసంతోషంగా ఉద్దని, నా డ్రీమ్ నెరవేరిందని, నాపేరుతో ఉన్న 35వ నంబరు టీమిండియా జెర్సీ చూసి ఎంతో భావోద్వేగానికి లోనయ్యానని ఈరోజుకోసమే కష్టపడ్డానని ఇది ఎంతో ఎమోషనల్ ఫీలింగ్ అన్నాడు. జితేశ్‌శర్మ మాట్లాడుతూ భారత క్రికెట్‌జట్టుతోకలిసి విదేశాల్లో పర్యటించడం గొప్ప అనుభవమని జట్టుతరపున ప్రాతినిధ్యం వహించడం అనేది మంచి అవకాశమని అంతేకాకుండా బాధ్యతకూడా అని మన సత్తాకు తగిన ఛాన్స్‌అని అన్నాడు. తొలిసారిగా బుమ్రా రీఎంట్రీతోపాటు జట్టుకు కెప్టెన్సీ వహిస్తున్నాడు. అలాగే ఇపుడు రింకూసింగ్, జితేశ్‌శర్మలపైనా మంచి ఆసక్తి రేకెత్తుతోంది. అందరి దృష్టి ఈ యూత్‌క్రికెటర్లపైనే ఇపుడు పడింది.

# ఈసారి ప్రపంచకప్ మాదే!

## దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడా



**జోహన్స్‌బర్గ్:** ప్రపంచకప్‌ల టోర్నీలో 1992 నుంచి పోటీపడుతున్న దక్షిణాఫ్రికా ఇంతవరకూ ఒక్క వన్డేట్రోఫీకూడా గెలిచిందిలేదు. కచ్చితంగా గెలిచే మ్యాచ్‌లలో విజయం అంచులదాకా వెళ్లి బోల్తాపడటం చోకర్స్ అనే నామధేయం తమకు సరిగ్గా సరిపోతుందని మళ్లీమళ్లీ నిరూపించుకోవడం ఆజట్టుకు అలవాటయింది. అయితే ఈసారి ఆ బ్యాడ్‌నేమ్ చెరిపేసుకుంటామని అంటున్నాడు. ప్రొటీస్ స్పీడ్‌స్టర్ కగిసో రబాడా ప్రపంచకప్ ట్రోఫీ గెలవడమే లక్ష్యంగా భారత్‌లో బరిలోకి దిగుతామన్నాడు. ఇప్పటివరకూ జరగనిది ఇపుడు చేసి చూపిస్తామని ధీమా ప్రకటించాడు. ప్రొటీస్ పేస్‌దళానికి నాయకత్వం వహిస్తున్న 28 ఏళ్ల రబాడా ఈమేరకు మాట్లాడుతూ దక్షిణాఫ్రికాక్రికెట్ గురించి బయటనడుస్తున్న డ్రామా చర్చలగురించి మేం అస్సలు పట్టించుకోమన్నాడు.
ప్రపంచకప్ టోర్నీల్లోఆడుతూ ఒక్కసారి కూడా టైటిల్ గెలవకపోతే ఎలా ఉంటుందో తెలుసన్నాడు. 2019 ప్రపంచకప్‌లో మాంచెస్టర్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై పది పరుగుల తేడాతో గెలిచి విజయంతో టోర్నీని ముగించింది. అయితే ఈసారైనా కప్ గెలుస్తారంటూ ఎన్నో ఆశలు పెట్టుకున్న అభిమానులకు మాత్రం ఫాఫ్ డుప్లెసిస్‌బృందం నిరాశనే మిగిల్చింది. భారత్ వేదికగా అక్టోబరు ఐదునుంచి వన్డే వరల్డ్‌కప్ ఈవెంట్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈసందర్భంగానేరబడా మాట్లాడుతూ ఒక్కసారి జట్టునుప్రకటిస్తే ఆ తర్వాత ఏంజరుగుతుందో మీరకేచూస్తారు అంటూ ఆత్మవిశ్వాసంతో ఉన్నాడు. ఇప్పటి వరకూ నాలుగుసార్లు వరల్డ్‌కప్ సెమీస్‌వరకూ చేరిన దక్షిణాఫ్రికా ఒక్కసారికూడా ఫైనల్‌కు వెళ్లలేదు.


# 15యేళ్ల కెరీర్ రికార్డుతో రన్‌మెషిన్ కోహ్లీ



**న్యూఢిల్లీ:** 15 యేళ్లక్రితం సరిగ్గా ఇదేరోజు ప్రపంచక్రికెట్‌లో ఒక సంచలనం నమోదయింది. 2008లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో రాణించాడు.మంచి ఫామ్‌లో ఉన్న ఆతడు మళ్లీ వెనక్కి తిరిగిచూడలేదు. ఇన్నేళ్లుగా ప్రపంచక్రికెట్‌ను ఏలుతూనే ఉన్నాడు. శ్రీలంకపై అరంగేట్రంచేసిన విరాట్ కోహ్లీ తన మొదటి మ్యాచ్‌లో అంతగా రాణించలేదు. 12 పరుగులే చేసి పెవిలియన్‌చేరాడు. ఆటతీరు గమనించిన అందరూ కోహ్లీకి మంచిఫ్యూచర్ ఉందన్నారు. దీనితోనే క్రికెట్‌చరిత్రలోనే బెస్ట్ ఆటగాడిగా కొనసాగుతున్నాడు. తన కెరీర్‌లో ఎన్నో మైలురాళ్లు అధిగమించాడు. ఎవ్వరూ అందుకోలేని ఘనత సాధించాడు. తొలిమ్యాచ్‌లో రాణించని కోహ్లీ రెండో అంతర్జాతీయ మ్యాచ్‌లో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టీమ్‌మొత్తం 143 పరుగులు ఛేజింగ్‌చేస్తుంటే 37 పరుగులుచేసాడు. బ్యాటింగ్‌చేయడం కష్టంగా ఉన్న పిచ్‌పై మిగిలిన బ్యాటర్లు తేలిపోయినా కోహ్లీమాత్రం చాలా పట్టుదలగా ఉన్నాడు. ఇటీవలే అంతర్జాతీయ కెరీర్‌లో 500వ మ్యాచ్ ఆడిన కోహ్లీ ఇప్పటికీ తన సత్తా తగ్గలేదని చూపించాడు. వెస్టిండీస్‌తో జరిగిన టెస్టుమ్యాచ్‌లో అద్భుత శతకం సాధించాడు. తద్వారా 500వ అంతర్జాతీయ మ్యాచ్‌లో సెంచరీబాదిన ఏకైక ప్లేయర్‌గా రికార్డు సాధించాడు. ఈనేపథ్యంలోకోహ్లీ అంతర్జాతీయ అరంగేట్రాన్ని ఫ్యాన్స్ సెలబ్రేట్‌చేసుకుంటున్నారు. కోహ్లీ కెరీర్ ఆరంభరోజులకు సంబంధించిన విడియోలు సోషల్‌మీడియాలో పంచుకుంటున్నారు. కోహ్లీకి ప్రత్యేక ఫ్యాన్‌బేస్ సాధించిన పెట్టిన ఇన్నింగ్స్ విడియోలు కూడా షేర్‌చేస్తున్నారు.

# ఒక్కపరుగుతోనే విండీస్ బాహుబలి రనౌట్!

**టొబాగో:** వెస్టిండీస్ భారీ కాయం రఖీమ్ కార్న్‌వాల్ క్రికెట్ అభిమానులకు చిరపరిచితుడే. 6.5 అడుగుల ఎత్తు దాదాపు 140 కిలోల బరువు ఉండే ఈ క్రికెటర్ టి20 క్రికెట్‌లో కేవలం 77బంతుల్లోనే 205 పరుగులు బాదేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. తన బరువు కారణంగా రఖీమ్‌కార్న్‌వాల్ వికెట్లమధ్య పరుగెత్తడానికి ఇష్టపడడు. హిట్టింగ్‌కే ఎక్కువ ఛాన్స్ఇస్తాడు.ఆతడు రన్స్‌కోసం పరుగెత్తడం చాలాఅరుదు. ఈ విండీస్ బాహు బలి కరీబియన్ ప్రీమియర్‌లీగ్‌లో ఉన్నాడు. బార్బడోస్ రాయల్స్ తరపున ఆడుతున్న ఈ ఆల్ రౌండర్ ఇన్నింగ్స్ మొదటి బంతికే రిస్క్‌తో కూడిన సింగడిల్‌కు యత్నించి రనౌట్ అయ్యాడు. సెయింట్ లూసియా కింగ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర సన్నివేశం కనిపించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన లూసియా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 201 పరుగులుచేసింది. బార్బడోస్ రాయల్స్ తరపున రఖీమ్ కార్న్‌వాల్ కైల్‌మేయర్స్ ఓపెనర్లుగా వచ్చారు. కార్న్‌వాల్ స్ట్రైకింగ్‌లో ఇన్నింగ్స్ ఆరంభం అయింది. మొదటి బంతి వైడ్‌కావడంతో ఒకే పరుగువచ్చింది. తర్వాత బంతిని ఎదుర్కొన్న ఈ బాహు బలి రిస్క్‌చేసి సింగిల్ తీసాడు. కానీ పరుగెత్తలేక రనౌట్ అయిపోయాడు. ఇపుడు ఈ విడియో నెట్టింట వైరల్ అవుతోంది.



# రెజ్లింగ్‌లో ప్రియామాలిక్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** భారత యువ రెజ్లర్ ప్రియామాలిక్ అదరగొట్టింది. జోర్డాన్ వేదికగాజరిగిన జూనియర్ రెజ్లింగ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో మొదటిస్థానం సాధించి స్వర్ణపతకం తన ఖాతాలో వేసుకుంది. మహిళల 74 కిలోల ఫైనల్స్‌లో జర్మనీకి చెందిన లారా సెల్వీని ప్రియామాలిక్ చిత్తుచేసింది. ఈమ్యాచ్‌లోప్రియా ఏకంగా 5-0తేడాతో విజయం సాధించింది. ప్రియా అద్భుతంగా పోరాడటంతో లారా కనీసం ఒక్కపాయింట్‌కూడా సాధించలేకపోయింది. జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం నెగ్గిన రెండో భారత రెజ్లర్‌గా ప్రియామాలిక్ రికార్డుసృష్టించింది. గత ఏడాది అంతిమ్ సంఘాల్ ఈపోటీలో పసిడి నెగ్గిన సంగతి తెలిసిందే. ఇదేపోటీలో డిఫెండింగ్ ఛాంపియన్ అంతిమ్ సంఘాల్‌తో పాటు సవిత, అంతిమ్‌కుందూకూడా రాణించారు. ముగ్గురూ కూడా తమతమ విభాగాల్లో ఫూఇనల్‌కు వెళ్లారు.
53 కిలోల విభాగంలో పోటీపడుతున్న అంతిమ్ సెమీఫైనల్‌లో పోలినా లుకినాను 12-0తో చిత్తుగా ఓడించింది. దీనితో ఆమె ఫైనల్‌లో అడుగుపెట్టింది. ఫైనల్ గెలిస్తే అంతిమ్ ఈ టోర్నీలో తన టైటిల్ నిలబెట్టుకుంటుంది. ఆసియా క్రీడలకు వెటరన్ రెజ్లర్లు వినేశ్‌పొగట్ తదితరులకు ట్రయల్స్ లేకుండా ఎంపికచేయడంపై ఇటీవలే అంతిమ్ ఆగ్రహం వ్యక్తంచేసారు.వినేశ్ ఇటీవలికాలంలోప్రాక్టీస్‌చేయలేదని, ఆమెను తనతోపాటు చాలామంది సులువుగా ఓడించగలమని అంతిమ్ సంచలన ప్రకటనచేసింది. ఈక్రమంలోనే కోర్టులో దావావేసి వార్తల్లోకివచ్చింది. 62 కిలోల విభాగంసెమీస్‌లోఫ్రాన్స్‌కు చెందిన ఐరిస్ మతిల్డేపై బైపాల్ విధానంలో నెగ్గిన సవితకూడా ఫైనల్‌చేరింది. అలాగే 65 కిలోల కేటగిరీలో అంతిమ్‌కుండు 9-5తో ఎకతరీనా కోష్కినాపై గెలిచింది. అదే సమయంలో 72 కిలోల విభాగంలో హర్షిత 1-2 తేడాతో టర్కీ ప్లేయర్ బుకారెస్ సెర్ట్‌చేతిలో ఓడి కాంస్యం కోసం తలపడేందుకు సిద్ధం అయింది.

# లక్నో ఫ్రాంచైజీకి గౌతమ్ గంభీర్ గుడ్‌బై!



**లక్నో:** ఐపిఎల్ సూపర్‌జట్టు లక్నో సూపర్‌జెయింట్స్ (ఎల్ఎస్జీ) మెంటార్ గౌతమ్ గంభీర్ తాను ఆఫ్రాంచైజీని వదిలేస్తున్నట్లు ప్రకటించాడు. హెడ్‌కోచ్ ఆండీఫ్లవర్ ఇటీవలే ఈ టీమ్‌ను వదిలేసాడు. దీనితో ఆతనిస్థానంలో ఆసీస్ మాజీకోచ్ జస్టిస్ లాంగర్‌ను లక్నో యాజమాన్యం తీసు కుంది. తాజాగా మాజీ చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్‌ను తమ స్ట్రాటజిక్ కన్సల్టెంట్‌గా నియమించుకుంది.
ఈ తరుణంలో వచ్చే ఐపిఎల్‌కు ముందే గంభీర్ ఈఫ్రాంచైజీని వదిలేస్తున్నట్లు వార్త లొస్తున్నాయి. కోచింగ్‌లో గంభీర్‌కు దక్కిన మొదటి పెద్ద జాబ్ ఎల్ఎస్జీమెంటార్ అనే చెప్పాలి. లక్నోజట్టు ప్రారంభంనుంచి ఆ జట్టుతోనే ఉన్నాడు. టీమ్ కెప్టెన్ కెఎల్‌రాహుల్ తదితరులకంటే గంభీర్‌ప్రజెన్స్ ఈ టీమ్‌లోఎక్కువగా ఉంది. రెండు ఐపిఎల్ సీజన్లలో ప్లేఆఫ్స్ చేరడంతో ఈటీమ్ ఫ్యాన్‌బేస్‌కూడా బాగాపెరిగింది కానీ రెండుసార్లు ఫైనల్‌కు చేరకుండానే వెనక్కిపోయింది. ఆండీఫ్లవర్ తర్వాత ఇపుడు గౌతమ్ గంభీర్ వదిలేస్తున్నాడు. అంతకుమించి ఏం చెప్పలేం అని లక్నోటీమ్‌కు చెందిన ఒక వ్యక్తిచెప్పాడు. ఇపుడు టీమ్‌తో చేరిన ఎమ్మెస్కె ప్రసాద్‌తో గతంలో గంభీర్‌కు వివాదాలున్నాయి. ఇదికూడా గంభీర్ వైదొలగడానికి ఒక కారణమని తెలుస్తోంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.